నవతెలంగాణ 1
వరంగల్
శుక్రవారం ఏప్రిల్ 11, 2025

మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం

నవతెలంగాణ-వర్ధన్నపేట



మండలంలోని ఇల్లంద గ్రామంలో ఇటీవల మృతి చెందిన నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ నాయకులు ఆర్థిక సహాయం అందించారు. కడమంచి యాదగిరి కుమార్తె సుకన్య, కళ్లెం హరీష్ కుటుంబాలకు కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎద్దు సత్య నారాయణ జిల్లా కాంగ్రెస్ నాయకులు పోశాల వెంకన్నలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఇల్లంద గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, మండల ఎస్సీ విభాగం అధ్యక్షులు మల్లెపాక సమ్మయ్య, కాంగ్రెస్ నాయకులు గడ్డం సమ్మయ్య రాజరాజేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ మైదం బుచ్చిమల్లు, తాటికాయల రాములు, పోలపెల్లి శ్రీనివాస్, కడమంచి జనార్ధన్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబాలకు బియ్యం పంపిణీ

నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పత్రి భానుప్రసాద్ నిరుపేద కుటుంబాలకు 50కేజీల చొప్పున బియ్యం పంపిణీ చేశారు. ఇల్లందలో ఇటీవల మృతి చెందిన కళ్లెం హరీష్ , కడమంచి కరుణ కుటుంబాలను మండల యూత్ అధ్యక్షులు పత్రి భానుప్రసాద్ పరామర్శించి వారికి సహకారం అందించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం వరంగల్ జిల్లా అధ్యక్షులు తూళ్ల రవి, రాజరాజేశ్వర ఆలయ చైర్మన్ మైదం బుచ్చిమల్లు, ఎస్సీ విభాగం మండల అధ్యక్షులు మల్లెపాక సమ్మయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాంపల్లి యాదగిరి, గడ్డం సమ్మయ్య, మంద భాస్కర్, తాటికాయల రాములు, యూత్ కాంగ్రెస్ నాయకులు ఎండీ మక్సూద్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



ఈదురు గాలులు..వడగండ్ల నష్టం అంచనా నివేదిక

నవతెలంగాణ-నర్సంపేట

ఇటీవల వీచిన ఈదురు గాలులు, వడగండ్ల వానలతో దెబ్బతిన్న పంటల ప్రాథమిక నష్టం అంచనాలను ప్రభుత్వానికి నివేదించినట్లు ఆర్డీవో పీ.ఉమారాణి తెలిపారు. గురువారం కార్యాలయంలో వ్యవసాయ, తహసిల్దార్‌లతో అంచనాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ డివిజన్‌లోని పంట నష్టంపై వ్యవసాయ, రెవిన్యూ అధికారుల బృందం క్షేత్ర స్థాయి నష్టంపై ప్రాథమిక అంచనా సర్వే చేపట్టగా నల్లబెల్లి మండలంలో 10 ఎకరాల వరి, 70 ఎకరాల్లో మొక్కజొన్న, ఖానాపురం మండలంలో 140 ఎకరాల్లో వరి, 22 ఎకరాలలో మొక్కజొన్న నష్టం వాటిల్లిందని తెలిపారు. డివిజన్‌లో మొత్తంగా 150 ఎకరాల్లో వరి, మొక్కజొన్న 92 ఎకరాలలో ప్రాథమిక నష్టం వాటిల్లినట్లు చెప్పారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వానికి నష్టం అంచనాలను నివేదించినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా తహసిల్దార్ రాజేష్, సహాయ వ్యవసాయాధికారి కే.దామోదర్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.



అంగన్వాడీ సెంటర్‌లో పోషణ పక్షోత్సవం

నవతెలంగాణ-నర్సంపేట

అంగన్‌వాడీ సెంటర్‌లలో పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సీడీపీవో మధురిమ తెలిపారు. గురువారం పట్టణంలోని అంగన్‌వాడీ-3 సెంటర్‌లో నిర్వహించిన పోషణ పక్షోత్సవంలో సీడీపీవో హాజరైయ్యారు. ఈ సందర్భంగా సీడీపీవో మాట్లాడుతూ 1000 డేస్ ప్రోగ్రామ్‌లో గర్భిణీ నమోదు నుంచి, ప్రసూతి అయిన తర్వాత రెండేండ్ల శిశువు వరకు పోషణ తీసుకోవాలన్నారు. గర్భిణీ కొత్తగా రిజిస్ట్రేషన్, ఆరు నెలల పాపకు అన్న ప్రసన కార్యక్రమం చేయనైనదని తెలిపారు. ఈ పోషణ పక్షోత్సవాన్ని తల్లులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రమాదేవి, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ శ్రీలత, ఏఎన్ఎం సునీత, అంగన్‌వాడీ టీచర్ బత్తిని శిరీష, ఆశలు విజయ, మంజుల, తదితర గర్భిణీలు, బాలింతలు, బాలమృతం పిల్లలు, కిషోర బాలికలు పాల్గొన్నారు.



స్కూల్ స్వీపర్‌లకు వేతనాలు చెల్లించాలి

నవతెలంగాణ-నర్సంపేట

ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్‌లకు తొమ్మిది నెలల వేతనాలు చెల్లించాలని బీఆర్‌టీయు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు డిమాండ్ చేశారు. గురువారం ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యువరాజు మాట్లాడుతూ పాఠశాలల్లో చాలీచాలని వేతనాలతో కొన్నేండ్ల పనిచేస్తున్నారని తెలిపారు. మరో వారం రోజులకు వేసవి సెలవులు రానున్నాయని, వేతనాలు లేకపోతే కార్మికులు తమ కుటుంబాలు ఏలా పోషించుకోగలుతారని ప్రశ్నించారు. వెంటనే ప్రభుత్వ స్పందించి పెండింగ్ వేతనాలను చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌టీయు జిల్లా నాయకులు కొల్లూరి లక్ష్మీనారాయణ, గొర్రె విజయ, రమాదేవి, లక్ష్మీ, మౌనిక, రజిత, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

బెస్మెంట్ లెవల్ పూర్తి చేసుకుంటే వెంటనే బిల్లు మంజూరు

హౌసింగ్ డీ ఈ కిషన్

నవతెలంగాణ-పర్వతగిరి



ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇండ్లు బేస్ మెంట్ లెవల్ పూర్తి చేసుకుంటే వెంటనే ప్రభుత్వం బిల్లులు మంజూరు చేస్తుందని హౌసింగ్ డీఈ కిషన్ తెలిపారు. మండలంలోని జమాల్ పురంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు బేస్‌మెంట్ లెవల్ పూర్తి చేసుకున్న లబ్ధిదారులు బిల్లులు పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ జగదీష్ , ఎంపిడిఓ .శంకర్ నాయక్ ,పంచాయతీ కార్యదర్శి దివ్య , ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులు జున్ను కనకయ్య యాదవ్,లబ్ధిదారులు పాల్గొన్నారు.

పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ తగ్గించాలి

నవతెలంగాణ-కాశిబుగ్గ

కేంద్రంలోని కూటమి ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సిపిఎం పార్టీ కాశిబుగ్గ ఏరియా కమిటీ కార్యదర్శి ఎండి బషీర్ అహ్మద్ డిమాండ్ చేశారు. గురువారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో 13వ డివిజన్ ఎం.హెచ్. నగర్ జంక్షన్‌లో గ్యాస్ ధరలు తగ్గించాలని ధర్నా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ(ఎం) కాశిబుగ్గ ఏరియా కార్యదర్శి ఎండి బషీర్ మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు దార రమాదేవి, కోడూరు రజిత, షాహినాష్, బూర ఉమా, గొల్లపల్లి లక్ష్మి, సరోజన, భాగ్యమ్మ, విజయ, హైమ, సునీత, లక్ష్మి, రాము, శంకర్ లింగం, తదితరులు పాల్గొన్నారు.



యూనియన్ బ్యాంకులో కంటి వైద్య శిబిరం

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండలోని యూనియన్ బ్యాంకులో ఉచిత కంటి వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహించారు. యూనియన్ బ్యాంకులో జిల్లా కేంద్రం ఆసుపత్రి సంయుక్తంగా గురువారం బ్యాంకు ఆవరణలో ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రజలకు ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. బ్యాంక్ మేనేజర్ నరేష్, శరత్ కంటి హాస్పిటల్ కోఆర్డినేటర్ సతీష్, శరత్ కంటి హాస్పిటల్ ఆప్తమాసిస్ట్ నవీన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

డివిజన్‌లో విద్యుత్ అంతరాయం ఉండదు

- 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి

నవతెలంగాణ కాశిబుగ్గ

నూతన ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేసినందున ఇకనుండి విద్యుత్ అంతరాయం ఉండదని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. గురువారం విద్యుత్ అధికారులు 40వ డివిజన్‌లో నూతనంగా నాలుగు ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రవి మాట్లాడుతూ డివిజన్‌లో ఇంతకుముందులో వోల్టేజ్ కారణంగా ప్రజలు పడుతున్న ఇబ్బందులను విద్యుత్ అధికారుల దష్టికి తీసుకువెళ్లగా వారు స్పందించి డివిజన్‌లోని ఉర్సు హరిజనవాడ కరీమాబాద్ పటేల్ విగ్రహం వద్ద, ఎల్లమ్మ తాళ్లమండువ, వెంకటేశ్వర ఉన్నత పాఠశాల ప్రాంతాలలో నూతన ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో కరీమాబాద్ విద్యుత్ ఏఈ సంపత్ లైన్ మెన్ కోడెం సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.



పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి

-వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పంటలు పరిశీలించాలి
లేకుంటే ఆందోళనలు, కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం
- పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

నవతెలంగాణ-ఖానాపురం



మండలంలో గాలి వాన బీభత్సానికి పాకాల ఆయకట్టు రైతుల పంట పొలాలు తీవ్రంగా నష్టపోయాయని, నష్టపోయిన పంట పొలాల రైతులకు వెంటనే పంట నష్టపరిహారం అందించాలని రైతుల పక్షాన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మండలంలోని మనుబోతుల గడ్డ శివారులో సంగెం కాలువ సమీపంలో ఆరెల్లి, నాగులకోట బుర్రల వద్ద నష్టపోయిన పంట పొలాలను గురువారం రైతులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. గాలి వాన బీభత్సానికి పాకాల ఆయకట్టు ప్రాంత రైతుల పంట పొలాలు దెబ్బతిని తీవ్ర నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. గాలివానకు పొట్ట దశలో ఉన్న పంట పొలాలు గొలుసులు విడుస్తున్న క్రమంలో తాలుగా మారి, రైతులకు పెట్టిన పెట్టుబడి రాక అప్పుల ఊబిలో కూరుకుపోయే పరిస్థితి ఎదురైందని అన్నారు. అకాల వర్షం పడి గత మూడు రోజులు కావస్తున్న సంబంధిత వ్యవసాయ శాఖఅధికారులు, నాయకులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారని విమర్శించారు. సత్వరమే జిల్లాస్థాయి వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి నష్టపోయిన పంటలపై క్షేత్రస్థాయిలో సర్వే చేపట్టి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత కాలంలో పంట నష్ట పరిహారం రైతులకు అందించిన ఘనత కెసిఆర్ ప్రభుత్వానిదని వారు గుర్తు చేశారు. అధికారులు స్పందించి, పంట నష్టపరిహారం అందించిన యెడల ఆయకట్టు రైతుల పక్షాన మూకుమ్మడి ఆందోళనలు నిర్వహిస్తామని, జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. వారి వెంట మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్‌రావు, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట నరసయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, వేజేల్లా కిషన్ రావు, మాజీ సర్పంచ్ వల్లెపు సోమయ్య, ఆబోతు అశోక్, ఎస్కే మస్తాన్, తేజావత్ బాలు, నాగుల్ మీరా, కుందన పెళ్లి శైలజ, నామాల రవి, బోదాసు ఐలయ్య, శివరాత్రి శ్రీను, ఆబోతు రాజు, శివరాత్రి ఎల్లయ్య, ఐలోని కుమారస్వామి, మల్లేష్, రవి కుమార్, సంపత్, రామస్వామి, ఎల్లయ్య, వడ్డే రాజశేఖర్ లతోపాటు పలువురు నాయకులు రైతులు ఉన్నారు.

ఉపాధిహామీ కూలీలకు పెండింగ్ వేతనాలను చెల్లించాలి

నవతెలంగాణ-నర్సంపేట



జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పనులు చేసిన కూలీలకు రెండు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నమిండ్ల స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం చెన్నారావుపేట మండలంలోని పాపయ్యపేట గ్రామంలో ఉపాధి హామీ పనుల ప్రదేశాలను సందర్శించారు. కూలీలతో మాట్లాడగా వేతన గిట్టుబాటు లేదని, రెండు నెలలుగా కూలి డబ్బులు చెల్లించలేదని ఏకరువు పెట్టారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ చట్ట ప్రకారం ఉపాధి పనులు చేసిన కూలీలకు ఏ రోజుకు ఆరోజు వేతనాలు ఇవ్వాల్సి ఉండగా రెండు నెలలుగా వేతనాలు చెల్లించకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పని ప్రదేశం వద్ద మంచి నీరు, టెంటు, మెడికల్ కిట్‌లు వంటి సౌకర్యాలు కల్పించడలేదని తెలిపారు.భూమి లేని వ్యసాయ కూలీలకు యేటా రూ.12 వేలు ఇస్తామని హామీనిచ్చిన ప్రభుత్వం ఉపాధిహామీ పథకం పనిదినాలను ప్రామాణికంగా తీసుకొని వేలాది మంది కూలీలకు అన్యాయం చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వెంటనే ఈ షరత్తును ఎత్తేసి భేషరత్తుగా భూమి లేని పేదందరికి రూ.12 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి గ్రామంలో ఉపాధిహామీ పనులు కల్పించాలని, పనులు చేసి వెంటనే కూలి చెలించాలని, పనుల ప్రదేశాలలో తగిన సౌకర్యాలు కల్పించడానిక అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. సందర్భంగా వ్యకాస ఏరియా కమిటీ సభ్యులు జనార్ధన్ రెడ్డి, యాదమ్మ, విజయ బాబు, స్వరూప, విజయ, యాకాంబరం తదితర కూలీలు పాల్గొన్నారు.

కరాని స్పైసెస్ పరిశ్రమపై అసత్య ఆరోపణలు సరికాదు

-ఛాంబర్ ఆఫ్ కామర్స్

నవతెలంగాణ-కాశిబుగ్గ

కరాని స్పైసెస్ పరిశ్రమపై దురుద్దేశపూర్వకంగా ప్రచురించిన వార్తలు పూర్తిగా సత్యదూరమని చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు తెలిపారు. గురువారం వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు మాట్లాడుతూ కాలనీ స్పైసెస్ పరిశ్రమ 33 ఏండ్ల క్రితం జాన్‌పాక గ్రామపంచాయతీ పరిధిలో అన్ని అనుమతులతో ప్రారంభించబడిందన్నారు. పరిశ్రమ యజమాన్యం బాధ్యతగల పౌరులుగా వ్యవహరిస్తూ రాష్ట్రంలోనే ఉత్తమ స్పైసెస్ ఉత్పత్తులను తయారు చేసే పరిశ్రమగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి గుర్తింపు పొంది అనేక బహుమతులు అందుకుందని అన్నారు. స్పైసెస్ పరిశ్రమను దేశ విదేశాల ప్రతినిధులు సందర్శించి వారు పాటించే నాణ్యత ప్రమాణాలను పరిశీలించి అభినందించినట్లు తెలిపారు. కరాని స్పైసెస్ ఉత్పత్తులు వరంగల్ జిల్లా నుండి దేశ విదేశాలకు ఎగుమతి చేయబడుతూ వరంగల్ జిల్లాకే తలమానికంగా నిలిచిందన్నారు. కరోనా కష్టకాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు రిలీఫ్ ఫండ్ పెద్ద ఎత్తున విరాళాలు అందించడమే కాకుండా ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రతికూల వాతావరణ పరిస్థితులలో వరదలు, ఇతర అత్యవసర సమయాలలో మానవతా దృక్పథంతో ఆర్థిక సహాయం చేస్తూ అన్ని రకాల సామాజిక బాధ్యతలు నిర్వహిస్తుందన్నారు. జాన్‌పాక గ్రామ మహిళలకు, యువతకు రైతు ఉత్పత్తులకు మంచి ధర ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయన్నారు. జాన్‌పాక గ్రామం కాలక్రమంలో వరంగల్ మున్సిపాలిటీలో కలిసిన అనంతరం ఇటీవల పరిశ్రమ పరిసరాలలో జనవాసాలు పెరిగాయని పరిశ్రమ వలన అసౌకర్యం కలుగుతుందని వినతి పత్రాలు సమర్పించడం సమంజసం కాదన్నారు. ఎన్నో సంవత్సరాల క్రితం ఏర్పడ్డ వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను జనావాసాలకు అసౌకర్యం కలుగుతుందనే పేరుతో అభియోగాలు మోపడం జిల్లాలో పరిశ్రమల అభివృద్ధికి చేటు జరుగు తుందన్నారు. కరాని స్పైసెస్ యజమాన్యం కొత్తపేట రోడ్డులో అత్యంత ఆధునిక యంత్రాలతో, హంగు లతో నూతన పరిశ్రమ నిర్మాణం జరుగుతుందని, నిర్మాణం పూర్తయిన అనంతరం జాన్ పాక నుండి కరాని స్పైసెస్ పరిశ్రమ తరలించడం జరుగుతుందన్నారు.

మహిళలను కోటీశ్వరుడు చేయడమే లక్ష్యం

మార్కెట్ చైర్మన్ హరీష్‌రెడ్డి
సీఎం, ఎమ్మెల్యే దొంతి చిత్రపటాలకు పాలాభిషేకం

నవతెలంగాణ-నెక్కొండ



రాష్ట్రంలోనే మహిళలకు ఆర్థిక భరోసా కల్పించడంలో పాటు మహిళలను కోటీశ్వరులు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి అన్నారు. నెక్కొండ భారతి మండల సమాఖ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్లో మండల సమాఖ్య అధ్యక్షురాలు మార్త లావణ్య ఆధ్వర్యంలో మహిళాశక్తిలో భాగంగా మహిళా సంఘాలకు వీఎల్ఆర్ (వడ్డీ లేని రుణాలు) మంజూరైనందుకు సంఘాల లీడర్లు, అధికారులతో కలిసి మార్కెట్ చైర్మన్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల మహిళా సంఘాలకు రూ.2.37 కోట్లు వడ్డీ లేని రుణాలు, భారతి మండల సమాఖ్యకు బస్సు కొనుగోలు చేయుటకు గాను రూ.30లక్షలు మంజూరు చేసినందుకు సీఎం కామ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. మహిళలు ప్రభుత్వ పథకాలతో జీవితంలో సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా స్థిరపడాలన్నారు. కార్యక్రమంలో ఏపిఎం బూరుగు శ్రీనివాస్, సీసీ రవీందర్, ప్రతినిధులు రామారపు శిరీష, రాపాక యమున, శ్రీదేవి, రాధిక, స్రవంతి, కొత్తకొండ సరళ, వినోద, విజయ, మాధవి, ఝాన్సీ, రావుల మంజుల, దివ్య, పలుసం ప్రసన్న, గడ్డం విజయ, వివోఏలు పెండ్యాల శ్రీలేఖ, కొంకాల సతీష్, ఈదునూరి వెంకటరమణ, ఏకాంబరం తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణకు కృషి చేయాలి

నవతెలంగాణ-పర్వతగిరి



రాజ్యాంగ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని మండలంలోని ముంజాలకుంటతండా, దౌలత్‌నగర్, ఇస్లావత్‌తండా, చెరువుకొమ్ముతండా పలు గ్రామాల్లో గురువారం జై బాబు, జై భీమ్, జై సంవిదాన్ పాదయాత్రను గురువారం చేపట్టారు. ఈ సందర్భంగా కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్‌రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్‌నాయక్ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. రాబోయే తరానికి రాజ్యాంగం ఎంతో అవసరం అని రాజ్యాంగాన్ని మార్చే దిశగా కొన్ని పార్టీలు ప్రయత్నాలు చేస్తున్నాయని రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్క పౌరునికి ఉందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్‌నాయక్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని ప్రతి ఒక్క కార్యకర్త, నాయకులు సమన్వంతో పనిచేసి విజయం సాధించే దిశగా కలిసికట్టుగా ఉండాలని కోఆర్డినేటర్ సంతోష్ అన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు అనిల్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు అండదండగా కాంగ్రెస్ పార్టీ నిలబడు తుందన్నారు. రాబోయే రోజుల్లో భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు రతన్ రావు, బీసీ సెల్ మండల అధ్యక్షులు బందెల వెంకన్నదౌలత్ నగర్ గ్రామపార్టీ అధ్యక్షుడు కత్తుల వెంకన్న, సీనియర్ నాయకురాలు, మాజీ ఉప సర్పంచ్ సావిత్రమ్మ, మాలోత్ బావుసింగ్, భాను, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మిక, ఉద్యోగులకు బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలి

నవతెలంగాణ-నర్సంపేట



గ్రామపంచాయతీ సిబ్బందికి బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని సీఐటీయు చెన్నారా వుపేట మండల కన్వీనర్ జన్ను రమేష్ డిమాండ్ చేశారు. సీఐటీయు ఆధ్వర్యంలో గురువారం ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ జీపీ కార్మిక, ఉద్యోగులకు ప్రతి నెల వేతనాలను ఇవ్వకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వెంటనే గ్రీన్ చానల్ ద్వారా ప్రతి నెల వేతనాలను విడుదల చేయాలన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులను రెండోవ పీర్సీ పరిధిలోకి తీసుకరావాలని, జీవో 51 సవరించి మల్టిపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. పాత కేటగిరిలను తిరిగి కొనసాగించాలని, కారోబార్‌లను బిల్లు కలెక్టర్‌లుగా, సహాయ కార్యదర్శిలుగా నియమాకం చేయాలన్నారు. సిబ్బందికి ప్రదోన్నతులు, పదవీ విరమణ సదుపాయలు, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలన్నారు. సిబ్బందిని పర్మనెంట్ చేయాలన్నారు. అనారోగ్యంతో చనిపోయిన కార్మికులకు దహన సంస్కారాలకు రూ.20వేలు ఇవ్వాలని, ప్రభుత్వం గుర్తింపు కార్డులు జారీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జీపీ కార్మిక, ఉద్యోగుల సంఘం మండలాధ్యక్షులు దూడయ్య, రాజు,రాజేందర్, మల్లయ్య, వీరేశం, రమేష్, సరేష్, రాజు,శ్రీను, లింగయ్య, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యకు
జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్యకు ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు గురువారం ప్రధాని నుండి శుభాకాంక్షల సందేశం అందింది. ఆయురారోగ్యాలతో, సంతృప్తికరమైన జీవితాన్ని గడపాలని ప్రధాని కోరారు. అమృత్‌కాల్ యొక్క ఈ యుగంలో వేగంగా అడుగులు వేస్తూ అభివృద్ధి చెందిన సంపన్నమైన, సమ్మిళిత భారత దేశాన్ని సృష్టించడానికి మేము ప్రయత్నిస్తున్నామని, దేశాన్ని మరింత ఉన్నత శిఖిరాలకు చేర్చడంలో మీ నిరంతర ప్రయత్నాలు కీలక పాత్ర పోషిస్తాయని విశ్వసిస్తున్నట్లు పేర్కొన్నారు. భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్ కూడా ఎంపికి శుభాకాంక్షల సందేశం పంపారు.

జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి

- అటవీ పర్యావరణ దేవాలయ శాఖ మంత్రి సురేఖ

నవతెలంగాణ కాశీబుగ్గ



వరంగల్ బస్టాండ్ సమీపంలోని ఎంకే నాయుడు హోటల్, కన్వెన్షన్ లో నేడు (శుక్రవారం) నిర్వహిస్తున్న జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి సురేఖ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తాను ప్రత్యేక చొరవతో టాస్క్ వారి సౌజన్యంతో నిర్వహిస్తున్న జాబ్ మేళాలో వరంగల్ జిల్లా యువతీ యువకులు పాల్గొని తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. నిర్వాహకులు విడుదల చేసిన పోస్టర్ లో ఉన్న క్యూఆర్ కోడ్ ద్వారా నిరుద్యోగ యువతీ యువకులు ఎన్ రోల్ చేసుకోవాలన్నారు.

అర్బన్ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఖిలా వరంగల్ తూర్పు కోటలో గురువారం అర్బన్ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన 37వ డివిజన్ కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్ మాట్లాడుతూ పేద ప్రజలు ఆరోగ్యం పట్ల తగిన అవగాహన ఉండాలన్నారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. ఉచిత హెల్త్‌క్యాంప్‌లు పేదలకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెల్త్ సెంటర్ వైద్య అధికారిని డాక్టర్ సుధా, సిబ్బంది ఆశా వర్కర్, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

టీయూడబ్ల్యూజే
జిల్లా అధ్యక్షుడిగా శ్రీరామ్‌చందర్ ఎన్నిక

నవతెలంగాణ-వర్ధన్నపేట



వరంగల్ జిల్లా టియూడబ్ల్యూజె అధ్యక్షులుగా వర్ధన్నపేటకు చెందిన సీనియర్ జర్నలిస్టు శ్రీరామ్‌రామ్‌చందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పలుసార్లు జరిగిన ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. బుధవారం సాయంత్రం వరంగల్‌లో టీయూడబ్ల్యూజే జిల్లా మహాసభ సందర్భంగా జరిగిన ఎన్నికల్లో ఏకగ్రీవంగా శ్రీరామ్ రామచందర్ ఎన్నికయ్యారు. వరంగల్ జిల్లా కేంద్రంలోని జర్నలిస్ట్ పరపతి సంఘం కమ్యూనిటీహాల్‌లో రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ, ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ నారాయణ ముఖ్యఅతిథిగా హాజరుకాగా ఎన్నికల ఇన్చార్జిగా సీనియర్ జర్నలిస్టులు వ్యవహరించి ప్రక్రియ పూర్తి చేశారు. డబ్ల్యూజె వరంగల్ జిల్లా మూడోసారి నూతన అధ్యక్షులుగా శ్రీరామ్ రామచందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ప్రధాన కార్యదర్శిగా మట్ట దుర్గాప్రసాద్, కోశాధికారి గోపాలకృష్ణ, ఉపాధ్యక్షులుగా కరుణ, వెంకటేశ్వర్లు, జన్ను స్వామి, ఎం జగదీశ్వర్, సహాయ కార్యదర్శిగా సతీష్ కుమార్, రాజు, కార్యవర్గ సభ్యులుగా హుస్సేన్ పాషా ఎండీ బాబర్, మంచోజు సత్యనారాయణ అబ్దుల్‌రజాక్, కంచర్ల కుమార్, సోమేశ్వరరావు, శ్రీనివాస్ రమేష్ శ్రీనివాస్ లక్ష్మణ్ పరమేశ్వర్, చాంద్‌పాషా పలువురు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన
బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్ల జెగన్మోహన్‌రెడ్డి

నవతెలంగాణ-ఖానాపురం



మండలంలోని బుధరావుపేట గ్రామానికి చెందిన బైరెడ్డి వసుమతి మల్లారెడ్డి కుమారుడు తరుణ్‌రెడ్డి శృతిరెడ్డి వివాహ మహోత్సవానికి నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్ల జగన్మోహన్‌రెడ్డి గురువారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట తోకల శ్రీనివాస్ రెడ్డి,చిట్యాల తిరుపతిరెడ్డి, మాలోత్ రమేష్, విరమనేని సాగర్‌రావు, యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మోడెం ఎల్లాగౌడ్, భూక్య అనిల్, రాథోడ్, గిరగని నర్సయ్య మోతీలాల్, సేవ్యలతో పాటు తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవతెలంగాణ-పర్వతగిరి

మండల పరిధిలోని సాయిరెడ్డిపల్లికి చెందిన పావులూరి వెంకటేశ్వర్‌రావు (65)ను టిప్పర్ ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు పర్వతగిరి మండల కేంద్రంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసుకుని జీవనం కొనసాగిస్తున్నాడు. ఆయన పని నిమిత్తం ద్విచక్రవాహనంపై హనుమకొండకు వెళ్లి వస్తున్న క్రమంలో హంటర్ రోడ్డు వద్ద జరిగిన ప్రమాదంలో మృతి చెందాడు.

ఘనంగా గంటా రవికుమార్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-పర్వతగిరి



బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంటా రవి కుమార్ జన్మదిన వేడుకల సందర్భంగా మండలంలోని చింత నెక్కొండ మాజీ ఎంపిటిసి కుడికాల శ్రీధర్, మండల ప్రధాన కార్యదర్శి బత్తిని దేవేందర్ లు గురువారం ఆయన జిల్లా పార్టీ కార్యాలయానికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం కేక్‌కట్‌చేసి ఆయనకు తినిపించారు.

చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి

నవతెలంగాణ-పర్వతగిరి

నవ మాసాలు మోసి కని పెంచిన తల్లిని మానవత్వం, ప్రేమ, అనురాగాలు లేకుండా ఓ కనికరం లేని కొడుకు తల్లిని కొట్టి చంపాడు. వివరాలలోకి వెళితే.. పర్వతగిరి మండలంలోని గుడితండాలో గల భూక్య రంగమ్మ (65) అనే మహిళశ్రీఖ తన పెద్దకొడుకు భూక్య రవి అలియాస్ దేవుడు రవి మార్చి 28న తల్లితో ఘర్షణకు దిగి కోపోద్రిక్తుడై చేతులతో, కాళ్లతో చాతిపై కొట్టడం వల్ల ఆ దెబ్బలకు తట్టుకోలేక ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం ఉదయం రంగమ్మ ఎబౌతి చెందినట్టు మృతురాలి చిన్న కొడుకు రమేష్ ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి ప్రవీణ్ కుమార్ తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
హనుమకొండ
శుక్రవారం | ఏప్రిల్ 11, 2025 | www.navatelangana.com

పీఏసీఎస్‌ల బలోపేతానికి చర్యలు చేపట్టాలి

- జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-సుబేదారి



జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల బలోపేతానికి, నూతన సహకార సంఘాల ఏర్పాటుకు అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల బలోపేతం, నూతన సంఘాల ఏర్పాటు సంబంధించిన అంశాలపై నాబార్డు జిల్లా అభివృద్ధి అధికారి, సహకార,వ్యవసాయ, పౌర సరఫరాలు, మత్స్య,మార్కెటింగ్, పశుసంవర్ధక, డెయిరీశాఖల అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. హనుమకొండ జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, కొత్తగా ఏర్పాటుకు వచ్చిన ప్రతిపాదనలు జిల్లా సహకార అధికారి బి.సంజీవరెడ్డి జిల్లా అదనపుకలెక్టర్‌కు వివరించారు. అందుకు అనుగుణంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు బైలాలు రిజిస్ట్రేషన్ చేసినట్లు తెలిపారు. పీఏసీఎస్‌ల ద్వారా సోలార్‌పవర్ ప్లాంట్, పెట్రోల్ బంకులు, ఈసేవల కామన్‌సర్వీస్ సెంటర్లు, కిసాన్ సమృద్ధి కేంద్రాలు, మైక్రో ఏటీఎంలు, రైతుఉత్పత్తిదారుల సంస్థలు, జనరిక్ ఔషధ కేంద్రాల ఏర్పాటు గురించి అంశాలను సంజీవరెడ్డి వెల్లడించారు.

బీఆర్ఎస్ సభాస్థలిని పరిశీలించిన నేతలు

నవతెలంగాణ-ఎల్కతుర్తి



ఈనెల 27న బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకల సభాస్థలిని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్, ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాసరెడ్డి, ఎల్.రమణ, జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ లు గురువారం పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతుల అనుమతితో 1200 ఎకరాల భూమిని తీసుకున్నామని తెలిపారు. రైతులే స్వచ్ఛందంగా భూమిఇచ్చి చదును చేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర సిద్ధి కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సబ్బండవర్గాలను కలుపుకొని కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ ఆగంకావద్దన్నారు. ఈ సభకు తెలంగాణ నుండి భారీఎత్తున మహా కుంభమేళా మాదిరిగా హాజరవుతారని పేర్కొన్నారు. వారి వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పిట్టల మహేందర్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కడారి రాజు తదితరులు ఉన్నారు.

క్రిమినల్ కేసు పెట్టడంలో జాప్యమెందుకు..?

- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దొగ్గెల తిరుపతి

నవతెలంగాణ-పరకాల



మున్సిపల్ కార్యాలయంలోని రికార్డు గదిలో జరిగిన వ్యవహారానికి సంబంధించి ఇద్దరు మున్సిపల్ అధికారులపై వేటు వేశారు సరే. రికార్డు గదిలో అక్రమంగా చరబడిన వ్యక్తిపై క్రిమినల్ చర్యలు ఎందుకు తీసుకోవడం లేదంటూ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దొగ్గెల తిరుపతి మున్సిపల్ అధికారులను డిమాండ్ చేశారు. రికార్డు గదిలో మాజీ కౌన్సిలర్ జయంతిలాల్ చొరబడి ఏం చేశారు..? విచారణ కమిటీ ఏమి తేల్చింది. మున్సిపల్ అధికారులు పూర్తి సమాచారాన్ని ప్రజల ముందు ఉంచాలన్నారు. ఈ వ్యవహారంలో కీలక సూత్రధారి అయిన జయంత్‌లాల్‌పై ఎమ్మెల్యే ఆదేశించినప్పటికీ మున్సిపల్ అధికారులు చర్యలు ఎందుకు చేపట్టడం లేదంటూ ఘాటుగా ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు జయంతిలాల్‌పై చర్యలు చేపట్టినట్లయితే డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి ఉంటుందని హెచ్చరించారు.

చట్టాన్ని అతిక్రమిస్తే కఠినచర్యలు : సీఐ

నవతెలంగాణ-ఐనవోలు



మండలం పంతిని గ్రామంలో ఓ భూస్వామి గతంలో ఆర్ అండ్‌బి రోడ్డుగా ఉన్న బాటను ఆక్రమించి రోడ్డుకు అడ్డంగా మట్టి పోయించి పంట పొలాలు చెల్కల కాడికి పోకుండా భయభ్రాంతులకు గురి చేస్తున్నారని పంతిని గ్రామస్తులు, పక్కన నూతనంగా ఫంక్షన్ హాల్ నిర్మాణం చేస్తున్న మెరుగు రమేష్ ఆరోపించారు. గత 20 రోజుల క్రితం ఫంక్షన్ హాల్ నూతన నిర్మాణ పనులు జరుగుతున్న క్రమంలో పంతిని భూస్వామి అక్కడ పనిచేస్తున్న కూలీలను, మేస్త్రీలను అక్కడున్న వాచ్మెన్ ను అతని భార్యను బెదిరిస్తూ అక్కడున్న సీసీ కెమెరాలను ధ్వంసం చేశారని మెరుగు రమేష్ ఆరోపించారు. గతంలో ఇట్టి విషయమై సమాచారం కోసం వెళ్లిన పాత్రికేయులపై దాడి చేసి, వారి వాహనాలను ధ్వంసం చేశారని తెలిపారు. ఈ విషయంపై మెరుగు రమేష్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా విచారణ చేసిన స్థానిక పోలీసులు దౌర్జన్యం చేసిన వారిపై కేసు నమోదు చేసినట్టు ఐనవోలు పోలీసులు తెలిపారు. ఇందులోభాగంగానే గురువారం పర్వతగిరి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజగోపాల్, ఎస్ఐ పస్తం శ్రీనివాస్ సంఘటన స్థలాన్ని సందర్శించి బాధితులను విచారణ చేశారు.

విచారణ అనంతరం దోషులు ఎవరైనా కఠినచర్యలు తీసుకుంటామని చట్టాన్ని అతిక్రమిస్తే ఎవరైనా కఠినంగా శిక్షిస్తామని అన్నారు.

తల్లి పాలు అమృతంతో సమానం

నవతెలంగాణ-సుబేదారి



తల్లిపాలు అమృతంతో సమానం అని 49వ డివిజన్ కార్పొరేటర్ ఏనుగుల మానస రాంప్రసాద్ అన్నారు.పోషణ పక్వాడ సందర్భంగా జలైవాడ 49వ డివిజన్ అంగన్వాడి కేంద్రంలో పోషణపక్షంలో భాగంగా గర్భిణీలు బాలింతలు, సున్న నుండి 5 సంవత్సరాల పిల్లలు, తల్లులకు, 49,50 డివిజన్ ప్రజలకి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి డిడబ్ల్యూడిఓ జయంతి, కార్పొరేటర్ ఏనుగుల మానస రాంప్రసాద్, కమిటి పెద్దలు, ఐసిడిఎస్ సిడిపిఓ విశ్వజ హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్, అంగన్‌వాడి టీచర్లు, ప్రసన్న, మాల తి, సౌభా గ్య భాగ్యలక్ష్మి, సరిత, రేణుక, ఏఎన్ఎం, ఆశ, రమ, రత కుమారి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-దామెర

మండలంలోని ఒగ్లాపూ ర్ గ్రామానికి చెందిన పోరండ్ల సత్యనారాయణ ఇటీవల అనా రోగ్యంతో మృతిచెందగా మా జీ గ్రామాభివృద్ధి కమిటీ చైర్మ న్ కేతిపెల్లి శ్రీధర్‌రెడ్డి వారి కు టుంబ సభ్యులను పరామర్శించి మృతికి గల కారణాలను తెలుసుకొని తన ప్రగాఢ సానుభూతిని తెలిపి వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపి రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు కిన్నెర రమేష్, దుబాసి ర వి, దుబాసి శీను, నల్ల దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి : కలెక్టర్

నవతెలంగాణ-సుబేదారి



ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఆరోగ్య ఉపకేంద్రంలో మిడ్ లెవెల్ హెల్త్‌కేర్ ప్రొవైడర్‌గా నియమించబడిన డాక్టర్లు గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య సూచించారు. జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ ఇటీవల చేపట్టిన నియామక ప్రక్రియలో ఎంపికైనటువంటి 11 మంది మిడ్ లెవెల్ హెల్త్ కేర్ ప్రొవైడర్లకు గురువారం నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టీబీ, నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్, ఇతర ఆరోగ్య కార్యక్రమాలు అన్ని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ స్థాయిలో అందించబడుతున్నాయని అవసరమైనటువంటి సేవలను సమర్థవంతంగా, అంకిత భావంతో అందించాలన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్యపరమైనటువంటి ఖర్చులను తగ్గించేలా మెరుగైన సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ ఎ.అప్పయ్య, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ బి.విజయకుమార్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ కె.లలితాదేవి డాక్టర్ హిమబిందు, డాక్టర్ ఇకదా రహమద్‌అహ్మద్, అడ్మినిస్ట్రేటివ్ అధికారి కే.రాజేష్ కుమార్, జిల్లా మాస్ మీడియా అధికారి అశోక్‌రెడ్డి, డిపిఓ రుక్ముద్దీన్, ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్‌ర పీ.ప్రావీణ్య

నవతెలంగాణ-సుబేదారి

జిల్లాలో పలుచోట్ల ప్రారంభం కాని ధాన్యం కొనుగోలు కేంద్రాలను రెండు మూడు రోజుల్లోగా ప్రారంభించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఇప్పటివరకు ప్రారంభమైన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు, కొనుగోలు కేంద్రాల వద్ద చేసిన ఏర్పాట్లు తదితర అంశాల గురించి కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలో అన్ని కేంద్రాలలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగే విధంగా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుం డా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. గన్నీ సంచుల కొరత, ధాన్యం తరలింపులో ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు.



ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివద్ధి అధికారి మేన శ్రీను, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కొమరయ్య, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ మహేందర్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతీపేదకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు





- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

నవతెలంగాణ-దామెర

అర్హులైన ప్రతి పేదవాడికి కాంగ్రెస్ ప్రభుత్వము సంక్షేమ పథకాలు అందించే దిశగా పనిచేస్తుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో 21 మంది కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు రూ.21,02,436లు విలువ గల చెక్కులను అందించారు.32మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను రూ.8.55 లక్షలవిలువ గల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో లబ్ధిదారులకు కనీసం సీఎంఆర్ఎఫ్‌నిధులను కూడా ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం వచ్చిన తర్వాత పెండింగ్ లో ఉన్న వాటిని కూడా మంజూరు చేశామని తెలిపారు. పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం నిలుస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని అన్నారు. నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ప్రాధాన్యత క్రమంలో ఒకటి ఒకటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జ్యోతివరలక్ష్మీదేవి, ఎంపీడీవో గుమ్మడి కల్పన, సిఐ రంజిత్‌రావు, ఎస్ఐ కొంక అశోక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మన్నెం ప్రకాశ్‌రెడ్డి, నాయకులు గుడిపాటి శ్రీధర్‌రెడ్డి, పోలేపాక శ్రీనివాస్, సదిరం పోచయ్య, దురిశెట్టి బిక్షపతి, మండల యూత్ అధ్యక్షుడు నల్ల సుధాకర్, దండు విజేందర్, రాసమల్ల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

పరకాల : తిండిలో పేద, ధనిక అనే తేడా లేకుండా ఉండాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకొచ్చిందని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. గురువారం పరకాల మండలం పోచారంకు చెందిన సన్న బియ్యం లబ్ధిదారు కోడెపాక రాణిసంపత్ దంపతుల ఇంట్లో ఆర్డీవో డాక్టర్ కే.నారాయణ, తహసిల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో పెద్దిఅంజనేయులు, సీఐ కాంతి కుమార్, మాజీ ఎంపీపీ స్వర్ణలతతో కలిసి ఎమ్మెల్యే భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో రేషన్ దుకాణాల ద్వారా దొడ్డు బియ్యం పంపిణీ చేస్తుండగా వాటిని చాలామంది లబ్ధిదారులు తినేందుకు ఇబ్బందులు పడాల్సి వచ్చేదన్నారు. అది గుర్తించిన ప్రభుత్వం పేద సామాన్య ప్రజలు కడుపునిండా తినేందుకు సన్నబియ్యం పంపిణీ చేస్తోందన్నారు.

లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కటకం దేవేందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

'ఏకశిల ప్రైమ్'లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

నవతెలంగాణ-దామెర



దామెరలోని ఏకశిల ప్రైమ్ పాఠశాలలో యూకేజీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి విద్యార్థులను అభినందించారు. పిల్లలు యూకేజీ పూర్తి చేసుకొని ఒకటవ తరగతి ప్రమోట్ అవుతున్న సందర్భంగా వివిధ వేషధారణలతో ఆట పాటలతో అందరిని అలరింపజేశారు. పిల్లలు వారి వారి ప్రతిభతో ఏర్పాటు చేసిన పద ప్రయోగాలు చిత్రాలు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో ఏకశిల విద్యాసంస్థల డైరెక్టర్ బేతి కొండల్ రెడ్డి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు చిన్నతనం నుండే విద్యపట్ల, సమాజం పట్ల పిల్లలు మంచి అవగాహనకు వచ్చేలా చేయడం లక్ష్యం అన్నారు. విద్యార్థులను తీర్చిదిద్దడంలో తల్లి దండ్రులు ప్రైమరీ టీచర్లు చేస్తున్న కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మణికుమార్, స్టాఫ్ ఇంచార్జ్ విజయ్ కుమార్, జరీనా, జోత్స్న, సుమాంజలి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అంజనేయస్వామి ఆలయంలో పూజలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు,మల్లీశ్వరి 37 వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఎర్రగట్టుగుట్ట ఆంజనేయస్వామి దేవాలయంలో కాంగ్రెస్ నాయకులు పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 66వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కానిపర్తి కిరణ్, ఒకటో డివిజన్ కార్పొరేటర్ దేవరకొండ అనిల్, మాజీ జెడ్పీటీసీ వింజమూరు వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వీసం సురేందర్ రెడ్డి, పోతురాజు ప్రభాకర్, ఎర్రగట్టుగుట్ట చైర్మన్ ఆరెల్లి వెంకటస్వామిగౌడ్, నాయకులు బల్సుకురు శ్రీనివాస్, గొర్రెకిరణ్, పాక్స్‌చైర్మన్ చల్ల గోపాల్‌రెడ్డి, మూల తిరుపతి, మూల నర్సోత్తమ్ రెడ్డి, దేవస్థానం ధర్మకర్తలు కనపర్తి రాజు,కొండమీది సంతోష్, పెద్దమ్మ సురేష్ పెద్దమ్మ నరసింహరాముల, తాళ్ళ మధు తదితరులు పాల్గొన్నారు.

దామెర ఆరెకుల సంఘం ఎన్నిక

నవతెలంగాణ-దామెర



మండలంలోని దామెర గ్రామ ఆరెకుల సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముఖ్య సలహాదారులుగా, హింగే బాబురావు, హింగే నాగేశ్వరరావు, అధ్యక్షుడిగా హింగేరాజేశ్వరరావు, ఉపాధ్యక్షుడు హింగే నాగేష్, ప్రధాన కార్యదర్శి హిందీ రవీందర్, ఉప ప్రధాన కార్యదర్శి దుర్గణాల యోగేశ్వర్, కోశాధికారి సండే కారు సంతోష్‌బాబు, కార్యవర్గ సభ్యులు మాటేటి కిషన్, శిరూరి సుగుణాకర్ రావు, హింగే అరవింద్‌కుమార్, హింగే సత్యనారాయణ, సూకీనే పెద్దన్న, హింగే రవీందర్, మోతే శంకర్‌రావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కాలనీల్లోని అపరిష్కృత సమస్యలను వెంటనే పరిష్కరించాలి







- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొట్ల చక్రపాణి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ నగరంలో డబ్బాల నుండి యాదవ నగర్ వరకు మెయిన్ రోడ్డు గోపాలరావు బిల్డింగ్ వైపు కు సైడ్ డ్రైనేజీ లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే సైడ్ డ్రైనేజ్ నిర్మాణం చేపట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొట్ల చక్రపాణి డిమాండ్ చేశారు. ఐదవ డివిజన్ పరిధిలో మెయిన్ రోడ్డు వినాయక నగర్ లైన్ లు సర్వే నిర్వహించారు. ఈ సర్వే ద్వారా ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆ సమస్యలు పరిష్కరించడంలో కార్పొరేషన్ విఫలమైందని వారు విమర్శించారు. వీధిలైట్లు గత ఆరు నెలల నుండి రావడంలేదని వారు వాపోయారు. కుమార్‌పల్లి యాదవ నగర్ నుండి వచ్చే డ్రైన్‌ను శుభ్రం చేయకపోవడంతో చెత్త పేరుకుపోయి దోమలు విపరీతంగా ఉన్నాయని దాంతో అనారోగ్యాల పాలవుతున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారన్నారు. వర్షాకాలం వస్తే ఆ మురుగు వాటర్ కొంతమంది ఇండ్లలోకి వస్తాయని వారు తెలిపారు. తక్షణమే ఆ డ్రైన్ కాలువను వెడల్పు చేయాలని వారు తెలిపారు. గోపాలరావు ఫంక్షన్ హాల్ ముందు ఉన్నటువంటి చెత్త డబ్బు వలన ఇబ్బంది అవుతుందని అక్కడి నుండి తొలగించాలని అనేకసార్లు అధికార దష్టికి తీసుకెళ్లిన నేటికీ పరిష్కారం కాలేదని వారు తెలిపారు. అదే దారిలో మందుబాబులకు మద్యం సేవించేందుకు అడ్డగా మారడంతో ప్రజల రాకపోకలకు ఇబ్బంది ఏర్పడుతుందని వారు తెలిపారు. గ్యాస్ సబ్సిడీ ఎవరికి రావడం లేదని వారు తెలిపారు. ఈ సమస్యల పరిష్కారం కోసం దశల వారీగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు డి.తిరుపతి, నార్త్ ఏరియా నాయకులు మంద మల్లేశంతో పాటు స్థానికులు పాల్గొన్నారు.

31వ డివిజన్‌లో....

నక్కలగుట్ట : జిడబ్ల్యూఎంసి 31 డివిజన్లో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గురువారం ఇంటింటి సర్వే నిర్వహించడం జరిగింది. సర్వేలో వెలువడిన సమస్యలపై సిపిఎం హనుమకొండ జిల్లా నాయకులు కారు ఉపేందర్ మాట్లాడుతూ, 420 వాగ్దానాల్లో ఏ ఒక్కటి అమలు చేయకపోవడం రాష్ట్ర ప్రభుత్వ పాలనకు ఇదే నిదర్శనం అని, వద్ధులకు,వితంతువులకు, వికలాంగులకు ఇస్తామన్న 4000 పెన్షన్లు,మహిళలకు, నిరుద్యోగులకు భతి, 500 కే గ్యాస్ కనెక్షన్లు ఇంటింటికి ఫ్రీ కరెంటు ఏమైందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజల నడ్డి విరిచే విధంగా రోజురోజుకు నిత్యవసర ధరలు పెరుగుతున్నాయని, డీజిల్, పెట్రోలు, గ్యాస్ ధరలు పెంచి పేద ప్రజల్ని మరింత పేదలు చేయడం తప్ప మరొకటి కాదని అని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను పట్టించుకోని పాలన చేయాలని లేకుంటే ప్రజా ఆందోళనలకు గురికాక తప్పదని కారు ఉపేందర్ హెచ్చరించారు.

ఏఆర్ఆర్ కాలనీ సమస్యలు పరిష్కరించాలి

ఎన్జీఓస్ కాలనీ : సీపీ(ఐ)ఎం పార్టీ నిర్వహిస్తున్న ప్రజా సమస్యల సర్వేలో భాగంగా గురువారం కాజీపేట లోని 63వ డివిజన్ ఏఆర్ఆర్ కాలనీలో సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా ప్రభుత్వ స్థలంలో ఇండ్లు నిర్మించుకొని నివసిస్తున్న ఏ ఆర్ ఆర్ కాలనీవాసులకు ప్రభుత్వం కనీస సౌకర్యాలు కల్పించడం లేదని, కేవలం ఓటు బ్యాంకుగా వారిని చూస్తున్న రాజకీయ నాయకులు ఎన్నికలు అయిపోయాక వారిని పట్టించుకోవడంలేదని విమర్శించారు. మున్సిపల్ పైపులైను కాలనీ సమీపం వరకు వేసి మధ్యలో ఆపివేశారని ఆ పైపులైను కాలనీ వరకు పూర్తిగా వేసి ఇంటింటికి నల్ల కలెక్షన్ ఇచ్చి మంచినీటి సౌకర్యం కల్పించాలన్నారు. ఇంటి పన్నులో హోల్డర్ అని ఉంటుందని ఇంటి యజమాని పేరు నమోదు చేయాలని అప్పుడే వారికి ఆ ఇంటిపై యాజమాన్య హక్కులు కలుగుతాయి అన్నారు. కాలనీలో గల రెండు హ్యాండ్ పంపులు ఉన్న అందులోని నీరు వాడుకోవడానికి వీలు లేకుండా చిలుముగా వస్తుందని ఆ హ్యాండ్ పంపులలో చిన్న మోటార్లను ఏర్పాటు చేసి కాలనీవాసులకు నీరు అందించాలన్నారు.వితంతు పింఛన్లు రావడం లేదని పింఛన్లు వెంటనే మంజూరు చేయాలని, డ్రైనేజీ కాలువలు కట్టివ్వాలని, 25 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న 110 కుటుంబాలకు వెంటనే పట్టాలి ఇచ్చి ఇందిరమ్మ పథకం ద్వారా పక్క గహాలు నిర్మించాలని, స్వచ్ఛభారత్ పథకం ద్వారా ప్రతి ఇంటికి మరుగుదొడ్లు మంజూరు చేసి కట్టివ్వాలని అన్నారు. శవాలను కాల్చడానికి ఎలక్ట్రిక్ యంత్రాలను ఏర్పాటు చేయాలని, అంతవరకు కాలనీ పక్కన కాల్చడానికి వేసిన షెడ్లను తీసి మరొక వైపు దూరంగ వేసి కాలనీవాసుల సమస్యను పరిష్కరించాలన్నారు. ప్రభుత్వం ద్వారా వచ్చే అన్ని రకాల పథకాలలో అర్హులైనటువంటి ఏఆర్ఆర్ కాలనీవాసులకే మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని లేనిచో సీపీ(ఐ)ఎం పార్టీ కాజీపేట మండల కమిటీ ఆధ్వర్యంలో కాలనీ అభివద్ధి కోసం దశల వారి ఆందోళన పోరాటాల నిర్వహిస్తామని తెలిపారు. ఈ సర్వేలో సీపీ(ఐ)ఎం పార్టీ మండల నాయకులు రామంచ సారంగపాణి, దాసరి అనిత, కాలనీవాసులు రేణికుంట్ల మహేష్, అమత, నద్దునూరి దశరథం, ఆరూరి కొమరమ్మ, ఎండి ఆస్మా, మైదం రాదా, ఏలూరు చంద్రయ్య, ఆరూరి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీ పార్టీలతో రాష్ట్రానికి ఒరిగిందేమీలేదు : మాజీ ఎమ్మెల్యే చల్లా

నవతెలంగాణ-ఆత్మకూరు



ఢిల్లీ పార్టీలతో రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదని , రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఈనెల 27న ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ సందర్భంగా గురువారం మండలంలోని అగ్రంపహాడ్ జిఆర్ఎస్ గార్డెన్స్‌లో ఆత్మకూరు, దామెర మండలాల అధ్యక్ష, కార్యదర్శుల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ధర్మారెడ్డి నాయకులు, కార్యకర్తలతో కలిసి రజతోత్సవ మహాసభ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ 25ఏళ్ల రజతోత్సవ గులాబీ పండుగకు లక్షలాదిగా తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ నెల 27న ప్రతి గ్రామంలో ఒక పండుగలా జండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించి సభకు తరలి రావాలన్నారు. పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త ఒక సైనిడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం కష్టపడే వారికి పార్టీ అండగా ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత ప్రతి కార్యకర్త పైన ఉందన్నారు. రానున్న రోజుల్లో జరిగే స్థానిక సంస్థ ఎన్నికల్లో సత్తా చాటాలని కోరారు. కేసీఆర్ చావు నోట్లో తలపెట్టి తెలంగాణ తెస్తే నేడు కాంగ్రెస్ నాయకులు అనుభవిస్తున్న పదవులు కేసీఆర్ వల్ల వచ్చినవి కాదా..కేసీఆర్, కేటీఆర్‌ల సహకారంతో దేశానికే తలమానికంగా నేడు నిలిచిన కాకతీయ మెగా వస్త్ర పరిశ్రమను స్థాపించుకున్నాం. నేడు అందులో పనిచేస్తున్న పేద కార్మికులను తొలగించి కాంగ్రెస్ కార్యకర్తలకు పెడుతున్నారన్నారు.

నేడు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంవల్ల రాష్ట్ర ప్రజలు, రైతులు తీవ్రస్థాయిలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ రజతోత్సవ సభతో కాంగ్రెస్ పతనం ఖాయమని ఆ సభ పేరు వింటేనే ఇతర పార్టీలకు వణుకు పడుతుందన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ మీటింగ్ జరగనివ్వద్దని కుట్రలు చేస్తున్నది.ఎవరెన్ని కుట్రలు చేసిన సభ నిర్వహణను ఆపలేరని రజతోత్సవ సభకు లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల ఇంచార్జీ మెడిపల్లి శోబన్, ఆత్మకూరు మండల అధ్యక్ష,కార్యదర్శులు లేత సంజీవరెడ్డి బొల్లోజు కుమార్ స్వామి, మాజీ ఏఎంసీ చైర్మన్ లు కాంతాల కేశవరెడ్డి, వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్, పెద్దపూర్ సొసైటి చైర్మన్ బొల్లురాజు, దామెర ఎంపిపి కాగితాల శంకర్, మండల అధ్యక్షులు దండు రాము, కార్యదర్శి ముదిగొండ క్రిష్ణమూర్తి , మాజీ వైస్ ఎంపీపీ జాకీర్ అలీ, దాడి మల్లన్న ఆత్మకూరు, దామెర మండలాల సమన్వయ కమిటీ సభ్యులు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రవితేజ

నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు మండలంలోని ఫర్టిలైజర్స్ అసోసియేషన్ నూతన మండల కమిటీ గురువారం ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షులుగా నర్మేటి రవి తేజ (మహేశ్వర ఆగ్రోఏజెన్సీస్) కామారంను ఏకగ్రీవంగా ఎన్నుకోగా ప్రధాన కార్యదర్శిగాబలవంతుల రాజు(నీరుకుళ్ళ), కోశాధికారిగా వెల్ద రాజు (ఆత్మకూరు), ఉపాధ్యక్షులుగా బైరి సూర్యప్రకాష్‌లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రవితేజ మాట్లాడుతూ అధ్యక్ష పదవికి సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలుపుతూ అసోసియేషన్ అభివద్ధికి, సమస్యల పరిష్కారానికి తన సాయ శక్తుల కృషి చేస్తానని తెలిపారు.

మృతుడి కుటుంబానికి గండ్ర పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని కొత్తగట్టు సింగారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ ప్రధాన కార్యదర్శి ఎంబటి రాజు గురువారం అనారోగ్యంతో మతి చెందాడు. విషయం తెలుసుకున్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి రాజు మతదేహానికి పూలమాలలు వేసి నివాళ్లరించారు. అనంతరం రాజు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంగుల మనోహర్ రెడ్డి, నాయకులు సదాశివ రెడ్డి, కొత్తగట్టు సాయి. పెంబర్తి శివ. వినయ్. తోట గణేష్, నాగరాజు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



'మీ భవిష్యత్తుకు మాదీ భరోసా..'

ప్రభుత్వ ఉపాధ్యాయుల 'వినూత్న ప్రచారం'

నవతెలంగాణ-గణపురం

'మా బడిలో చేరండి..మీ భవిష్యత్తుకు మాదీ భరోసా..' అని హామీ ఇస్తూ ప్రభుత్వ ప్రధానోపాధ్యాయుడు దేసు సతీష్‌కుమార్, దూలం కుమారస్వామిగౌడ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు వచ్చే విద్యాసంవత్సరంలో అడ్మిషన్ల కోసం ముందస్తు బడిబాట కార్యక్రమంలో భాగంగా వినూత్న ప్రచారం నిర్వహించారు. గురువారం గణపురం ఎంపీపీఎస్ పాఠశాలను ఉపాధ్యాయులు సందర్శించి, ఐదవ తరగతి విద్యార్థులకు డ్రాయింగ్ మెటీరియల్స్, బిస్కట్ ప్యాకెట్లు, కరపత్రాలు అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉంటారని, ఉచితంగా పుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజనం, రాగి జావా, డిజిటల్ క్లాసులు, క్రీడలకు క్రీడా స్థలం ఉన్నాయని పిల్లలకు వివరించారు. ఇంగ్లిష్ మీడియం కోసం ప్రైవేటు పాఠశాలకు వెళితే తల్లిదండ్రులు ఆర్థిక భారాన్ని మోయాల్సి వస్తుందని, అనవసరంగా ప్రైవేటు పాఠశాలల్లో చేరి డబ్బు వృధా చేసుకోవద్దని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా ఇంగ్లీషు మీడియంలో డిజిటల్ బోధన చేస్తున్నామని, 6వ తరగతి కోసం మా పాఠశాలలో అడ్మిషన్ పొందాలని పిల్లలను కోరారు. ఉపాధ్యాయులు భరత్ కుమార్, కుమారస్వామి, శాకీరా బేగం, రాంబాబు, రమేష్, శ్రీనివాస్, హేమలత, ముస్తాఖ్, దేవేందర్, సదానందం, పీడి సరిత, డీఎం వెంకట్, చంద్రమౌళి, శ్రీధర్, అనూషపాల్గొన్నారు.

బడిబాట కార్యక్రమంలో అడ్మిషన్లు

నవతెలంగాణ-మహదేవపూర్



ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో భాగంగా మహదేవపూర్ మండలం ఎడపల్లి ప్రాథమిక పాఠశాల, కుదురుపల్లి ప్రాథమిక పాఠశాలల్లో ఐదవ తర గతి పూర్తి చేసిన ఐదుగురు విద్యార్థులను మహాదేవపూర్ జెడ్పీహెచ్‌ఎస్ బాలుర పాఠశాల ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, తిరుపతిరెడ్డి,రమేష్, అనిల్ కుమార్ గురువారం అడ్మిషన్ చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న వసతులు, పోషకాహారం, ఉచిత యూనిఫామ్ ఉచిత పుస్తకాలు, ఉచిత నోట్ బుక్స్ అందిస్తూ నాణ్యమైన విద్య బోధిస్తున్నామని ఉపాధ్యాయులు వివరించారు.

సమన్వయంతో పనిచేయాలి : ఎస్ఈ మల్చూర్‌నాయక్

నవతెలంగాణ - ములుగు



ఎల్సీ ఇచ్చేముంద సంబధిత ఏఈతో సమన్వయ పరుచుకొని పనిచేయాలని ములుగు, భూపాలపల్లి జిల్లాల ట్రాన్స్‌కో ఎస్ఈ మల్చూరునాయక్ తెలిపారు. గురువారం ములుగు డిగ్రీ కళాశాలలో ఐదు మండలాలు ములుగు,మల్లంపల్లి, వెంకటాపుర్, గోవిందరావుపేట, తాడ్వాయి విద్యుత్ ఉద్యోగులకు తర్ఫీదు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉద్యోగుల భద్రతే పరమావధిగా నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. క్షేత్ర స్థాయిలో పనిచేయు సిబ్బంది లైన్, పోల్ మీద పనిచేయు ముందు, తరువాత ఫోటోలు, సబ్ స్టేషన్ ఆపరేటర్ ఎల్‌సి ఇచ్చేముందు కన్ఫర్మేషన్ సంబధిత ఏఇ తో సమన్వయ పరుస్తూ పనిచేసేలా యాప్‌ను అభివృద్ధి చేశామని అన్నారు. త్వరలో ప్రతి పని ఆన్లైన్‌లో నమోదు చేసిన తరువాత మాత్రమే పని చేయాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో డీఈ టెక్ మల్లేశం, డీఈ ఆపరేషన్ పులుసం నాగేశ్వరరావు, ఏడీఈ వేణుగోపాల్, 5 మండలాల ఏఈలు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇండ్లు ధ్వంసం.. ధాన్యం నష్టం !

- అకాల వర్షాలతో భారీగా నష్టం
- మండలంలో 25 ఇండ్లు ధ్వంసం
- నర్సాపూర్(పిఏ), అంకంపల్లిలో దెబ్బతిన్న పంటలు

నవతెలంగాణ -తాడ్వాయి





అకాల వర్షాలకు ములుగు జిల్లా తాడ్వాయి ఏజెన్సీలో నష్టాన్ని, కన్నీటిని మిగిల్చాయి. జిల్లావ్యాప్తంగా గత రెండు రోజులు కురిసిన ఈదురుగాలులతో కూడిన వానలకు ఇంటి పైకప్పులు గాల్లోకి ఎగిరి కింద పడిపోయాయి. ఇంట్లో ఉన్న ఎలక్ట్రానిక్ వస్తువులు, ఇతరత్రా సామాన్లు నాని ముద్దయ్యాయి. మండలంలోని నర్సాపూర్(పిఏ), ఊరట్టం, వెంగళాపూర్, బంధాల, దామరవాయి గ్రామపంచాయతీలలో గతంలో నిర్మించిన స్మశాన వాటికల పైకప్పులు లేచిపోయాయి. నార్లాపూర్‌లో మొక్క వెంకటేశ్వర్లు, సంకె బిక్షపతి, రెడ్డి రాజు రజిత, తాపెల్లి లలిత, ఎల్బాక- పడిగాపూర్ లో చాప బుచ్చయ్య, మొక్క రాజు, నుల జంపయ్య, గండు అచ్చమ్మ, చాప నాగమణి, కారింగుల పెద్దిరాజు, మర్రి నరసింహారెడ్డి, పాల రాజు, జజ్జరి పెద్ద చంద్రయ్య, మొత్తం నార్లాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో 15 ఇండ్లు పైకప్పులు ధ్వంసమయ్యాయి. బయ్యక్కపేట గ్రామపంచాయతీ పరిధిలో 9 ఇండ్లకు నష్టం వాటిల్లింది. ఊరట్టంలో గుండ్ల దేవేందర్ అనే రైతు ఇంటి పైకప్పు రేకులు ధ్వంసమయ్యాయి. రాత్రంతా ఇద్దరు చిన్న పిల్లలతో బిక్కుబిక్కుమంటూ గాలి వానలో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. తాడ్వాయి మండల కేంద్రంలో ఎల్లబోయిన రాకేష్ మొన్న చికెన్ సెంటర్ పైకప్పు పూర్తిగా లేచి పోయింది. మేడారంలో సుమారు 5 ఇండ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. వెంగలాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో తోలెం సంధ్యారాణి, అల్లెం లక్ష్మి, పర్షిక భద్రమ్మ, నాలి నరేష్, దానుసరి నాగేశ్వరరావు, ఆలం బాయమ్మ, సోయం నాగార్జున మొత్తం 7ఇండ్లు కప్పులు లేచిపోయి నష్టం వాటిల్లింది. అంతే కాకుండా తాడ్వాయి - పస్రా జాతీయ రహదారి చెట్లుబడి 163 వ జాతీయ రహదారి రాకపోకలు గంట సేపు నిలిచిపోయాయి. అంతరాయం ఏర్పడింది. స్థానిక ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తన పోలీస్ బలగాలతో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని రోడ్లపై పడిన చెట్లను తొలగించి ట్రాఫిక్ క్లియర్ చేశారు.

అప్రమత్తమైన అధికార యంత్రాంగం

గత రెండు రోజుల క్రితం కురిసిన వడగండ్ల వాన, గాలులు ఉరుములు మెరుపులతో ఏజెన్సీ మండలం అతలాకుతలం అయింది. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదేశాల మేరకు మండల అధికారులు అప్రమత్తమయ్యారు. జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, తాడ్వాయి తాసిల్దార్ సురేష్ బాబు, ఎంపీడీవో సుమన వాణి, మండల పంచాయతీరాజ్ అధికారి (ఎంపిఓ) శ్రీధర్‌రావు, మండల వ్యవసాయశాఖ అధికారి, పంచాయతీ రాజ్, రెవిన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తమై డ్యామేజ్ అయిన గ్రామాలు తిరిగి ఇండ్లను పొలాలను పరిశీలించారు. నివేదికను కలెక్టర్ గారికి నివేదిక పంపిస్తున్నట్లు తెలిపారు. ఏది ఏమైనా అధికారులు నష్టపోయిన రైతులు పేద ప్రజలకు వెంటనే నష్టపరిహారం అందే విధంగా, ఇండ్లు దెబ్బతిన్న వారికి ఇందిరమ్మ ఇళ్లలో అవకాశం కల్పించి తగు న్యాయం చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.



బారీగా పంట నష్టం

బయ్యక్కపేటలో ఇద్దరు రైతుల పంటకు నష్టం వాటిల్లింది. ఒక మామిడి రైతు కు చెందిన తోటలో మామిడికాయలు రాలిపోయి నష్టం వా టిల్లింది. చర్ప దిగంబర్ అనే ఆదివాసి రైతు వరి పొలం కూడా పూర్తిగా ధ్వంసం అయింది. మేడారం లోని రెడ్డిగూడెంలో జంగా వెంకట రామిరెడ్డికి చెందిన మామిడి తోటలో మామిడికాయలు పూర్తిగా రాలిపోయాయి. మేడారంలో వరి పొలాల్లో కూడా ధాన్యం రాలిపోయింది. నర్సాపూర్(పిఏ) జీపిలో నాలి రాంబాబుకు సంబంధించిన మూడు ఎకరాల మొక్కజొన్న, మరో రైతుకి మూడె కరాలు మొత్తం ఆరు ఎకరాల మొక్కజొన్న నేలమట్టమైంది. ఒకంపల్లి లో మంకిడి లక్ష్మయ్య, మంకిడి భాస్కర్ అనే ఆదివాసి రైతులకు చెందిన మొక్కజొన్న, వరి చేనులు నేలమట్టమై పూర్తిగా ధ్వంసం అయ్యాయి.

మెగా జాబ్ మేళాను విజయవంతం చేయాలి

- సుమారు 10వేలమంది వచ్చే అవకాశం
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి



ఈనెల 26న భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పుష్ప గ్రాండ్ కన్వెన్షన్ హాల్‌లో జరిగే మెగా జాబ్ మేళాను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. గురువారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పుష్ప గ్రాండ్ కన్వెన్షన్‌లో జాబ్ మేళా నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను సింగరేణి, పోలీస్, ఎలక్ట్రిసిటీ, మున్సిపల్ ఇతర శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జాబ్ మేళా కార్యక్రమానికి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి సుమారు పది వేల నుండి పదిహేను వేల మంది నిరుద్యోగ అభ్యర్థులు వచ్చే అవకాశాలు ఉన్నాయని, వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చూడాలని అధికారులకు సూచించారు. టాస్క్ ప్రతినిధులను సమన్వయం చేసుకుని స్టాల్స్, రిజిస్ట్రేషన్ సెంటర్స్‌ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. జాబ్ మేళాకు వచ్చే యువత ఇంటర్వ్యూలో పాల్గొనేలా సరిగా గైడ్ చేసేలా వాలంటీర్లను నియమించాలని సింగరేణి జీఎంను కోరారు. దూర ప్రాంతాల నుండి వచ్చే అభ్యర్థులకు రవాణా సదుపాయం, ఎండను దృష్టిలో పెట్టుకొని తాగునీరు, మజ్జిగ పాకెట్స్, భోజన వసతి అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. అన్ని శాఖల జిల్లా అధికారులు సమన్వయం చేసుకుని జాబ్ మేళాను సక్సెస్ చేయాలని అన్నారు. ఎమ్మెల్యే వెంట సింగరేణి జీఎం రాజేశ్వర్‌రెడ్డి, భూపాలపల్లి సీఐ నరేష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బుర్ర కొమురయ్య, అంబాల శ్రీనివాస్, ముంజాల రవీందర్ నాయకులు పాల్గొన్నారు.

సహకార సంఘాల పునర్విభజన చేయాలి : జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి



సహకార సంఘం మార్గదర్శకాల ప్రామాణికంగా సహకార సంఘాల పునర్విభజన చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ తెలిపారు. గురువారం ఐడీఓసీ కార్యాలయంలో సహకార సంఘాల పునర్విభజనపై రెవెన్యూ, సహకార, వ్యవసాయ, ఉద్యాన, మత్స్య, పశు సంవర్ధక, వరంగల్, కరీంనగర్ డీసీసీబీ డీజీఎం, ఏజీఎంలతో జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సహకార సంఘం మార్గదర్శకాల మేరకు 10 అంశాలను పరిగణనలోకి తీసుకుని10 నూతన సహకార సంఘాల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపనున్నట్లు తెలిపారు. సహకార సంఘాల ఏర్పాటు ద్వారా అన్ని గ్రామాల రైతులకు ప్రయోజనం కలగాలని తెలిపారు. ప్రస్తుతం ఉన్న సహకార సంఘాలు సుదూరం ఉన్నందున ప్రజలకు సేవలు అందించడానికి ఇబ్బందులు వస్తున్నాయని, అట్టి ఇబ్బందులు గమనంలోకి తీసుకుని నూతన సహకార సంఘాలు ఏర్పాటు చేయుటకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. నూతన సంఘాల ఏర్పాటులో మూడు సంవత్సరాల పాటు జరిగిన వ్యాపార లావాదేవీలు, ఆడిట్ నివేదికతో పాటు 9 అంశాలను తు.చ. తప్పక పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. సహకార సంఘాలు ఏర్పాటు ద్వారా రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీలు అందించి రైతుల ఆర్థికాభివృద్ధికి సహకారాన్ని అందించేందుకు బహుళ ప్రయోజన సహకార సంఘాలు ఏర్పాటు అవసరమని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్, సహకార శాఖ అధికారి వాల్యానాయక్, పశుసంవర్ధక శాఖ అధికారి డా కుమారస్వామి, వ్యవసాయశాఖ ఎడిఏ బాపు, ఉద్యాన అధికారి సునీల్, మత్స్యశాఖ అధికారి విజయ్ కుమార్, నాబార్డు డీడీఎం చైతన్యరవి, కరీంనగర్, వరంగల్ డీసీసీబీ సీఈఓలు సత్యప్రసాద్, వజీర్ సుల్తాన్ పాల్గొన్నారు.

సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు జీతాలు పెంచాలి

- కాంట్రాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి మధు
- సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం (సీఐటీయూ) భూపాలపల్లి బ్రాంచ్ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-కోల్‌బెల్ట్



సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల జీతాలు పెంచాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి మధు డిమాండ్ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో గురువారం సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం(సీఐటీయూ) భూపాలపల్లి బ్రాంచ్ కమిటీని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కంపేటి రాజయ్య ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో కాంట్రాక్ట్ కార్మికులకు తీరని అన్యాయం జరిగిందన్నారు. ఎన్నికల ప్రచారంలో కాంట్రాక్ట్ కార్మికులకు సీఎం రేవంత్ రెడ్డి అనేక హామీలు ఇచ్చినప్పటికీ నేటికీ అమలు చేయ లేదన్నారు. నెల రోజుల్లోనే కాంట్రాక్ట్ కార్మికులకు కోల్ ఇండియా వేతనాలు అమలు చేస్తామని, కార్మికుల జీతాలు పెంచుతామని హామీనిచ్చినట్టు గుర్తు చేశారు. కాంట్రాక్టు కార్మికులు అనేకమార్లు ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని దరఖాస్తులు పెట్టుకున్నా ఒరిగిందేమీ లేదన్నారు. భూపాలపల్లి బ్రాంచ్ కమిటీలో గౌరవాధ్యక్షులుగా కంపేటి రాజయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులుగా అధ్యక్షునిగా మడికొండ స్వామి, ప్రధాన కార్యదర్శిగా మడికొండ సుధాకర్, కోశాధికారిగా దెబ్బేట లక్ష్మి, రాష్ట్ర కమిటీ సభ్యులుగా దోర్నాల సారయ్య, మారేపల్లి మదనమ్మ ఎన్నికయ్యారు. బ్రాంచ్ కమిటీ సభ్యులుగా ఏరియాలోని అన్ని అడ్డాల నుండి ఇద్దరు చొప్పున ఎన్నుకున్నారు.

జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి : కాంగ్రెస్

నవతెలంగాణ-చిట్యాల



నిరుద్యోగ యువత జాబు మేళాను సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జి తిరుపతి అన్నారు. గురువారం మండలంలోని నైన్‌పాక గ్రామంలో జాబ్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తిరుపతి పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిరుద్యోగ యువకులకు ఉపాధి కల్పనే లక్ష్యంగా చేపట్టిన జాబ్ మేళా రిజిస్ట్రేషన్ లో గ్రామ యువకులు ఉత్సాహంగా పాల్గొని రిజిస్ట్రేషన్ చేసుకున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు అందుగుల రాజు, నవీన్, రవితేజ, దయాకర్, భవాని, శివమణి, జస్వంత్, తదితరులు పాల్గొన్నారు.



ఇంగ్లీష్ పట్ల భయాన్ని పోగొట్టి

ఆత్మస్థైర్యాన్ని పెంచాలి

జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర

నవతెలంగాణ - ములుగు

ఇంగ్లీష్ పట్ల భయాన్ని పోగొట్టి ఆత్మస్థైర్యాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర అన్నారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని 54 ప్రాథమిక పాఠశాలల్లో దిశ ఫౌండేషన్, ఈఎల్ఎఫ్ ఇంగ్లీష్ సహకారంతో చేపట్టిన 80 రోజుల లెర్న్ టు రీడ్ ముగిసినందున జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుక కలెక్టర్ ఆడిటోరియంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొని విద్యార్థుల ప్రదర్శనను తిలకించి అభినందించారు. ఉత్తమ ప్రతిబ కనపరిచిన ఉ పాధ్యాయులకు, విద్యార్థులకు మెమెంటో, సర్టిఫికెట్ అందచేశారు. మరో 54 పాఠశాలల్లో ఈ కార్యక్రమం చేపట్టాలని సూచించారు. దిశ ఫౌండేషన్, ఈ ఎల్ ఎఫ్ ఇంగ్లీష్‌వారు వీడియో లెసన్స్ తో కూడిన డిజిటల్ మెటీరియల్, వర్క్ బుక్ లను సమకూర్చారని, గత డిసెంబర్ నుండి పిల్లలకు బోధన చేయడం ద్వారా పిల్లలు ఇంగ్లీష్ పట్ల భయం పోయి అనర్గళంగా ఇంగ్లీష్ మాట్లాడుతున్నారన్నారు. డీఈఓ జి పాణిని, సెక్టోరల్ అధికారి అర్షం రాజు, సాంబయ్య దిశా ప్రతినిధులు ఐశ్వర్య, ప్రతిభ, వివిధ మండల విద్యాధికారులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

నేర నియంత్రణకు సీసీ కెమెరాలు : ఎస్ఐ

నవతెలంగాణ-గోవిందరావుపేట



నేర నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని పస్రా పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఏ కమలాకర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో జామా మసీదులో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గుర్తించేందుకు వీలుంటుందని అన్నారు. మసీదులో సీసీ కెమెరా ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. మండలంలోని, అన్ని గ్రామాల్లో, ప్రధాన కూడళ్లలో, ప్రతి షాపుల ముందు సీసీ కెమెరాలు పెట్టుకునే విధంగా ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. మండల ప్రజలు, వ్యాపారస్తులు, యువత సహకరించాలని కోరారు.

26న మెగా జాబ్ మేళా : ఆర్డీవో రవి

నవతెలంగాణ-గణపురం



భూపాలపల్లి నియోజకవర్గ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ధృడ సంకల్పంతో ప్రభుత్వప్రవేట్, కార్పొరేట్ భాగస్వామ్యంతో ఈనెల 26న భూపాలపల్లిలోని పుష్ప గ్రాండ్ కన్వెన్షన్‌లో మెగా జాబ్ మేళా ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్డీవో రవి తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో వివిధ శాఖల ఉద్యోగులతో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో రవి మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు తగ్గట్టుగా వివిధ కంపెనీలతో మంత్రి శ్రీధర్‌బాబు, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. గ్రా మస్థాయిలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు యువతకు సమాచారం చేరవేసి మెగా జాబ్ మేళాలో పాల్గొనేటట్లు చేయాలని కోరారు. ఎంపీడీఓ ఎల్ భాస్కర్ మాట్లాడుతూ 100కి పైగా కంపెనీలు మన ప్రాంతానికి రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మండలం నుండి యువత అత్యధిక సంఖ్యలో జాబ్ మేళాలో పాల్గొనేటట్లు చూడాలని కోరారు. తహసీల్దార్ ఎం సత్యనారాయణస్వామి, వ్యవ సాయ అధికారి ఐలయ్య, మండల విద్యాశాఖ అధికారి ఉప్పలయ్య, గ్రామస్థాయి ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ సూపర్వైజర్లు, ఆశా వర్కర్లు, గ్రామీణ ఉపాధి హామీ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

భూ నిర్వాసితులకు న్యాయం చేస్తాం

నవతెలంగాణ-గణపురం

సింగరేణిలో ఓసి త్రీ లో భూములు కోల్పోతున్న భూ నిర్వాసితులకు న్యాయం చేస్తామని భూపాలపల్లి ఆర్డీవో రవి అన్నారు. గురువారం మండలంలోని నగరంపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో భూసేకరణ కొరకు ప్రాథమిక ప్రకటన ప్రచురించిన 38.05 గుంటలు, 26.22 గంటల విస్తీర్ణం గల భూములపై గ్రామసభ నిర్వహించారు. గతంలో ప్రచురించిన ప్రాథమిక ప్రకటనలు 38.05 26.22 ఎకరాల ప్రాథమిక ప్రకటన భూసేకరణ జాబితాలను గ్రామస్తులకు హాజరైన రైతులకు చదివి వినిపించారు. అభ్యంతరం ఉంటే రాతపూర్వకంగా తెలియజేయాలన్నారు. ఈ గ్రామ సభలో తహసీల్దార్ సత్యనారాయణ స్వామి. ఎమ్మార్వై దేవేందర్, సింగరేణి అధికారులు పాల్గొన్నారు.

నష్టపోయిన వారందరికీ తక్షణ సాయం అందించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివ

నవతెలంగాణ-గోవిందరావుపేట



ఇటీవల కురిసిన గాలి వాన బీభత్సానికి నష్టపోయిన వారందరికీ ప్రభుత్వం తక్షణమే సహాయం అందించాలని సీపీఐ(ఎం) ములుగు జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సోమ మలారెడ్డి అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ముఖ్య అతిథిగా సాంబశివ హాజరై మాట్లాడారు. మూడు రోజుల క్రితం వర్షం పడి గాలి వానతో నష్టపోయిన వారిని ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. గాలి వానకు ప్రజలు సర్వస్వం కోల్పోయారని అన్నారు. ఆయా గ్రామాల్లో ప్రభుత్వం ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి వారికి తక్షణ సహాయం అందించాల్సి ఉండగా అధికారులు నామమాత్రపు సర్వేలు చేసి చేతులు దులుపుకున్నారని మండిపడ్డారు . నష్టపోయిన వారికి వెంటనే విపత్తు నివారణ కింద సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఒక్కొక్క ఇంటికి రూ. 20,000 ఇవ్వాలని, రూ.5లక్షలతో పక్కా ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమగ్ర సర్వే నిర్వహించి నష్టపోయిన ప్రతి ఒక్కరికి సహాయం అందించాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటీ తహసీల్దార్ సతీష్‌కు అందజేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు పొదిల్ల చిట్టిబాబు, గొంది రాజేష్ మండల కమిటీ సభ్యులు అంబాల మురళి, గుండు రామస్వామి, పల్లపు రాజు, కొమ్ము రాజు ,మంచాల కవిత, శ్రీరామోజు సువర్ణ, అచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

పెంచిన వంట గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలి

- సీపీఐ(ఎం) ములుగు మండల కార్యదర్శి గఫూర్

నవతెలంగాణ - ములుగు



కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ బండపై రూ.50ని వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఐ(ఎం) ములుగు మండల కార్యదర్శి గఫూర్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో గ్యాస్ సిలిండర్ నెత్తిన పెట్టుకొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గఫూర్ మాట్లాడుతూ వంట గ్యాస్ ధర పెంపుతో పేద, మధ్యతరగతి ప్రజలపై తీరని భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 సంవత్సరాల కాలం నుండి పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు గ్యాస్ ధరను ఇష్టానుసారం పెంచడం వల్ల ప్రజలపై మోయలేని భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి ధరలు తగ్గే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు. సబ్సిడీ తగ్గించుకుంటూ పెట్రోల్,డీజిల్ పై లీటరుకు రెండు రూపాయలు చొప్పున ఎక్సైజ్ సుంకాన్ని వడ్డించిందని అన్నారు. పెంచిన గ్యాస్ ధరలను తగ్గించేంతవరకు పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. పార్టీ నాయకులు, కొర్ర రాజు, గుండెబోయిన రవి గౌడ్, రత్నం ప్రవీణ్, ఎండి సద్దాం హుస్సేన్, దెబ్బకట్ల పాణి, గుంజే రాజక్క, ఉప్పు ఐలమ్మ తదితరులు పాల్గొన్నారు.

రైతులను, నిరాశ్రయులైన వారిని ఆదుకోవాలి

- మాజీ జెడ్పీ చైర్‌పర్సన్, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి

నవతెలంగాణ - ములుగు



అకాల వర్షం కారణంగా పంట నష్టపోయిన రైతులను, ఇండ్లు కోల్పోయి నిరాశ్రయులైన వారిని ఆదుకోవాలని మాజీ జడ్పీ చైర్‌పర్సన్, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి కోరారు. గురువారం జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ.. ములుగు జిల్లాలో అకాల వర్షం కారణంగా పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.50వేల చొప్పున అందించాలని అన్నారు. ఇండ్లు కోల్పోయిన వారికి రూ.5లక్షలు తక్షణ ఆర్థిక సాయం అందించాలని కోరారు. మంగపేట మండలంలోని నరసింహసాగర్, తిమ్మంపేట, రమణక్కపేట, చుట్టుపక్కల ప్రాంతాల్లో మిర్చి, తోటలు భారీగా దెబ్బ తినడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. అధికారులు పంట నష్టం అంచనా వేసి సాయం అందించాలని అన్నారు. కన్నాయిగూడెం మండలంలో దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం అందించాలని అన్నారు. గోవిందరావుపేట మండలంలోని పస్రా, బుసాపూర్, దుంపిల్ల గూడెం, కోట గడ్డ, రాంనగర్, చుట్టుపక్కల ప్రాంతాలలో మామిడి తోటలు, వరి పొలాలు, భారీగా పంట నష్టం జరిగిందని, ఇల్లు కోల్పోయి నిరాశ్రయులైన వారికి తక్షణ సాయం అందించాలని కోరారు.

అప్పుల వ్యాపారి దౌర్జన్యం ?

కల్లం నుండి పంట మొత్తం తరలించిన వ్యాపారి

మనస్తాపంతో మిర్చి రైతు ఆత్మహత్యాయత్నం

నవతెలంగాణ-ములుగు



వ్యవసాయానికి చేసిన అప్పు కోసం ఓ ఎరువుల వ్యాపారి దౌర్జన్యం ప్రదర్శించాడు. పండించిన పంట మొ త్తాన్ని చేనులో నుంచి తీసుకెళ్లాడు. దీంతో మనస్థాపం చెంది రైతు పురుగుల మందు తాగి బలవన్మరణానికి పాల్పడిన ఘ టన ములుగు జిల్లా వాజేడు మండలం ధర్మవరం గ్రామం లో జరిగింది. బాధిత కుటుంబం, రైతు తెలిపిన వివారాల ప్రకారం.. బొగట నర్సింహారావు అనే రైతు రెండు ఎకరాలు మిర్చి పంట వేశాడు. పంట పెట్టుబడి కొరకు అదే గ్రామా నికి చెందిన ఎరువుల దుకాణ వ్యాపారి వద్ద 90 వేల రూ పాయలు అప్పుగా తీసుకున్నాడు. మిర్చి పంట దిగుబడి రాక 'సరైన ధర లేకపోవడంతో రైతు అప్పు తీర్చలేక పోవడంతో వ్యాపారి ఒత్తిడి పెంచాడు. దీంతో 15 బస్తాలు ఇస్తాను మిగతావి వచ్చే ఏడాది ఇస్తాను అని చెప్పినా సదరు వ్యాపారి పంట చేను వద్ద నుండి దౌర్జన్యంగా పంట మొ త్తాన్ని తరలించాడు. దీంతో తన ఏడాది కష్టం మొత్తం అ ప్పుల రూపంలో వ్యాపారి దోచుకోవడంతో మనస్థాపంతో పురుగుల మందు సేవించి బలవన్మరణానికి పాల్పడ్డాడు. గమనించిన బాధిత కుటుంబీకులు ఏటూరునాగారం ఆస్ప త్రికి తరలించారు. కాగా ఎటువంటి ప్రాణ హాని లేదని వైద్యులు తెలిపారు.

చిరుజల్లులతో రైతుల్లో ఆందోళన

- ఈదురు గాలులకు నేలమట్టమైన వరి పంట



నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలో గురువారం వీచిన ఈదురు గాలులతోపాటు చిరు జల్లులకు రైతులు ఆందోళన చెందుతున్నారు. కోతకొచ్చిన వరి పంట చేతికందే సమయంలో ఈదురుగాలులు వీయడం, చిరుజల్లులు పడడంతో రైతులకు ఇబ్బందులు తప్పలేదు. వరికోత యంత్రాలు హార్వెస్టర్ వరికోతల్లో నిమగ్నం కావడంతో పాటు, రైతులకు అందుబాటులో లేకపోవడంతో రైతులు హార్వెస్టర్ల చుట్టూ తిరుగుతూ పడిగాపులుకాస్తున్నారు. ఈదురుగాలులతో పాటు చిరుజల్లులు పడడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు. ఈదురు గాలులకు తోడు వడగండ్లు కురుస్తాయేమోనని ఆందోళనకు గురయ్యారు. వరి పంట చేతికందే సమయంలో కురుస్తున్న చిరుజల్లులు రైతులను చెడగొడుతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. పది రోజుల్లో వరి కోతలు పూర్తయ్యే పరిస్థితులు ఉండడంతో ఉరుములు, మెరుపులతో మబ్బులు రావడం, ఈదురు గాలులు, చిరుజల్లులు పడటం ఆందోళనను కలిగిస్తున్నాయని రైతులు వాపోవుచున్నారు.

దాసగాని సుమ ఎంపికపట్ల హర్షం



నవతెలంగాణ-దేవరుప్పుల

సీపీఐ(ఎం) అనుబంధ విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసగాని సుమ ఎంపికపట్ల మండలంలోని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సింగారపు రమేష్, మండల పార్టీ ఇంటి వెంకట్ రెడ్డి ,ఎస్ఎఫ్ఐ మండల నాయకులు , పార్టీ అనుబంధ సంఘాలు అశ వర్కర్లు, ఎఎన్ఎం, గ్రామ పంచాయతీ వర్కర్లు,విద్యుత్, ఆటోవర్కర్స్, హమాలీ వివిధ సంఘాల సీఐటీయూ నాయకులు, మండల టీఎస్‌యూటీఎఫ్ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎస్ఎఫ్ఐ ద్వారా విద్యార్థుల సమస్యలపై నిరంతర పోరాటాలుచేసి హక్కుల సాధనకై కృషి చేస్తానని హామీ ఇచ్చారు . అనతికాలంలోనే జిల్లాకార్యదర్శిగా నన్ను నియమించిన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకత్వానికి సుమ కృతజ్ఞతలు తెలిపారు.

కొలతల ప్రకారమే ఉపాధి పనులు చేపట్టాలి



నవతెలంగాణ-పాలకుర్తి

కొలతల ప్రకారం ఉపాధి హామీ పనులను చేపట్టాలని ఉపాధి హామి ఈసీ వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం మండలంలోని దుబ్బతండా ఎస్సీ పంచాయతీ పరిధిలోగల కేవుల తండా సమీపంలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను ఉపాధిహామీ టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాస్‌తో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధి హామీ పనులను ఉపాధి కూలీలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కొలతల ప్రకారం ఉపాధి పనులు చేపట్టి ప్రభుత్వం అందించే వేతనాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వేసవిని దష్టిలో పెట్టుకుని ఉదయం 7గంటలకు ఉపాధి హామీ పనులు ప్రారంభించి 12 గంటల వరకు ముగించాలని సూచించారు. వేసవిలో ఉపాధి పను లు చేసేందుకు పనులను గుర్తించాలని సూచించారు.

బీరప్ప కామరతి మహంకాళి దేవాలయానికి భూమిపూజ



నవతెలంగాణ-లింగాలఘణపురం

మండల నెల్లుట్లలో బీరప్ప కామరతి అక్క మహంకాళి దేవాలయ భూమి పూజలో ప్రభుత్వ విప్‌ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కురుమ ఎమ్మెల్యే కడియం శ్రీహరిలతో కలిసి గురువారం భూమి పూజ చేశారు. బీరప్ప గుడినిర్మాణ కార్యక్రమంలో కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ సంపత్, కురుమ సంఘం జనగామజిల్లా అధ్యక్షులు కంచె రాములు, మల్లేశం, మండల పార్టీ అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శివకుమార్, మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి, నాగరాజు, రమేష్, మల్లారెడ్డి, బాలరాజు, ఆంజనేయులు, రాజు, దీలిప్‌రెడ్డి, అశోక్, శేఖర్, సంపత్ అనిల్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జై బాపు, జై భీమ్, జై సంవిధాన్, రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, పిసిసి సభ్యులు డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్, డాక్టర్ రాజమౌళి కోరారు. జనగామ మండలం అడివికేశ్వాపూర్, వెంకిర్యాల, గానుగుపహాడ్ గ్రామాలలో సన్నాహ సమావేశం పాదయాత్రలు నిర్వహించారు. పార్టీ మండల శాఖ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం బిజెపి రాజ్యాంగంపై చేస్తున్న కుట్రలను తిప్పుకొడుతూ, రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని ప్రజలకు వివరిస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జనగామ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మెరుగు బాలరాజ్ గౌడ్, నాయకులు కరుణాకర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి దూడల సిద్ధయ్య గౌడ్, పాక్స్ డైరెక్టర్ వంగల మల్లారెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ నామాల శ్రీనివాస్ , సుధగాని కష్ణ , సాదం మధుసూదన్, బడికే కష్ణస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎంపీ కడియం కావ్య జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం లోని నెల్లుట్ల, కళ్లెం, జీడికల్ గ్రామాల్లో వరంగల్ ఎంపీ కడియం కావ్య జన్మదిన సందర్భంగా అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో మండల పార్టీ ముఖ్య నాయకులందరూ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శివకుమార్, మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు, దీలిప్ రెడ్డి, సంపత్, నర్సింగ రమేష్, బాలరాజు ,మూర్తి, ఆంజనేయులు, మధు ,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర

ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ మంజుల



నవతెలంగాణ-పాలకుర్తి

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు ప్రభుత్వం మద్దతు ధర కల్పిస్తుందని పాలకుర్తి ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లావుడియా మంజుల నాయక్ అన్నారు. ఐకెపి ఆధ్వ ర్యంలో గురువారం మండలం లోని బిక్యనాయక్ పెద్ద తండా, పెద్ద తండా (కె), పెద్ద తండా (బి), బమ్మెర అయ్యంగారిపల్లి, కోతుల బాద్, దుబ్బ తండ (ఎస్సి), తీగారం మంచుప్పుల గ్రామాల్లో ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు ఐలమ్మ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అనుముల మల్లారెడ్డి, ఏపీఎం పిట్టల నరేందర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రె స్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణతో కలిసి మార్కెట్ చైర్పర్సన్ మంజుల మా ట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం పాటుప డుతుందని తెలిపారు. రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర కల్పించాలని సదుద్దేశంతో గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నామని అన్నారు. తాలు పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. దొడ్డు రకం, సన్న రకం ధాన్యానికి మద్దతు ధర కల్పించడంతోపాటు సన్న రకం ధాన్యాన్ని సాగుచేసిన రైతులకు క్వింటాలుకు ప్రభుత్వం 500 బోనస్ అందిస్తుందని తెలిపారు. సన్న రకం ధాన్యం సాగుపై రైతులు దష్టిని కేంద్రీకరించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, మాజీ దేవస్థానం చైర్మన్ కష్ణమూర్తి, పాలకుర్తి సొసైటీ మాజీ చైర్మన్ అడ్డూరి రవీందర్ రావు, మాజీ ఎంపీపీ గడ్డం యాక సోమయ్య, నాయకులు ఎండి.మదర్, మాజీ సర్పంచ్ యాకాంతరావు, పోగు శ్రీనివాస్, నలమాస రమేష్ గౌడ్, బొమ్మగాని భాస్కర్ గౌడ్, గోనె మహేందర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ గోనే అశోక్ రెడ్డి, పసులాది యాకయ్య, తొర్రూరు సొసైటీ డైరెక్టర్‌లు ముస్కు సుధాకర్, మాదాసు హరీష్, గాదపాక భాస్కర్, బైకాని ఐలేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు : ఎమ్మెల్యే పల్లా



నవతెలంగాణ-నర్మెట్ట

రైతులు దళారుల నమ్మి మోసపోవద్దని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మల్కపేట, మచ్చుపహడ్, హన్మంతపూరం,అమ్మాపూరం వెల్దండ, బోమ్మాకూరుల్లో గ్రామంలో ఐకేపీ కోనుగోలు కేంద్రాలను.ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి, చేర్యాల మార్కెట్ చైర్మన్ నల్లా నాగుల శ్వేత ప్రారంభించారు. జిల్లా కాంగ్రేస్ పార్టీ ఉపాధ్యక్షుడు గంగం నర్సింహరెడ్డి , కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ గొల్లపల్లి కుమారస్వామి గౌడ్, రాష్ట్ర ఓబిసి సేల్ కార్యదర్శి పరిధుల యాదయ్యగౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శి భుక్య జయరాం నాయక్, నాయకులు చేవుల పర్శరాములు యాదవ్, వాలబోజు శ్రీనివాస్, గొల్లపల్లి బాలచందర్ గౌడ్, మాజీ ఎంపీపీ గోవర్ధన్, నాయకులు గద్దెల నర్సింగరావు, మాజీ జెడ్పిటిసి పెద్ది రాజిరెడ్డి, ఎండి.గౌస్, నేరటి సుధాకర్, బుర్రనరేష్ గౌడ్, అధికార ప్రతినిధి బైరగోని అంజయ్య గౌడ్, మహిళా అధ్యక్షురాలు దేవులపల్లి భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదల, రైతుల ఆర్థిక ప్రగతికి సహకార సంఘాలు కృషి చేయాలి

- జనగామ కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

నిరుపేదలు, రైతుల ఆర్థిక ప్రగతి పెంచేందుకు సహకార సంఘాలు కషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా సహకార అభివద్ధి కమిటీ ఆధ్వర్యంలో సహకార సంఘాల కార్యకలాపాల పనితీరును అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్‌తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. నూతన సహకార సంఘాల ఏర్పాటు ఆవశ్యకతను సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సహకార సంఘాల పరిధిలోని వివిధ వత్తి కుటుంబాలను బలోపేతం చేసేందుకు గ్రామస్థాయిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, రైతుసేవా సహకార సంఘాలు, పాలఉత్పత్తుల సహకార సంఘాలు, మత్స్యసహకార సంఘాలు, కల్లుగీతకార్మిక సంఘాల ద్వారా విస్తత సేవలు అందించాలన్నారు. గ్రామీణప్రాంత ప్రజలకు మరింత సేవలందించడానికి మరిన్ని సహకార సంఘాల ఏర్పాటు చేయాలన్నారు. రైతు ఉత్పత్తి కేంద్రాలను పీఏసీఎస్‌ల పరిధిలో ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకతను అధికారులతో సమీక్షిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలనుసరించి చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ వివరించారు. పీఏసీఎస్‌లు తమ వ్యాపార పరిధి అవకాశాలను మరింత పెంచుకొని స్వయం సమృద్ధి సాధించాలని తద్వారా రైతులు, గ్రామీణ ప్రజలకు మరింత సేవలందించవచ్చునని అభిప్రాయం వ్యక్తం చేశారు.

మత్స్యసహకార సంఘాలు, పాల ఉత్పత్తుల సహకార సంఘాలు తమ వ్యాపార పరిధిని పెంచుకొని సంబంధిత వత్తి గ్రామీణ ప్రజలకు మరింత సేవలందించవలసిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో జెడ్పీడిప్యూటీ సీఈవో సరిత, జిల్లా సహకారశాఖ అధికారి రాజేందర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి రామారావునాయక్, జిల్లా మత్స్యశాఖ అధికారి రాణా ప్రతాప్, పశుసంవర్ధన శాఖ అధికారి రాధాకిషన్, నాబార్డ్ ఏజీఎం చంద్రశేఖర్, విజయడైరీ అధికారి సత్యనారాయణ, డిసిసిబి అధికారిఅశోక్, సహకారశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఖర్చులతోనే జీపీ కార్మికుడికి వైద్యం అందించాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు
- ఎంపీడీవో కార్యాలయం ఎదుట జీపీ కార్మికుల ధర్నా



నవతెలంగాణ-జనగామ

మండలంలోని మేకల గట్టు గ్రామపంచాయతీలో వీధిస్తంభాలకు వీధిలైట్లు వేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురై ప్రమాదకర పరిస్థితులలో వైద్య చికిత్స చేయించుకుంటున్న వేల్పుల నాగరాజుకు ప్రభుత్వమే వైద్య ఖర్చులు భరించి మెరుగైన వైద్యం అందించాలని తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా గౌరవ అధ్యక్షులు రాపర్తి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రఘునాథ్‌పల్లి మండలంలోని పంచాయతీ కార్మికులు గురువారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున బైఠాయించి ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో శ్రీనివాస్‌కు జిపి కార్మికులు అందజేశారు. ఈ సందర్భంగా ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు జిల్లా మల్టీ అధ్యక్షులు రాపర్తి రాజు మాట్లాడుతూ నాగరాజు కుటుంబానికి మెరుగైన వైద్యం అందించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో గత టీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకోవాల్సిన మల్టీపర్పస్ వర్కర్ విధానం గ్రామపంచాయతీ కార్మికుల ప్రాణాలకు చెలగాటంగా మారిందని తీవ్రంగా మండిపడ్డారు. కారోబార్ గా పనిచేస్తున్న వేల్పుల నాగరాజును మల్టీపర్పస్ వర్కర్ కాబట్టి పంచాయతీ కార్యదర్శి చెప్పిన ఏ పని అయినా చేయాలని ఒత్తిడి చేయడంతో గ్రామంలో విద్యుత్ స్తంభం పైన వీది లైట్లు వేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్‌కు గురై తీవ్రంగా గాయపడ్డాడని తెలిపారు. దీనికి సంబంధిత అధికారులు ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. ప్రమాదానికి గురైతే కార్మికుడిదే తప్పని వైద్య ఖర్చులు వారి కుటుంబమే పెట్టుకోవాలని ప్రభుత్వం ఇవ్వదని అత్యంత నీచంగా నిర్లక్ష్యంగా సంబంధిత డిపార్ట్మెంట్ నుండి మాట్లాడడం ఇది మంచి పద్ధతి కాదని సిఐటియుగా సహించమని హెచ్చరించారు. పర్మినెంట్ వారికే అన్నివర్తిస్తాయి, వీళ్ళు పర్మినెంట్ కాదని, చెప్పేసి గ్రామపంచాయతీ కార్మికులను చులకనగా చూడడం తగదన్నారు. వేల్పుల నాగరాజు కార్పొరేట్ ఆసుపత్రిలో తనను బతికించడం కోసం తమ కుటుంబం నిరుపేదలైనప్పటికీ తోచిన మేరకు అప్పులు చేసి వైద్యం చేయించుతుందని తెలిపారు. వారికి పూర్తిస్థాయిలో వైద్యం చేయించే స్తోమత లేకపోవడంతో వారు తీవ్ర మనోవేదనకు, ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

జిల్లా పంచాయతీరాజ్ అధికారికి దృష్టికి తీసుకెళ్లినా పంచాయతీ కార్మికులు ప్రమాదం గురైతే మాకెందుకులే అనే పద్ధతుల్లో వారి ధోరణి కనబడుతుందని, ఈ పద్ధతి అధికారులలో ఉండకూడదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దుచేసి పంచాయతీ కార్మికుల ప్రాణాలకు భద్రత కల్పించాలని, వారికి ప్రమాద బీమా, ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాగరాజు కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు సిఐటియు ఆధ్వర్యంలో గ్రామపంచా యతీ కార్మికులను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడుతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ పొదల నాగరాజు, గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు ఉమ్మగొని రాజేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గంగాపురం మహేందర్, కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ మండల నాయకులు రాపోలు రాజ్‌కుమార్, బీ.సత్యనారాయణ, కొయ్యడ బిక్షపతి, నల్లా రాజన్న, అజ్మత్, ప్రభాకర్, నీలం మధు,యాదలక్ష్మి, రేణుక మండలంలోని ఆయా గ్రామ పంచాయతీల నుండి పెద్ద సంఖ్యలో గ్రామ పంచాయతీల సిబ్బంది పాల్గొన్నారు.

పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి





నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

పెంచిన పెట్రోల్, డీజిల్, ధరలు గహ వసరులకు వినియోగించే వంట గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య డిమాండ్ చేశారు. గురువారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో రాజీవ్‌చౌరస్తాలో పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్యాస్‌ధరపెరగడం వలన నిత్యావసర సరుకుల ధరలు అన్ని పెరిగే అవకాశం ఉందన్నారు. దీంతో సాధారణ ప్రజలపై భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్లు రాయితీలు ఇస్తూ వినియోగదారులపై భారం మోపుతోందన్నారు. పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని లేనియెడల ప్రజలను సమీకరించి సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలు ఉధతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు మాసంపల్లి నాగయ్య, ముస్కు ఇంద్రారెడ్డి, బెల్లి సంపత్, నాయకులు కౌడగాని మల్లేష్, నక్క రవి, శ్రీలత, సిఐటియు నాయకులు జి. పరశురాములు, కుమార్, ఎల్లయ్య, మైబు, అబ్బాస్, కరీం తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేటలో సీపీఐ(ఎం) రాస్తారోకో

బచ్చన్నపేట : పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి సీపీఐ(ఎం) పార్టీ బచ్చన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరను తగ్గించాలని బచ్చన్నపేటలోని జనగామ-సిద్దిపేటకు వెళ్లే ప్రధాన రోడ్డులో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు పెంచకున్నా దేశంలో నరేంద్ర మోడీ బీజేపీ ప్రభుత్వం ప్రజలపై గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు పెంచి పేద ప్రజలపై ధరల భారాలు మోపుతుందని అన్నారు. దేశ ప్రజలపై పన్నుల పేరుతో అధిక ధరలపన్నులు వేస్తూ నడ్డి విరుస్తుందని దేశ ప్రజల పైన నిత్యవసర వస్తువుల ధరలు పెంచుతూ అలాగే ధరల భారాలు మోపుతూ పేదల పొట్ట గొడుతూ అంబానీ, ఆదాని లాంటి కార్పోరేట్ శక్తులను పెంచి పోషిస్తూ వారికి ఊడిగం చేస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు మిన్నలాపురం ఎల్లయ్య, రామగల అశోక్, గోలకొండ ఈదమ్మ, నాయకులు గుండ రవి, గంధమల్ల నరసింహస్వామి, గంగరబోయిన సమ్మయ్య, కుడుదుల సిద్దయ్య , శ్రీపతి మల్లయ్య, బత్తుల బాలయ్య, కొమ్ము శిరీష, కొలుగూరి రాణి, కడప లక్ష్మి, కస్తూరి కవిత, నవనీత, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల అక్రమ అరెస్టులను నిరసిస్తూ కేయూలో బంద్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యూనివర్సిటీ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల అరెస్టులను నిరసిస్తూ గురువారం స్టేట్ కోఆర్డినేషన్ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా తెలంగాణ యూనివర్సిటీల బంద్ కార్యక్రమాన్ని కాకతీయ యూనివర్సిటీలో సంపూర్ణంగా వివిధ విభాగాలు, ప్రిన్సిపల్ ఆఫీస్, ఎగ్జామినేషన్ బ్రాంచ్, ఫైనాన్స్ ఆడిట్, యూజీసీ తదితర కీలకమైన విభాగాలన్నిటిని కేయూ పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ లు బంద్ చేయించడం జరిగింది. నిన్నటి ఉన్నత విద్యామండలి నిరసన కార్యక్రమానికి బయలుదేరుతున్న కేయూ అధ్యాపకులను మరీ ముఖ్యంగా మహిళా అధ్యాపకులను ఇళ్లల్లోకి వెళ్లి మరి అరెస్టు చేయడం దారుణమైన అంశమని ప్రజా పాలనలో ఇదెక్కడి న్యాయమని కాకతీయ విశ్వవిద్యాలయం ఒప్పంద అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్ కుమార్‌లోథ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 21 పూర్తిగా యూజిసి నియమ నిబంధనలకు వ్యతిరేకమని, తక్షణమే రద్దుచేసి కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ లను క్రమబద్ధీకరించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

యూనివర్సిటీ పరిధిలోని ఆర్ట్స్, సైన్స్ కళాశాల, పీజీ కళాశాల కళాశాల, మహిళాపీజీ కళాశాల పెద్ద ఎత్తున కాంట్రాక్ట్ అధ్యాపకులు అందరూ కలిసి బందు నిర్వహించడం జరిగింది. అనంతరం కాకతీయ యూనివర్సిటీ పరిపాలన భవనం ముందు పెద్ద పెట్టినా నినాదాలు ఇస్తూ తమ నిరసనను వ్యక్తం చేయడం జరిగింది. ఈ నిరసన సందర్భంగా నిన్న జరిగిన సంఘటనపై కాకతీయ యూనివర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం స్పందిస్తూ ఇది దురదష్టకరమైన అంశమని, కాంటాక్ట్ అధ్యాపకుల సమస్యను మానవతా దక్పథంతో ప్రభుత్వం పరిష్కరిస్తుందని, తక్షణమే విసితో మాట్లాడి మీ అంశాన్ని ప్రభుత్వం దష్టికి తీసుకుపోతామని అన్నారు.

ఈ కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయం ఒప్పంద అధ్యాపకులు పి. కర్ణాకర్ రావు, డా. సాదు రాజేష్, మాదాసి కనకయ్య, బి. సతీష్ ఆశీర్వాదం, సంకినేని వెంకన్న, బిక్షపతి, ఓ రవీందర్,డాక్టర్ గడ్డం కృష్ణ, డాక్టర్ సదాశివ, వెంకటేశు, సత్యనారాయణ,డా. వందన, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాకు చేరుకుంటున్న పాఠ్యపుస్తకాలు



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

రాబోయే విద్యా సంవత్సరం 2025-26కు గాను జనగామ జిల్లా కు రావాల్సిన పాఠ్యపుస్తకాలు గురువారం నుండి చేరుకుంటున్నాయని డీఈఓ ఎం.రమేష్ తెలిపారు. మన జిల్లాకు రాబోవు విద్యా సంవత్సరం కోసం 2,78,310 పాఠ్యపుస్తకాలు అవసరం ఉంటాయని, రాష్ట్రగోదాం నుండి గురువారం జిల్లా కేంద్రానికి కొన్ని చేరాయని, ఈ నెల చివరి వరకు అన్ని చేరుకుంటాయని పూర్తిస్థాయిలో రాగానే పంపిణీ చేస్తామన్నారు.ఈకార్యక్రమంలో పాఠ్య పుస్తకాల మేనేజర్ ఎం.సంపత్, ఎంఈఓ శంకర్ రెడ్డి పాల్గొన్నారు.

అగ్నివీర్ దరఖాస్తు గడువు పొడిగింపు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

అగ్నివీర్ ఆన్లైన్ కామన్ ఎంట్రన్స్ పరీక్ష దరఖాస్తు గడువు పొడిగించినట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి పి.సాహితి గురువారం తెలిపారు. భారత సైన్యంలో అన్ని కేటగిరీలలో జూనియర్ కమిషన్ ఆఫీసర్లు, ఇతర హోదాల నియామకం కోసం వెలువరించిన ఆన్లైన్ కామన్ ఎంట్రెన్స్ పరీక్షకు దరఖాస్తు గడువు మార్చి 12 నుండి ఏప్రిల్ 25 వరకు పెంచినందున అర్హత ఆసక్తిగల నిరుద్యోగ యువకులు తమ విద్యార్హత సర్టిఫికెట్లతో ఆన్‌లైన్‌లో **www.joinindian-army.nic.in** లో నమోదు చేసుకుని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

పాలకుర్తి తహసిల్దార్‌గా నాగేశ్వరచారి



నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి తహసిల్దార్ గా ఎం నాగేశ్వర చారి గురువారం బాధ్యతలు స్వీకరించారు. పాలకుర్తి తహసీల్దార్‌గా పనిచేసిన పొట్టబత్తుల శ్రీనివాస్ జనగామ ఆర్‌డిఓ కార్యాలయానికి బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. పాలకుర్తి తహసిల్దార్‌గా తరిగొప్పుల తహసిల్దార్‌ను నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేయడంతో నాగేశ్వర చారి మండల కేంద్రంలో గల శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి తహసిల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నాగేశ్వర చారి మాట్లాడుతూ ప్రజలసమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజలు సహకరించాలన్నారు. తహసీల్దారుగా నాగేశ్వరచారి బాధ్యతలు స్వీకరించడంతో డిప్యూటీ తహసిల్దార్ వేణుగోపాల్ రెడ్డి, ఆర్ఐ రాకేష్‌లతోపాటు రెవెన్యూ కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

నేడు కలెక్టరేట్‌లో జ్యోతిభాపూలే జయంతి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 11న శ్రీ మహాత్మా జ్యోతిభా పూలే 199వ జయంతి పురస్కరించుకుని ఉదయం 10 గంటలకు కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశం హాల్లో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు బీసీ సంక్షేమ అధికారి రవీందర్ గురువారం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఉత్సవ వేడుకలకు హాజరు కానున్నారని అధికారులు, ప్రజాప్రతినిధులు, వి విధ సంఘాల నాయకులు సకాలంలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి కోరారు.

నేడు 'అంబేద్కర్ అందరివాడు' బహుజన కవి సమ్మేళనం

నవతెలంగాణ-జనగామ

మహాత్మా జ్యోతిరావు పూలే, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్, భారత మాజీ ఉప ప్రధాని, సమతావాది డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ మహనీయుల జయంతి ఉత్సవాల సందర్భంగా నేడు శుక్రవారం జనగామ జిల్లా కేంద్రంలో 'అంబేద్కర్ అందరివాడు' అనే శీర్షికతో బహుజన కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు దళిత రత్న, అంబేద్కర్ సేవా పురస్కార గ్రహీత, తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం,జనగామ జిల్లా అధ్యక్షుడు కన్నారపు శివశంకర్ గురువారం జనగామలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని స్కాలర్స్ పాఠశాలలో శుక్రవారం సాయంత్రం 6 గంటలకు తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం, జనగామ జిల్లా కమిటీ, సాదిక్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు.

జనగామ రచయితల సంఘం, కవులు,కళాకారుల.ఐక్య వేదిక, కవి హదయం సాహిత్య వేదిక, శ్రీశ్రీ కళావేదిక సమన్వయం జరిగే కవి సమ్మేళనంలో 30 మందికి పైగా కవులు,కవయిత్రులు పాల్గొంటారని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శివశంకర్ కోరారు.

రైతును రాజు చేయడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం

ఏఎంసీ చైర్మన్ శివరాజ్ యాదవ్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జనగామ మండలం పెంబర్తి, పెద్దపహాడ్, వెంకిర్యాల, అడివికేశ్వాపూర్, ఎర్ర గొల్ల పహాడ్ గ్రామాలలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ బనుకశివరాజ్ యాదవ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనగామ, చీటాకోడూర్ పిఏసి ఎస్ చైర్మన్లు మహేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మెరుగు బాలరా జుగౌడ్, ఏఎంసీ డైరెక్టర్లు కొండల్ రెడ్డి, నామాల శ్రీనివాస్, బానోత్ బన్సీ నాయక్, పిఏసిఎస్ డైరెక్టర్లు వంగల మల్లారెడ్డి, పరిశరాములు పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మాజీ విద్యాశాఖ అధికారి వాసుదేవ రావు

నవతెలంగాణ-పాలకుర్తి

బాటసారులకు వేసవి దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాజీ విద్యాశాఖ అధికారి సిద్ధం వాసుదేవ రావు సూచించారు. గురువారం మండలంలోని దర్దేపల్లి లో సిద్ధం కృష్ణదేవ సహకారంతో శ్రీ చత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని తాజా మాజీ సర్పంచ్ ఇమ్మడి ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు భూముల దండయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వాసుదేవరావు మాట్లాడుతూ చలివేంద్రం ఏర్పాటుకు దాతల సహకారం అభినందనీయం అన్నారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఛత్రపతి శివాజీ యువసేన సభ్యులు ముందుకు రావడం ఆదర్శమన్నారు. చలివేంద్రాన్ని నిరంతరం నిర్వహించేందుకు ప్రత్యేక దష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గిరగాని సమ్మయ్య గౌడ్, కోదండ రామయ్య, శివాజీ యువసేన అధ్యక్షులు రేగుల నరేష్ కుమార్, కార్యదర్శి వేల్పుల వేణు, సాయిరాం, వెంకటేష్ పాల్గొన్నారు.

వాహనాలను తీసుకువెళ్లాలి : వరంగల్ సీపీ

నవతెలంగాణ-నయీంనగర్

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ ఘటనల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను యజమానులకు అప్పగించడానికి నిర్ణయించినట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. పలు కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను హనుమకొండ భీమారం, సిఆర్ పి ఎఫ్ కేంద్రంలో భద్రపర్చారు. తగిన ఆధారాలతో వచ్చిన యజమానులకు వాహ నాలను తిరిగి అంద జేయనున్నారు. వివరాలకు 8712685143, 8712685158, 8712584557 సంప్రదించాలని పోలీస్ కమిషనర్ తెలిపారు.

పోషకాహార లోపాన్ని నివారించడమే లక్ష్యం

సీడీపీవో కమల

నవతెలంగాణ-నెల్లికుదురు

గ్రామీణ పోషకాహార లోపాన్ని నివరించడమే లక్ష్యంగా అంగన్వాడి సెంటర్ల ద్వారా అందించే పోషక ఆహారంతో ఆరోగ్యవంతమైన జీవితాన్ని ఇస్తుందని సిడిపిఓ కమల, ఏసిడిపిఓలు, విజయలక్ష్మి, ఇందిరా ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగమణి, విజయ అన్నారు. గురువారం మండలంలోని నెల్లికుదురు సెక్టర్‌లోని మునిగలవీడు గ్రామంలో ఎర్రబెల్లి గూడెం సెక్టర్‌లలో పోషణ పక్షంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని నెల్లికుదురు సెక్టర్‌లోని



మునిగల వీడు గ్రామంలో నిర్వహించామని, ఎర్రబెల్లి కూడా సెక్టార్‌లోని ఎర్రబెల్లి గూడెం గ్రామంలో పోషక పక్వాడ కార్యక్రమంపై గర్భిణులకు, బాలింతలకు అవగాహన కార్యక్రమం నిర్వహించినట్టు తెలిపారు. గ్రామాలలో బాలబాలికలకు గర్భవతులకు బాలింతలకు పోషకాహార పేదవారి పిల్లలకు పేద మహిళలకు అంగన్వాడీల ద్వారా పోషకాహారం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు అలివేలు, సుభోధర, స్వరూప, వెంకటమ్మ బి వీరలక్ష్మి బి వెంకటమ్మ ఎస్కే జమ్మాల్ బి మహతి సరోజినీ ఆయాలు సుగుణ లక్ష్మీ దనమ్మ పాల్గొన్నారు.

గూడూరు : మండలంలోని సీతానగరం గ్రామంలోనిఅంగన్వాడీ కేంద్రంలో గురువారం పోషక అభియాన్ కార్యక్రమంలో భాగంగా పోషక పక్షం కార్యక్రమం నిర్వహించారు,ఈ కార్యక్రమంలో భాగంగా అంగడి కేంద్రం పరిధిలోని బాలింతలు, పిల్లలు, గర్భిణులు, కౌమార దశలో ఉన్న ఆడ పిల్లలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పిల్లలకు పోషకాహారం తల్లిపాల ప్రాముఖ్యత తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన పెంపొందించారు. ఈ కార్యక్రమంలో గూడూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి నీలోఫర్ ఆజ్మీ, సూపర్వైజర్ శ్యామల, అంగన్‌వాడీ కేంద్రం టీచర్, వైద్య సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పులి దేవేందర్ పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్ : వేసవికాలం నేపథ్యంలో చిన్నారుల సౌకర్యార్థం కేసముద్రం మున్సిపల్ కేంద్రం, పాత బజారులోని అంగన్‌వాడీ కేంద్రానికి చెందిన పలువురు చిన్నారుల తల్లిదండ్రులు రూ.5 వేల విలువైన కూలర్‌ను విరాళంగా అందజేసి తమ దాతత్వాన్ని చాటుకున్నారు. పోషణ్ పక్వాడ్ వారోత్సవాల్లో గురువారం అంగన్వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు రక్తహీనత, హ్యాండ్ వాష్, పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అంగన్ వాడీ కేంద్రానికి కూలర్ బహుకరించిన చిన్నారుల తల్లిదండ్రులకు అంగన్వాడీ టీచర్ ఈ.రాజమణి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయ, అంగన్ వాడీ టీచర్ ఈ. రాజమణి, నాగసబోయిన సునితావెంకటేశ్వర్లు, ముత్యాల నాగమణి, ముల్క చంద్రకళ,వెలుగు సీపీ దొడ్డ అనసూర్య, వద్ది సౌమ్య, వద్ది ఉదయ, మహమ్మద్ నగ్మా, మహ్మద్ జహీరా,బి.శిరీష, ఆశా సుజాత, ఆయా అరుణ పాల్గొన్నారు.

పార్టీకతీతంగా సంక్షేమ పథకాలు అందజేయాలి

-మండలంలో పలు అభివద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు

నవతెలంగాణ-గార్ల

ప్రజాపాలన ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా అర్హులైన లబ్దిదారులకు సంక్షేమ పథకాలు అందజేయాలనే ప్రభుత్వ లక్ష్యాన్ని అధికారులు నెరవేర్చడానికి కృషి చేయాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. మండలంలోని బీఆర్ఎస్ తండాలో 15ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి, అంబేద్కర్ నగర్‌లో, ముల్కనూరులో ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులతో నిర్మించనున్న సైడ్ డ్రెయినేజీల నిర్మాణాలకు గురువారం అధికారులతో కలిసి శంకు స్థాపనలు చేశారు. స్థానిక పిఎసిఎస్ కార్యాలయంలో 97 మంది లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను



పంపిణీ చేశారు. అనంత ఫిల్టర్ బెడ్ వద్ద పిఎసిఎస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే కనకయ్య మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడ లేని విధంగా తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ సన్న బియ్యం అందిస్తున్న ప్రభుత్వం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మాత్రమే అన్నారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను దశల వారీగా అమలు చేస్తామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యాన్ని తాము అందిస్తున్నట్లుగా కేంద్ర ప్రభుత్వం చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, తహసిల్దార్ కృష్ణవేణి, గార్ల, బయ్యారం సీఐ బి.రవికుమార్, డిపివో హరిప్రసాద్,ఎంపీడీవో మంగమ్మ, ఏఓ రామారావు, డిటి సంజీవ్,హౌసింగ్ పిడి రాజయ్య,సిఈవో వెంకటేశ్వర్లు,మాజీ జడ్పీటీసి ఝాన్సీ లక్ష్మీబాయి,మాజీ ఎంపిపి లు మాళోత్ వెంకట్ లాల్, భట్టు నాగరాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రెగ్యులర్ తహసిల్దార్‌ను నియమించాలని అఖిలపక్షం వినతి

ఏజెన్సీ మండలమైన గార్లకు రెగ్యూలర్ తహసిల్దార్ లేక పరిపాలన వ్యవహారాలు కుంటుబడుతున్నాయని, తక్షణమే రెగ్యులర్ తహసిల్దార్‌ను నియమించేందుకు కృషి చేయాలని అఖిలపక్షం నాయకులు మండల పర్యటనకు వచ్చిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా అఖిలపక్షం నాయకులు మాట్లాడారు. ఇన్‌చార్జిగా వచ్చిన తహసిల్దార్‌లు ఏజెన్సీలో ఉన్న ప్రత్యేక చట్టాలపై అవగాహన లేక ఏజెన్సీ మండలంలో సరిగ్గా విధులను నిర్వహించ లేకపోతున్నారని, దీంతో ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో గంగావత్ లక్ష్మణ్ నాయక్, జి.సక్రు, కట్టెబోయిన శ్రీనివాస్,వి.పి.వెంకటేశ్వర్లు,ఎస్ నాగరాజు,జె విశ్వ, జి.మురళీ తారక్, మానియా తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ యువ వికాసం దరఖాస్తుదారులు

14లోగా దరఖాస్తులు అందజేయాలి

నవతెలంగాణ-గార్ల

రాజీవ్ యువ వికాసం రుణాలకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు ఆన్‌లైన్ చేసిన ఆన్ లైన్ పత్రాలు, సంబంధిత ధ్రువీకరణ పత్రాలను ఈ నెల 14వ తేదీ సా



యంత్రం 5గంటలలోగా స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అందజేయాలని జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడి కె.శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక ఎంపిడివో కార్యాలయంలో గురువారం నిర్వహించిన రాజీవ్ యువ వికాసం ధరఖాస్తుల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో ఎస్సీ,ఎస్టీ,బి.సి,ఇబిసిలు కలిపి మొత్తం 2001 మంది దరఖాస్తులు చేసుకోగా కేవలం 762 మంది దరఖాస్తులు మాత్రమే ఎంపిడివో కార్యాలయంలో అందజేసారని, ఆన్‌లైన్ చేసిన ప్రతి లబ్ధిదారుడు సంబంధిత కార్యాలయంలో తప్పకుండా అందజేయాలని స్పష్టం చేశారు. ఒక యూనిట్‌కు బదులు మరోక యూనిట్ ఆప్షన్‌కు పొరపాటున దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు ఆన్‌లైన్ చేసిన పత్రంతో జిల్లా కార్యాలయంలో 14వ తేదీ లోపల సంప్రదిస్తే డిలీట్ చేయడం జరుగుతుందని, వెంటనే మరలా కావాల్సిన యూనిట్‌కు దరఖాస్తు చేసుకొనే అవకాశం ఉందని చెప్పారు.15 నుండి మే 20వ తేదీ వరకు కులాల వారిగా దరఖాస్తులను విభజించి మండల స్థాయి కమిటీల ఎంపిక ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని, జిల్లా స్థాయిలో మే 21 నుండి 31 వరకు ఎంపిక ప్రక్రియ పూర్తి చేసి జూన్ 2 నుండి 9వరకు లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేస్తామని తెలిపారు.ఈ సమావేశంలో డిపివో జె. హరిప్రసాద్, ఎంపిడివో మంగమ్మ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

బెస్ట్ అవైలబుల్ స్కీమ్‌ను రద్దు చేసేందుకు కాంగ్రెస్ కుట్ర

నవతెలంగాణ-మహబూబాబాద్

దళిత,గిరిజన పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన మెస్ చార్జీలను తక్షణం చెల్లించాలని తెలంగాణ గిరిజన సంఘంజిల్లా అధ్యక్ష,కార్యదర్శి బానోత్ వెంకన్ననాయక్, భూక్యా హరినాయక్ డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా బెస్ట్ అవైలబుల్ పథకం ప్రవేట్ స్కూల్‌లకు బకాయి పడ్డ నిధులను తక్షణం విడుదల చేయాలని, లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. కార్పొరేట్ పాఠశాలల్లో రాష్ట్ర ప్రభుత్వం గత 25ఏండ్లుగా బెస్ట్ అవైలబుల్ స్కీం పేరుతో జిల్లాల్లో ఎంపిక చేసిన కార్పొరేట్ పాఠశాలల్లో ఉచితంగా చదివించే పథకమని, దీనివల్ల వేలాదిమంది ఎస్సీ, ఎస్టీ పిల్లలు అభ్యసించి, ఉద్యోగాలు పొందారని తెలిపారు.

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మహబూబాబాద్

ఈ నెల 25,26,27 తేదీల్లో ఖమ్మం నగరంలో జరిగే ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ పట్టణ కార్యదర్శి గుండ్ల రాకేష్ అన్నారు.ఈ సందర్భంగా గురు వారం మహబూబాబాద్ పట్టణంలోని జేఎన్టీయూ కళాశాలలో మహాసభల పోస్టర్‌ను



ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ పట్టణ కార్యదర్శి గుండ్ల రాకేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 10లక్షల సభ్యత్వంతో అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ మహబుబాబాద్ పట్టణ నాయకులు మహేష్, వినోద్, ప్రమోద్, ప్రకాశ్, పంకాజ్, మహేష్ పాల్గొన్నారు.

బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీకి కేంద్రం మొండిచేయి

తక్షణమే ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలి

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జి నాగయ్య

నవతెలంగాణ-మహబూబాబాద్

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీనీ ఏర్పాటు విషయంలో తెలంగాణ రాష్ట్రానికి మొండిచేయి చూపుతోందని, బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ వెంటనే ఏర్పాటు చేయాలని, మోడీ విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటాన్ని నిర్వహిస్తామని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి నాగయ్య వెల్లడించారు. గురువారం సీపీఐ(ఎం) కార్యాలయంలో పాపారావు అధ్యక్షతన జరిగిన జిల్లాస్థాయి విస్తృత సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం బుధవారం హోం శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విభజన హామీల పరిష్కారానికి రాష్ట్ర అధికారులతో భేటీ



సందర్భంగా అనేక అంశాలను చర్చించిందని, కానీ బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీనీ మాత్రం వదిలేసిందని ఆయన విమర్శించారు. ఉద్దేశపూర్వకంగానే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేట్ సంస్థలకు దారాదత్తం చేయడం కోసం కుట్రలు పన్నుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి వ్యతిరేకంగా పార్టీ రాబోయే కాలంలో పోరాటాలకు సన్నద్ధమవుతుందని ఆయన వెల్లడించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పేదల వ్యతిరేక ప్రభుత్వంగా ఉందని ఇటీవల కాలంలో గ్యాస్ సిలిండర్ ధరను పెంచి ప్రజలపై భారం వేసిందని, అంతర్జాతీయ విపనిలు క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గుతుంటే భారతదేశంలో మాత్రం పెట్రోల్ డీజిల్ ధరలను కేంద్ర ప్రభుత్వం పెంచేస్తుందని విమర్శించారు.రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం అయిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరుగారెంటీలతో పాటు ఏడవ గ్యారెంటీగా ప్రజాస్వామ్య పునరుద్ధరణ తెలిపి దానిని లేకుండా చేస్తుందని ఇది తగదని హెచ్చరించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు ఈ సమా వేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, జిల్లా నాయకులు గుణగంటి రాజన్న, ఆకుల రాజు, అల్వాల వీరయ్య, మండ రాజన్న, సమ్మెట రాజమౌళి, బానోత్ సీతారాం, దుడ్డేల రామ్మూర్తి, సత్యావతి, గాడిపల్లి ప్రమీల, గుణగంటి మోహన్, తదితరులు పాల్గొన్నారు.

పేదల కడుపు నింపేందుకే సన్న బియ్యం పంపిణీ

ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

లబ్ధిదారుడి ఇంట్లో భోజనం చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-బయ్యారం

పేదవాడి కడుపు నింపేందుకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేపట్టిందని ఇల్లందు ఎమ్మెల్యే పురం కనకయ్య అన్నారు. గురువారం మండలంలోని రామ చంద్ర పురం గ్రామపంచాయతీ కొత్తతండా గ్రామంలో రేషన్‌కార్డు లబ్దిదారుడు గూగుల్ శ్రీను, లలిత ఇంట్లో ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఆర్డీవో కృష్ణవేణి, సొసైటీ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డితో కలిసి ప్రభుత్వం ఉచితంగా అందించిన సన్నబియ్యం భోజనాన్ని ఆరగించారు. ఆ గ్రామంలోని భూ సమస్యలను పరిష్కరించాలని ఆర్డీవోకు, తహసిల్దార్‌కు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం గ్రామ నాయకుడు ఇస్లావత్ బిచ్చ కుమారుడు ఇస్లావత్ మంగీలాల్ గత కొన్ని రోజుల క్రితం ఆత్మహత్య చేసుకోగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వారి ఇంటికి వెళ్లి వారి చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా ఇరవై లక్షల



రెండు వేల మూడు వందల ఇరవై రూపాయలు విలువ గల 20 కల్యాణ లక్ష్మి చెక్కులను, ఇరవై ఆరు లక్షల ఇరవై రెండు వేల ఐదు వందలు రూపాయలు విలువగల 82సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి పేదవాడికి అండగా ఆసరాగా నిలుస్తుందని, ప్రతి ఇంటి ఆడబిడ్డను తమ ఆడబిడ్డగా రాష్ట్ర ప్రభుత్వం భావించి కళ్యాణలక్ష్మి చెక్కుల, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందించినట్టు తెలిపారు. మూడు రోజుల క్రితం నామాలపాడులో హరిప్రియ ఆమె రాజకీయ మనుగడ కోసం తన పై కాంగ్రెస్ ప్రభుత్వం పై తప్పుడు ఆరోపణ చేస్తుందని, గత ప్రభుత్వంలో నామాలపాడులో ఆమె ఒక్క ఇల్లు కూడా ఇచ్చిన దాఖలాలు లేవని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మంచి ఉద్దేశంతో నామాలపాడు గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా సెలెక్ట్ చేసి అక్కడున్న నిరుపేదలందరికీ ఇండ్లు ఇవ్వాలనే లక్ష్యంతో ముందుకు పోతుందని,నామలపాడులో కొంత సాంకేతిక లోపంతో చిన్న చిన్న పొరపాట్లు జరిగిన మాట వాస్తవమేనని తెలిపారు. అవి కూడా అతి త్వరలో అధికారులు పరిష్కరిస్తారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న బియ్యాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం పై భారం పడుతున్నా పేద, సామాన్య ప్రజలు కడుపునిండా తినేందుకు సన్న బియ్యం పంపిణీ చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంబాల ముసలయ్య, సొసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్‌రెడ్డి, వేల్పుల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి తమ్మిశెట్టి వెంకటపతి, ఇల్లందు యువజన అధ్యక్షులు చెరుకుపల్లి నరేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

అర్హులందరికీ సన్నబియ్యం పంపిణీ చేయాలి

రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుదారులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

వేసవి నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచన

జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

నవతెలంగాణ-నెల్లికుదురు

రేషన్‌కార్డు కలిగిన అర్హులైన ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పంపిణీ చేయాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. గురువారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పోతో కలిసి రేషన్ డీలర్లు, స్థానిక పీహెచ్‌సి రైతు



కొనుగోలు కేంద్రాలు ఐకెపి పిఎసిఎస్‌లను ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నెల్లికుదురు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరు గుతున్న రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుదారుల ఆన్లైన్ నమోదు ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. దరఖాస్తుదారులకు కావాల్సిన అన్ని ఏర్పా ట్లను సేవా కేంద్రంలో ఏర్పాటు చేయాలని సూచించారు. దరఖాస్తుదారులకు ఈ పథకంలో వర్తించే అన్ని వివరాలు తెలియజేయాలని చెప్పారు. మండల కేంద్రంలోని రేషన్ దుకాణం నెంబర్1, మద్ది బుజ్జమ్మ షాపును తనిఖీ చేసి డీలర్ మద్ది బుజ్జమ్మతో మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అర్హులైన రేషన్ కార్డు దారులందరికి అందించాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ప్రస్తుత ఎండాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబల కుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్స్ పరిధిలలో ముందస్తు వైద్య క్యాంపులు నిర్వ హించాలని, తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల అధికారి ప్రేమ్ కుమార్, తాసిల్దార్ కోడి చింతల రాజు, సంబంధిత అధికారులు ఉన్నారు.

పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలి

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రోడ్డుపై గ్యాస్ సిలిండర్లతో నిరసన

నవతెలంగాణ-మహబూబాబాద్

పెంచిన పెట్రోల్ గ్యాస్ డీజిల్ ధర తగ్గించాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గురువారం రోడ్డుపై గ్యాస్ సిలిండర్తో నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. సందర్భంగా మహబూబాబాద్ పట్టణంలో పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ బీజేపీ కేంద్రంలో అధికారం చేపట్టినప్పటి నుండి ఇప్పటి వరకు 9సార్లు పెట్రోలియం గ్యాస్ ఉత్పత్తుల ధరలు పెంచి ప్రజలపై భారాల మోపిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా పెట్రోలియం ఉత్పత్తుల ధరలు సగానికి సగం తగ్గిపోయినప్పటికీ మనదేశంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం పెట్రోలియం ఉత్పత్తుల ధరల పెంచడం దుర్మార్గమైన చర్యని విమర్శించారు.కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం గ్యాస్ సిలిండర్లు ప్రజలకు ఉచితంగా ఇస్తామనీ ఒక ప్రక్క చెబుతూనే కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలు పెంచి పేదలు మధ్యతరగతి ప్రజలపై భారాలు



మోపుతున్నారు అని అన్నారు.తక్షణమే పెంచిన పెట్రోలియం ఉత్పత్తులు ధరలు తగ్గించాలని డిమాండ్ చేసారు, లేనియెడల ప్రజాగ్రహానికి ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం గురి కాక తప్పదని, ప్రజల తరపున సిపిఎం పోరాడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు, అలవాలా వీరయ్య, పాపారావు, సమ్మెట రాజమౌళి, దూడ్డెలా రామ్మూర్తి.కుంట ఉపేందర్, వన్ టౌన్ ఏరియా కార్యదర్శి రావుల రాజు, పట్టణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్ : పెంచిన గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలను వెంటనే తగ్గించాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గురువారం మండలంలోని ఇంటికన్నె గ్రామంలో ఆ పార్టీ గ్రామ కార్యదర్శి ముద్రకోళ్ల శ్రీను ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 11ఏళ్ల పాలనలో ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ నిత్యవసర వస్తువులపై ధరలు పెంచుతూ పేద నిరుపేద మధ్యతరగతి ఇబ్బందులకు గురి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం స్పందించి పెంచిన వంట గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు పుట్ట ముత్తయ్య, కదిరే రాజు, సోమరపు ఎల్లయ్య, వెంకటరమణ, సావిత్రమ్మ, సమ్మక్క, మమత, రమ, చిర్ర మల్లయ్య, బెజ్జం వినేష్ పాల్గొన్నారు.

బయ్యారం : దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం పెంచిన వంటగ్యాస్ సిలిండర్, డీజిల్ ధరలను తగ్గించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్(ప్రజాపంథ) మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని గాంధీ సెంటర్‌లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి బిల్లకంటి సూర్యం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు జక్కుల యాకయ్య, టౌన్ నాయకులు గుర్రం పూర్ణ, భక్తుల ధనంజయ, జల్లి వెంకన్న, గండు గుట్టయ్య, నాగయ్య, నరసింహారావు, భక్తుల కష్ణ, రాముడు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

పోస్టర్ ఆవిష్కరించిన మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-గూడూరు

ఈ నెల 27న వరంగల్ నిర్వహించబోవు బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని మాజీ మంత్రి సత్యవతిరాథోడ్, మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ పిలుపునిచ్చారు గురువారం గూడూరు మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో రజతోత్సవ సభకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. సమావేశంలో మాజీ



జెడ్పీ కష్షన్ నెంబర్ ఎండీ కాసిం, మండల పార్టీ అధ్యక్షులు వేం వెంకటకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ బానోత్ సుజాత మోతీలాల్‌నాయక్, మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్, స్థానిక సీనియర్ నాయకులు వాంకుడోత్ కటార్‌సింగ్, జలగం సంపత్‌రావు, బోడ కిషన్, నరసింహ నాయక్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

మాజీ వైస్ ఎంపీపీకి ఎమ్మెల్యే పరామర్శ

గూడురు మాజీ వైస్ ఎంపీపీ అరె వీరన్న తల్లి మల్లికాంబ అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. దహణ సంస్కారాల్లో పాల్గొన్నారు.

స్కావేంజర్ల వేతనాలు విడుదల చేయాలి

జిల్లా విద్యాశాఖాధికారికి వినతి

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రభుత్వ పాఠశాలాల స్వీపర్స్, స్కావేంజర్స్ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని, పండుగల సమయంలో పస్తులు ఉన్న పట్టించుకోని ప్రభుత్వం తక్షణమే పెండింగ్‌లో వేతనాలు విడుదల చేయాలని స్కావేంజర్ల సంఘం మహబుబాబాద్ జిల్లా అధ్యక్షుడు ఇసంపెల్లి సైదులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ పాఠశాలల స్కావెంజర్ల సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు ఇసంపెల్లి సైదులులి గురువారం మానుకోటలో డీఈవో



కార్యాలయంలో వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో గదులను, టాయిలెట్స్ శుభ్రం చేస్తూ అప్పులు చేసి కుటుంబాన్ని పోషించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, కానీ ప్రభుత్వం తను పట్టించుకోకపోవడం దారుణమన్నారు. తమను నియమించేటప్పుడు నెల, నెలా జీతాలు వేస్తామని చెప్పి మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలల ప్రారంభమైనప్పటి నుండి ఇంత వరకు జీతాలు రాలేదని, అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా జీతాలు చెల్లిస్తామని చెప్పి నేటికి అమలు చేయడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యావసర సరుకుల ధరలను పెంచి కార్మికులపై మోయలేని భారాన్ని మోపారని వాపోయారు.విద్యార్థుల సంఖ్యను బట్టి వేతనాలు కాకుండా అందరికీ రూ.15వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లను పరిష్కరించకుంటే రాష్ట్రవ్యాప్తంగా సమ్మెకు వెళ్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పాయిలి వెంకన్న పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సీసీ రోడ్డు వేయాలి

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌కు వినతి

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూర్ మండల కేంద్రంలోని ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వెళ్లే దారిలో సీసీ రోడ్డు నిర్మించాలనిఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా నాయకులు ఎండీ అమీర్, తోరూర్ మండల అధ్యక్షుడు కళ్యాణి ఆకాష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ తొర్రూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్‌కు వినతి పత్రం అందజేశారు. అనం



తరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వెళ్లే విద్యార్థులు సీసీ రోడ్ల లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొత్తం చెత్త పేరుకుపోయి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, డిగ్రీ కళాశాలకు వెళ్లే దారిలో చెట్లు పెరిగి బుర్దమయంగా ఉండడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వెళ్లే దారిలో సిసి రోడ్ల నిర్మాణాన్ని చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ తొర్రూర్ మండల ఉపాధ్యక్షుడు మహేష్, మండల నాయకులు ప్రవీణ్, యాకన్న, వినోద్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ సీనియర్ నాయకుడికి నివాళులు అర్పించిన పెద్ది

నవతెలంగాణ-కొత్తగూడ

మండలంలోని పొగల్లపల్లి గ్రామ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తొట్టి సత్యం అనారోగ్యంతో మృతి చెందగా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి వారి భౌతిక ఖాయాన్ని సందర్శించి పూల మాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు అనంతరం మాట్లడుతూ తొట్టి సత్యం తెలంగాణ ఉద్యమకారుడుగా రాష్ట్ర సాధనలో, పార్టీ




కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారని, ఆయన మృతి పార్టీకి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొమ్మనబోయిన వేణు, మల్లయ్య మాజీ సర్పంచ్, భానోత్ వీరన్న, అజ్మీర రవి, మాజీ పడాల నాగేశ్వరరావు, ఎంపిటిసిలు బంగారు నారాయణ, ననుబోతుల స్వప్న లింగన్నయాదవ్, దానం నారాయణ, గుల్లపల్లి శీను, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

14లోగా దరఖాస్తులను అందజేయాలి

ఎంపీడీవో వేణుమాధవ్

నవతెలంగాణ-పెద్దవంగర

నిరుద్యోగుల ఉపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తులను ఈనెల 14వరకు కార్యాలయంలో అందజేయాలని ఎంపీడీవో వేణు మాధవ్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ సంక్షేమ కార్పొరేషన్ ద్వారా ఈ పథకం అమలు చేయడం జరుగుతుందన్నారు. ఆయా వర్గాల జనాభా ప్రాతిపదికన మండలానికి యూనిట్లు కేటాయిస్తారని తెలిపారు.ఈ



పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 14వ తేదీ వరకు గడువు ఉందని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని, హార్డు కాపీలను మండల ఎంపీడీవో కార్యాలయంలో అందజేయాలని కోరారు. కాగా ఇప్పటివరకు ఎస్సీ 354, ఎస్టీ 215, బీసీ 690, మైనార్టీ 31, ఈబీసీ 7 మొత్తం 1297 మంది దరఖాస్తు చేసుకున్నారు. కానీ వీరిలో 43 శాతం మంది మాత్రమే హార్డ్ కాపీలను ఎంపీడీవో కార్యాలయంలో అందజేశారని, మిగిలిన వారు సకాలంలో అందజేయాలని కోరారు.


బాకి బైరిరెడ్డికి రైతు సంక్షేమం కోసం కార్యకర్త

బిరుదు రావడం హర్షణీయం

గ్రీన్ స్వచ్ఛంద సేవ వ్యవస్థాపకులు వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-బయ్యారం

రైతు సంక్షేమం కోసం కార్యకర్త' అనే బిరుదు బాకి బైరిరెడ్డికి రావడం హర్షణీయమని మండల కేంద్రానికి చెందిన గ్రీన్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవ



స్థాపకులు దేశాయి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ..ఫెడరల్ రీసెర్చ్, రికగ్నిషన్ కౌన్సిల్ నిర్వహించిన గ్లోబల్ ఎక్సలెన్స్ అవార్డ్స్-2025లో బాకి బైరిరెడ్డి ప్రతిష్టాత్మకమైన 'గ్రేట్ యాక్టివిస్ట్ ఫర్ ఫార్మర్స్ వెల్ఫేర్' అనే బిరుదుతో సత్కరించబడ్డారని తెలిపారు.ఈ వేడుక ఏప్రిల్ 5, 2025న హైదరాబాద్‌లోని గచ్చిబౌలి గ్నరీలోని లే మెరిడియన్ హోటల్‌లో జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే టి. హరీష్‌రావు ముఖ్య అతిథిగా విచ్చేసి బాకి బైరిరెడ్డికి అవార్డును అందజేశారని తెలిపారు. విభిన్న పరిశ్రమలు, గ్రామీణాభివృద్ధి వ్యూహకర్త బాకి బైరిరెడ్డి రైతు సంక్షేమం కోసం గొప్ప కార్యకర్త అనే బిరుదుతో సత్కరించబడ్డారని కొనియాడారు. బైరిసన్స్ ఆగ్రో ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా ఆయన వ్యవసాయ, వ్యాపార రంగాన్ని బలోపేతం చేశారని, రైతులకు సరసమైన ధరలు, మధ్యవర్తులు లేకుండా మార్కెట్ ప్రాప్యత లభించేలా చేశారని అన్నారు. ఆయన బైరిసన్స్ ఎస్.హెచ్.జి స్టోర్‌లు విజయవంతమైన వ్యాపార సంస్థలుగా మారడానికి, ఆర్థిక స్వాతంత్ర్యాన్ని పెంపొందించడానికి సహాయం చేయడం ద్వారా వారికి అధికారం ఇస్తుందని, గ్రీన్ స్వచ్ఛంద సేవా సంస్థ రైతు తరపున ధన్యవాదాలు తెలిపారు.

భూపాలపల్లి రెస్క్యూ టీంకు అభినందనలు



నవతెలంగాణ -కోల్‌బెల్ట్

భూపాలపల్లి సింగరేణి రెస్క్యూ టీంకు అందించిన సేవలకు ప్రత్యేక అభినందనలు అని కేటీపీపీ చీఫ్ ఇంజనీర్ ప్రకాష్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో ఆయన వారిని అభినందించి మాట్లాడారు. గత సోమవారం రాత్రి కేటీపీపీలో పరిసర ప్రాంతాలలో అకస్మాత్తుగా గాలి దుమారంతో వచ్చిన మంటలను టీం ఫైర్ బ్రిగెట్ గుర్రం మహేంద్ర ట్యాంకర్ల సహాయంతో చాక చక్యంగా సేఫ్టీ మెజర్స్‌తో మంటలు ఆర్పారు. దీంతో కేటీపీపీ చీఫ్ ఇంజనీర్ ప్రకాష్ భూపాలపల్లి సింగరేణి జీఎంను సహాయం కోరగా జీఎం సేఫ్టీ వేణు స్పందించి భూపాలపల్లి రెస్క్యూ టీమ్ ఇంచార్జ్ జి మహేంద్ర, టీమ్ మెంబర్స్‌ని ఫైర్ ఎమర్జెన్సీని అప్రమత్తం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో అప్రమత్తమై మంటలను ఆర్పడం జరిగింది.

దివ్యాంగురాలికి ట్రై సైకిల్ బహూకరణ



నవతెలంగాణ-కాళేశ్వరం

స్థానిక జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 7వ చదువుతున్న తూనూరి సంయుక్త అనే దివ్యాంగురాలికి పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు అలువాల శ్రీధర్ తన చిన్ననాటి మిత్రుల సహకారంతో ట్రై సైకిల్‌ను అందజేశారు. మరో నాలుగు ట్రై సైకిళ్లను కూడా వివిధ పాఠశాలల్లోని దివ్యాంగులకు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బాసిరి అన్నపూర్ణ మాట్లాడుతూ దివ్యాంగుల కష్టాలను అర్థం చేసుకొని దాదాపుగా మూడు లక్షల రూపాయల విలువచేసే ఐదు ట్రైసైకిళ్లను అందజేయడం గొప్ప విషయమని కొనియాడారు. ఈ కార్య క్రమంలో సంయుక్త తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలి

పేసా కోఆర్డినేటర్ డాక్టర్ కొమురం ప్రభాకర్

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస పథకాన్ని గిరిజనులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని పెస కోఆర్డినేటర్ డాక్టర్ కొమరం ప్రభా కర్ తెలిపారు. ఐటీడీఏ కార్యాల యంలో గురువారం గిరిజన మత్స్య సహకార సంఘం అధ్యక్షులు, పీసా మొబలైజర్లతో అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ గిరిజనులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి రాజీవ్ యువ వికాస పథకం ద్వారా 60 శాతం నుండి 80 శాతం వరకుసబ్సిడీతో రూ.4 లక్షల వరకు ఆర్థిక సహాయం ప్రభుత్వం అందిస్తోందన్నారు. ఈనెల 14 వరకు అప్లికేషన్లు తీసుకోవడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం మత్స్య సంపద యోజన పథకం ద్వారా పిఎంఎంఎస్‌వై 90 శాతం సబ్సిడీతో సైకిళ్ళు, వలలు, బోట్లు, మోటార్ సైకిళ్ళు, చేపల చెరువులు, మొపెడ్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆదివాసీ, గిరిజనులు వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా గిరిజన మత్స్య సంఘం అధ్యక్షులు సిద్ధబోయిన సురేందర్‌తో పాటు ఎట్టి పాపారావు, అలం భాస్కర్, వజ్జ నరేందర్, సంజీవరావు పాల్గొన్నారు.



ధరలు పెంచడం దారుణం : జి పావని

నవతెలంగాణ-ములుగు

కేంద్ర ప్రభుత్వ గ్యాస్ సిలిండర్ ధర రూ.50 అదనంగా పెంచడం దారుణమని ములుగు మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుంటోజు పావని అన్నారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మహిళా నాయకుల ముఖ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. ఒక పక్క కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో మహిళలకు ఎన్నో పథకాలు రూపొందిస్తూ కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముందుకు పోతుంటే, కేంద్రంలో మాత్రం సామాన్యుడు బ్రతకలేని స్థాయికి కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధరను 50 రూపాయలు పెంచడం దారుణం అని, వెంటనే పెంచిన గ్యాస్ సిలిండర్ ధరను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల మహిళా కాంగ్రెస్ నాయకులు అందరూ పాల్గొన్నారు.

పావనికి మహిళా కాంగ్రెస్ నాయకుల సన్మానం

ములుగు జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ మండల మహిళా ముఖ్య నాయకుల సమావేశాన్ని గురువారం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా ములుగు మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుంటోజు పావని హాజరైంది. నూతనంగా మండల అధ్యక్షురాలిగా ఎన్నికైన సందర్భంగా ఆమెను శాలువాతో సత్కరించారు. పావని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం మండలంలోని కలుపుకొని పోయి పార్టీ బలోపే తానికి కృషి చేస్తామని తెలిపారు. ములుగు మండల మహిళా కాంగ్రెస్ నాయకులు అందరూ పాల్గొన్నారు.

మావోయిస్టులకు వ్యతిరేకంగా వెలిసిన వాల్ పోస్టర్లు

నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని మేడారం, దాని పరిసర గ్రామాల్లో కూడా గురువారం మావోయిస్టులకు వ్యతిరేకంగా వెలిసిన వాల్ పోస్టర్లు కలకలం రేపుతున్నాయి. ఈ వాల్ పోస్టర్లు ఆదివాసి యువజన సంఘం (ట్రైబల్ యూత్ అసోసియేషన్) పేరుతో వెలవడంతో స్థానికంగా కలకలం రేపుతున్నాయి. శాంతియుత జీవనం మన హక్కు అనుమానితుల సమాచారం ఇద్దాం.. పోలీస్ శాఖకు సహకరిద్దాం.. మావోయిస్టు వద్దు అభివృద్ధి ముద్దు అంటూ గురువారం వాల్ పోస్టర్లు వెలిశాయి. ఇన్నాళ్లు ప్రశాంతంగా ఉన్న తాడ్వాయి మండలంలోని వివిధ ఆదివాసి గ్రామాల్లో ఒకసారిగా మావోయిస్టులకు వ్యతిరేకంగా ఆదివాసి యువజన సంఘం పేరుతో వాల్ పోస్టర్ వేయడం స్థానికంగా ఉన్న తాడ్వాయి ఏజెన్సీ ఆదివాసి గ్రామాల ప్రజలు, వలస ఆదివాసి గ్రామ ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు.



తుడుం దెబ్బ బహిరంగ సభ జయప్రదం చేయండి : ఎమ్మార్పీఎస్

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఈ నెల 17న ఇల్లందులో తుడుం దెబ్బ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ కోసం కమిషన్ డిమాండ్‌కై నిర్వహించ తలపెట్టిన బహిరంగ సభ ను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నేత నెమలి నరసయ్య పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని పసర గ్రామంలో కొమరం భీమ్ చౌరస్తాలో తుడుం దెబ్బ మండల అధ్యక్షులు గొంది కిరణ్ ఆధ్వర్యంలో చలో ఇల్లందు ఆదివాసీ బహిరంగ సభ కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన నరసయ్య, తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి చింత కృష్ణ హాజరై మాట్లాడారు. బహిరంగ సభకు పద్మశ్రీ మందకృష్ణ హాజరవుతున్నారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి షెడ్యూలు తెగలలో కూడా వెంటనే కమిషన్ ఏర్పాటు చేసి షెడ్యూలు తెగలను ఏ బీసీడి లుగా వర్గీకరించి జనాభా నిష్పత్తి ప్రకారం 5వ షెడ్యూల్ ను అనుసరించి ఆదివాసి తెగలకు న్యాయం చేయాలన్నారు. ఆదివాసీ నాయక పోడ్ హక్కుల పోరాట సమితి, నాయకపోడ్ దెబ్బ వ్యవస్థాపక పోలిట్ బ్యూరో సభ్యులు బొల్లెం సారయ్యనాయక పోడ్, తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు వట్టం జనార్ధన్, జిల్లా కార్యదర్శి ఈక జగ్గారావు ఆదివాసి ఉద్యోగుల సంఘం సీనియర్ నాయకులు ఆన్నెబోయిన కేశవరావు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు యనగంధుల మొగిలి, పస్రా మాజీ సర్పంచ్ ముద్దబోయిన రాము, మండల నాయకులు చింత విజయ్, వెంకట్ ప్రసాద్, అంబేద్కర్ భవన్ విగ్రహ నిర్మాణ సమితి కోర్ కమిటీ సభ్యులు నక్క బుచ్చన్న, ఆదివాసీ మహిళా సంఘం జిల్లా నాయకురాలు లక్ష్మీ పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి : బీజేపీ

నవతెలంగాణ -తాడ్వాయి

గత రెండు రోజుల క్రితం అకాల వర్షానికి అతలాకుతలమైన మండలంలోని ఏజెన్సీ చిరు వ్యాపారులు, రైతుల ను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని బీజేపీ మండల అధ్యక్షులు తాళ్లపల్లి లక్ష్మణ్‌గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం మండలం కేంద్రంలో తాసిల్దార్ సురేష్‌బాబును మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు వచ్చేటటువంటి సహాయాన్ని తక్షణమే అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి భర్తపురం నరేష్, జిల్లా కౌన్సిల్ మెంబెర్ డ్యాగాలా సేలందర్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి జంగా హన్మాంతరెడ్డి, నాయకులు చెంగల సుభాష్, అలకుంట చిన్న, ఆళ్ల నవీన్, రఘు, మెడిశెట్టి పురుషోత్తం పాల్గొన్నారు.

పోషణ పక్షం విజయవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర

నవతెలంగాణ - ములుగు

పోషకాహార ప్రాముఖ్యతపై ఈనెల 22 వరకు నిర్వహించనున్న పోషణ పక్షం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర అన్నారు. గురువారం తన ఛాంబర్లో జిల్లా పోషణ పక్షం గోడ పత్రికలను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. పోషణ పక్షం-2025 కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఈ నెల 8 నుండి 22 వరకు మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రం, ప్రాజెక్ట్, జిల్లా స్థాయిలో 4రకాల ప్రతిపాదిత నేపథ్యాలపై వివిధ రకాలైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న నాలుగు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధి 640 అంగన్వాడి కేంద్రాల్లో పోశకాహర లోపమున్న వారిని గుర్తించి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు అదనపు కలెక్టర్ మహేందర్ జి, జిల్లా సంక్షేమ అధికారిణి శిరీష, డీఎంహెచ్ఓ గోపాల్‌రావు, డిపిఆర్ఓ రఫీక్, తహసీల్దార్ విజయ భాస్కర్, సూపర్ వైజర్, పోషణ్ అభియాన్ కో ఆర్డి నేటర్స్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.





తాడ్వాయి : మండలంలోని కాటాపూర్ ఎంఎం అంగన్వాడి సెంటర్లో గురువారం అంగన్వాడీ టీచర్ సరిత ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లు, వైద్య శాఖ సిబ్బంది, గ్రామస్తులతో కలిసి ఘనంగా పోషణ సంబరాలు నిర్వహించారు. అనంతరం చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. గర్భిణులకు, చిన్నపిల్లలకు రక్తహీనతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చిరుధాన్యాలు ఉండే ఆహారాన్ని తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి మంచిదని, ప్రతీ గ్రామంలో ప్రజలెవరూ పోషణ లోపం లేకుండా ఆరోగ్యవంతంగా ఉండేందుకు అందరూ సహకరించాలని అన్నారు. అనంతరం. చిరుధాన్యాలు గురించి పిల్లలకు అవగాహన కల్పించి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం నవలోక, తల్లులు, పిల్లలు గర్భిణులు, తదితరులు పాల్గొన్నారు.

యువత డ్రగ్స్ మహమ్మారిని తరిమి కొట్టాలి : ఏఎస్పీ శివం ఉపాధ్యాయ



నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

యువత మత్తుకు బానిసలు అయితే వారి భవిష్యత్తు నాశనం అవుతుందని డ్రగ్స్‌ను యువత తరిమికొట్టాలని ఏఎస్‌పి శివంఉపాధ్యాయ అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం కళాశాల ప్రిన్సిపాల్ రేణుక అధ్యక్షతన డ్రగ్స్. పోక్స్ చట్టం, సైబర్ క్రైమ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి డ్రగ్స్ అవగాహన పోస్టర్ ఆవిష్కరణ చేశారు. అనంతరం ఏఎస్పి మాట్లాడుతూ డ్రగ్స్ సరఫరా చేయడం వాటిని తీసుకోవడం ద్వారా అనేక నష్టాలు యువత విద్యార్థులు కొని తెచ్చుకున్నట్లేనని తెలిపారు. ప్రతి విద్యార్థి చదువు పై దృష్టి సారించాలని సూచించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. డ్రగ్స్ సరఫరా చేసిన విక్రయించినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సీఐ అనుముల శ్రీనివాస్, ఫారెస్ట్ రేంజ్ అధికారి అబ్దుల్ రెహమాన్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రేణుక, డాక్టర్ సుమలత, ఎస్సై తాజుద్దీన్ డిగ్రీ కళాశాల అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సిహెచ్ వెంకటయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇసుక రీచ్ కోసం గ్రామసభ నిర్వహించాలి



నవతెలంగాణ-మంగపేట

తమ ఆర్థిక పురోగతికి సహకరిస్తున్న కత్తి గూడెం ఇసుకరీచ్ నిర్వహణ కోసం అధికారులు గ్రామ సభ నిర్వహించాలని కత్తిగూడెం గ్రామానికి చెందిన గిరిజనులు గురువారం ఎంపీడీవో బద్రుకు వినతి పత్రం అందించారు. అనంతరం కత్తిగూడెం గ్రామానికి చెందిన గిరిజనులు బాడిస మోహన్‌రావు పూణేం సాంబశివరావు మాట్లాడుతూ గిరిజనులు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం గిరిజన సొసైటీలకు ఇసుక రీచ్ నిర్వహణ అప్పగిస్తుందని తెలిపారు. దీని కోసం సంబంధిత అధికారులు ఇప్పటికే గ్రామంలో గ్రామసభ నిర్వహించి సొసైటీకి ఇసుక క్వారీని అప్పజెప్పాల్సి ఉందని, నేటి వరకు అధికారులు గ్రామసభను నిర్వహించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 28-03-2025న గ్రామంలో ఇసుక క్వారీ నిర్వహణకు గ్రామసభ నిర్వహిస్తామని సర్క్యులర్ జారీ చేసిన అధికారులు అర్ధాంతరంగా గ్రామసభను వాయిదా వేసి నేటి వరకు ఎందుకు నిర్వహించడం లేదన్నారు. ఓ జిల్లా ఉన్నతాధికారి అడ్డుకుంటున్నారని గ్రామసభను నిర్వహించకుండా తమ పొట్ట కొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇసుక రీచ్ కోసం గ్రామ సభ పెట్టాలని డిమాండ్ చేశారు. గ్రామస్తులు నాగుల శిరీష, కొమరం సత్యవతి, నక్క మనోజ్ పాల్గొన్నారు.

నష్టపోయిన రైతు కుటుంబాలను ఆదుకోవాలి

ఐహెచ్ఆర్సి జిల్లా అధ్యక్షులు బి వెంకన్న



నవతెలంగాణ - ములుగు

అకాల వర్షంతో నష్టపోయిన ప్రతి రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఐహెచ్ఆర్సి జిల్లా అధ్యక్షులు బానోత్ వెంకన్న కోరారు. ములుగు జిల్లా కేంద్రంలో అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ జిల్లా కమిటీ సమావేశం గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బానోతు వెంకన్న మాట్లాడుతూ రైతులు పెట్టుబడి పెట్టి పంట చేతికి వచ్చే సమయంలో అకాల వర్షం కురవడం వల్ల ఎకరానికి రూ.40వేల వరకు నష్టపోయారని వాపోయారు. దీంతోపాటు మామిడి, మిర్చి బొప్పాయి అరటి రైతులు ఎక్కువగా నష్టపోయారని అన్నారు జిల్లా వ్యాప్తంగా 9100 ఎకరాలలో పంట నష్టం జరిగినట్లు వ్యవసాయ శాఖ అధికారులు నివేదిక ఇచ్చారన్నారు. పంటను బట్టి నష్టపరిహారం అందే విధంగా జిల్లా కలెక్టర్ చొరవ తీసుకోవాలని కోరారు ఈదురుగాలి వర్షానికి దెబ్బతిన్న రేకుల ఇండ్లకు ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం అమ్ముకోవడానికి వచ్చే రైతులకు అన్ని రకాల వసతులు కల్పించాలన్నారు. అకాల వర్షం కురిస్తే పంటను కాపాడుకోవడానికి టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, భూక్య సునీల్ ఉపాధ్యక్షులు. కంచర్ల రాజు ఆర్గనైజర్ సెక్రెటరీ సంజీవ, సహాయ కార్యదర్శి నందు కో కన్వీనర్ రుద్రబోయిన మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



కుదురుపల్లి అడవిలో మంటలు

నవతెలంగాణ-మహదేవపూర్

ఎండాకాలం వచ్చిందంటే మహదేవపూర్ అటవీ ప్రాంతంలో మంటలు లేచి చెట్లతోపాటు చిన్న చిన్న జంతువులు అగ్నికి ఆహుతవ్వడం పరిపాటిగా మారుతోంది. ఈ మధ్యకాలంలో అన్నారం క్రాస్ రోడ్ వద్ద, బీర సాగర్ అంబడపల్లి అటవీ ప్రాంతాలలో మంటలు లేచి చిన్నచిన్న పొదలు ఖాళీ బూడిద అయ్యాయి. తాజాగా కుదురుపల్లి అటవీ ప్రాంతంలో నీలగిరి ప్లాంటేషన్ వద్ద మంటలు లేవడంతో సమాచారం అందుకున్న అటవీ సిబ్బంది వచ్చి మంటలు ఆర్పే ప్రయత్నం చేస్తున్నారు.



కారోబార్ కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-మల్హర్‌రావు

చిట్యాల మండలం కైలాపూర్ గ్రామపంచాయతీలో కారోబార్‌గా విధులు నిర్వహిస్తున్న జిల్లెల్ల కుమార్ ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదం లో ఇటీవల మృతి చెందాడు. గురువారం బాధిత కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయాన్ని అందజేసి చేయూతనిచ్చారు. రాష్ట్ర గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ మేదర్ రాజేందర్, పర్సనల్ సెక్రెటరీ అజ్మీర్ భాష, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎండి కాజా, గ్రామ పంచాయతీ కారోబార్లు, పంప్ ఆపరేటర్లు, ఎలక్ట్రీషన్లు, స్వీపర్లు పాల్గొన్నారు.

పాఠశాలలను సందర్శన

నవతెలంగాణ-మహదేవపూర్

బడి బాట కార్యక్రమంలో భాగంగా కృష్ణారావుపేట, ఎనకపల్లి, రాపల్లి కోట పాఠశాలను గురువారం సూరారం హైస్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం పురుషోత్తం రెడ్డి సందర్శించారు. ఐదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులను సూరారం హైస్కూల్లో చేర్పించారని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తల్లిదండ్రులు సహకరించి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు యుగేందర్, సరిత, యస్వని, సూరారం పాఠశాల కాంప్లెక్స్ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి కొరత తీర్చిన మంత్రికి ధన్యవాదాలు : కాంగ్రెస్

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని కుదురుపల్లి శ్రీపాద ఎస్సీ కాలనీ, కొత్తగూడెం లో మంచినీటి కొరత తీవ్రంగా ఉందని కాంగ్రెస్ నాయకులు ఐటీ మంత్రి డి శ్రీధర్ బాబుకు విన్నవించారు. స్పందించిన ఆయన వెంటనే ఒక బోరు మోటార్ మంజూరు చేయగా గురువారం సాయంత్రం మాజీ జెడ్పిటిసి భర్త ప్రజా సేవకుడు గుడాల శ్రీనివాస్, కుదురుపల్లి మాజీ సర్పంచ్ కోట లక్ష్మి సమ్మయ్య బోర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచినీటి కొరత తీర్చినందుకు మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దొడ్డ అశోక్, సిద్ది శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి : పీక కిరణ్



నవతెలంగాణ-మల్హర్‌రావు

మహనీయుల జయంతోత్స వాలు విజయవంతం చేయాలని తెలంగాణ ప్రజాఫ్రంట్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ గురువారం ఒక ప్రకటనలో పిలుప నిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు బహు జన పితామహులు భారత సామాజిక ఉద్యమ సూర్యుడు, సంఘసంకర్త మహాత్మ జ్యోతిరావు పూలే, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ల జయంతోత్సవ కార్యక్రమాలను శుక్రవారం సింగరేణి ఉద్యోగుల సంఘం బాతాల రాజన్న భవన్ లో ఉదయం 11 గంటలకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమాలను అన్ని వర్గాలు ప్రజలు,నాయకులు,మేధావులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.



సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి

అదనపు కలెక్టర్ అశోక్ కుమార్

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సన్న బియ్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అన్నారు.గురువారం మండల కేంద్రమైన తాడిచర్లలో జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్ తో కలిసి ఆయన పలు రేషన్ దుకాణాల్లో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఒక్కొక్కరికి 6 కేజీల చొప్పున సన్నబియ్యం పంపిణీ చేస్తున్నారని అన్ని చౌక దుకాణాల్లో బియ్యం స్టాక్ చేరిందని లబ్ధిదారులు సన్నబియ్యం తిసుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 77శాతం పంపిణీ జరిగినట్లు తెలిపారు. సన్నబియ్యం పంపిణీ పై ప్రజల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సన్నబియ్యం అందాలని తెలిపారు. బయోమెట్రిక్ ద్వారా బియ్యం సరఫరా వివరాల నమోదు పరికరాన్ని పరిశీలించారు. ఎటువంటి ఆలస్యం చేయకుండా లబ్దిదారులకు సన్నబియ్యం పంపిణీ చేయాలని డీలర్లకు సూచించారు. అనంతరం రేషన్ కార్డు దరఖాస్తులు విచారణ పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట తహసీల్దార్ కె రవి కుమార్, ఆర్ఐ ఉన్నారు.



ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జాగటి రవితేజ

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

ఖమ్మంలో ఈనెల 25, 26, 27నజరిగే ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జాగటి రవితేజ కోరారు. గురువారం మండల కేంద్రంలో గోడపత్రికను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నుంచి ఇప్పటివరకు విద్యార్థులకు విద్యాశాఖ మంత్రి లేనట్టేనన్నారు. పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్మెంట్ రాక పేద మధ్య తరగతి కుటుంబాల విద్యార్థులు అనేక అవస్థలుపడుతున్నరన్నారు. ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేయాలన్నారు. అద్దె భవనాలతో కొనసాగుతున్న వాటికి భవనాలు నిర్మించాలన్నారు. సంక్షేమ హాస్టల్లో మెస్ బిల్లులు పెంచాలన్నారు హాస్టల్‌లో బిల్లులు రాక వార్డెన్లు అప్పులు చేసి అనేక ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొందన్నారు.హాస్టళ్ళ, ఆశ్రమ పాఠశాల్లో సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తు ప్రణాళికలు మహాసభల్లో చర్చిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బట్ట స్వామి ,మండల అధ్యక్షులు ముక్కె ర ధనుష్, మండల నాయకులు సాయి మిథున్, రక్షయ్ , రాహుల్ తరితులు పాల్గొన్నారు.



అంబేద్కర్ జయంతి వేడుకలకు కమిటీ ఎన్నిక

గౌరవ అధ్యక్షులుగా ఇరుగుపైడి, అధ్యక్షుడిగా చంటి భద్రయ్య.

నవతెలంగాణ - ములుగు

డాక్టర్ బీఆర్ అంబేద్కర్,134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ములుగు జిల్లా కేంద్రంలోని సంక్షేమ భవన్ లో గురువారం ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు మడిపెల్లి శ్యామ్ బాబు మాదిగ అధ్యక్షతన జరిగిన దళిత సంఘాల సమావేశంలో అంబేద్కర్ జయం తి ఉత్సవ కమిటీని ఎన్నుకున్నారు. ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులుగా ఇరుగుపైడి మాదిగ, అధ్యక్షులుగా చంటి భద్రయ్య మాదిగ, ఉపాధ్యక్షులుగా ముంజాల బిక్షపతి గౌడ్, కార్యదర్శిగా రొంటాల బిక్షపతి, గౌరవ సలహాదారులుగా గుగ్గిళ్ళ సాగర్‌తోపాటు ప్రచార కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ములుగు జిల్లా వ్యాప్తంగా అంబేద్కర్ విగ్రహాలకు రంగులు, అలంకరణ జిల్లా పరిపాలన యంత్రాంగం నిర్వహించేలా ఆదేశాలు ఇవ్వాల్సిందిగా జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారిని కోరిన వెంటనే స్పందించి సర్క్యులర్ జారీ చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ మాజీ సభ్యులు రాజమల్ల సుకుమార్, చుంచు రవి, మాట్లాడుతూ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలను జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని కోరారు.

లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా జగ్గారావు





నవతెలంగాణ-గణపురం

గణపురం మండల లారీ ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అన్నం జగ్గారావు, ప్రధాన కార్యదర్శిగా కొప్పుల శ్రీనివాస్, కోశాధికారిగా యాసం హరిప్రసాద్, ఉపాధ్యక్షులుగా కోడగాని అనిల్, పోలు రాజేందర్, ఉప కార్యదర్శిగా కెక్కర్ల నరేష్ ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గానికి లారీ ఓనర్లు శుభాకాంక్షలు తెలిపారు.

అభివృద్దే ధ్యేయం : జయరాం రెడ్డి



నవతెలంగాణ-మంగపేట

గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మైల జయరాం రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో 25 లక్షల రూపాయల నిధులతో నూతన సిసి రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించాడు. ఈ సందర్భంగా జయరాం రెడ్డి మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయడం ద్వారా సంపూర్ణ అభివృద్ధి దిశగా అడుగులు వేస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ప్రధానంగా పనిచేస్తూ ప్రజాపాలన కొనసాగిస్తుందని తెలిపారు. రానున్న కాలంలో మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తూ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని జయరాం రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వైకుంఠం మైనార్టీ సెల్ మండల శాఖ అధ్యక్షుడు టీవీ హిదయతుల్లా మండవ రామకృష్ణ? మహబూబ్ ఖాన్ ప్రశాంత్ సంగెం కోటి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-వేలేరు



ఎంపి కడియం కావ్య జన్మదిన వేడుకల సందర్భంగా సద్దాం హుస్సేన్ కావ్యని కలిసి బొకె అందచేసి కేక్ కట్ చేయించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు సేవ చేయాలనే సంకల్పం తో లికిడియం ఫౌండేషన్‌ని ను స్థాపించి ఉమ్మడి వరంగల్ జిల్లాలో సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలు పొందుతున్న కావ్యగారు ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో ఆనందంగా ఉండాలని మనసారా ఆ భగవంతుడిని కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో "వేలేరు మండల యూత్ అధ్యక్షులు గంగుల రణధీర్ రెడ్డి, వల్లెపు రెడ్డి రమణ రెడ్డి,తోట నాగరాజు, పెసరు రమేష్,చాడ నర్సింహా రెడ్డి, సద్దాం హుస్సేన్, మండల ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు జెట్టి అరవింద్, మైనార్టీ నాయకులు ఆరిఫ్, సోషల్ మీడియా ఇంచార్జ్ సలీం మాలిక్, అమర్సింగ్, పెద్ది శ్రీనివాస్, కరుణాకర్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఆర్ ఆర్టీఐ రాష్ట్ర కన్వీనర్‌గా రాజేష్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్, హ్యూమన్ రైట్స్ అండ్ ఆర్టీఐ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర కన్వీనర్‌గా హై కోర్టు న్యాయవాది తీగల రాజేష్ నియ మితులయ్యారు. ఈ సందర్భం గా టీపీసీసీ లీగల్‌సెల్ వైస్‌చైర్మన్ నిమ్మాని శే ఖర్‌రావు రాజేష్‌కు నియామకపత్రం అందజే సి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మన్నె బాబురా వు, న్యాయవాదులు గడ్డం విష్ణు, ప్రియాంక తో పాటు తదితరులు పాల్గొన్నారు.

'రాజీవ్ యువ వికాసం'పై అవగాహన సదస్సు

నవతెలంగాణ-సుబేదారి

రాజీవ్ యువ వికాసం పథకం పై అవ గాహన సదస్సు నిర్వహించామని మైనా రిటీ సంక్షేమ శాఖ అధికారి దాసరి మురళీధర్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రా జీవ్‌యువ వికాసం పథకం పై గురువారం హ నుమకొండ జిల్లా పరిధిలో పాస్టర్లు, క్రైస్తవ మత పెద్దలకు అవగాహన సదస్సు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కార్యాలయంలో జరిగింది.

చౌళ్ళపల్లి లో పోషణ్ పక్వాడ్

నవతెలంగాణ-ఆత్మకూరు

మండలంలోని చౌళ్ళపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో గురువారం పరకాల ఏ బి ఎస్ కే వైద్య బందం వారు ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎండి నసీం పర్వీన్ ఆధ్వర్యంలో పోషన్ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు, తల్లిదండ్రులకు పోషక ఆహారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబిఎస్కే పరకాల టీం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జి రవీందర్ మాట్లాడుతూ పోషకాహారం రక్తహీనత, కంటి సమస్యలు మానసిక, ఎదుగుదల, లోపాలను గల కారణాలను వాటి సరిదిద్దుకొనుటకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సమతుల్య ఆహారంపై అవగాహన కల్పించారు.క గర్భిణీ స్త్రీలు రక్తహీనత లేకుండా అందరూ సమతుల ఆహారం తీసుకోవాలని పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ బోరిస్ బాబు, ఏఎన్ఎం కవిత, అంగన్వాడి టీచర్లు జమున ,సుమలత, ఆయాలు, గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-ఆత్మకూరు

కల్యాణ లక్ష్మి, సీఎం సహాయ నిధి చెక్కులు నిరుపేదల పాలిట వరం లాంటి వని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. గురువారం ఆత్మకూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో 44 మంది లబ్దిదారులకు రూ.44లక్షల 5104 విలు వ గల కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు, 47 మంది లబ్దిదారులకు 12 లక్షల 44500 వేల రూ విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్య కారణాలతో ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి ప్రభుత్వం తరఫున బాధ్యతగా నేరుగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా ఆర్థిక సాయం అందజే స్తున్నామని తెలిపారు. పార్టీలకతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తూ, అర్హులైన పేదలకు న్యాయం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో జరుగుతుందని అన్నారు. ఆరోగ్యశ్రీ పథకం ను 5 లక్షల నుండి 10 లక్షల వరకు పెంచామని అన్నారు. పార్టీలకు అతీతంగా ప్రతీ పేదవారికి సంక్షేమ పథకాలు అందజేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని దశల వారీగా అమలు చేస్తున్నామని,పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర సర్కార్ పని చేస్తోందని,ఇది పేదల ప్రభుత్వమన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రైతు రుణమాఫీ, రైతు భరోస, సన్న వడ్లకు 500 బోనస్,200 యూనిట్ల ఉచిత విద్యుత్, తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ ఏఎంసీ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కమలాపురం రమేష్, మాజీ జెడ్పిటిసి కక్కెర్ల రాధిక రాజు, మాజీ ఎంపిటిసిలు అర్షం వరుణ్ గాంధీ,పరికరాల వాసు, మండల అధికార ప్రతినిధి ఎంప గఫూర్, మాజీ సర్పంచ్ కంచ రవికుమార్, మాజీ వైస్ ఎంపీపీ ముద్దం సాంబయ్య, మండల నాయకులు జైపాల్ రెడ్డి, ఎండి ఖాజా ,యూత్ అధ్యక్షులు తనగుల సందీప్, అల్వాల రవి,ఎంకతాల రవీందర్, స్థానిక స్పెసిలార్ జగన్మోహన్ రెడ్డి, మండల సమన్వయ కమిటీ సభ్యులు, నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

వడ్డేపల్లి చెరువులో గుర్తు తెలియని మృతదేహం లభ్యమైనట్లు కాజీపేట ఎస్ఐ లవన్ కుమార్ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వడ్డేపల్లి చెరువులో 23ఏళ్ల గుర్తు తెలియని వ్యక్తి మతదేహం లభ్యమైందని , చామన చాయ రంగు ఒంటిపై నల్లటి లోయర్ ధరించి ఉన్నాడని తెలిపారు. ఈ వ్యక్తిని ఎవరైనా గుర్తించినట్లయితే 8712685246, 8712685008 లకి ఫోన్ సమాచారం అందించాలని కోరారు.

రికార్డుగది వ్యవహారంలో అంతుచిక్కని అధికారుల తీరు



ఆందోళనకు సిద్ధమవుతున్న ప్రజా సంఘాలు

నవతెలంగాణ-పరకాల

మున్సిపాలిటీ కార్యాలయంలోని రికార్డు గదిలోకి మాజీ కౌన్సిలర్ జయంతి లాల్ చొరబడిన వ్యవహారం ప్రస్తుతం పట్టణంలో హాట్ టాపిక్ గా నడుస్తుంది. ఈ ఘటన జరిగి ఇప్పటికే 20 రోజులు కావస్తుంది. ఇందుకు సంబంధించి ఇద్దరు ఉద్యోగులను సైతం సస్పెండ్ చేస్తూ ఆర్డీఎంఏ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. మున్సిపల్ రీజినల్ డైరెక్టర్ మసూద్ ఉత్తర్వుల ప్రకారం జూనియర్ అసిస్టెంట్లు ఇద్దరితో పాటు జయంత్ లాల్ పై క్రిమినల్ కేసు నమోదు చేయాల్సి ఉందనేది సమాచారం. ఈ ఉత్తర్వులు జారీ చేసి మూడు రోజులు గడుస్తున్నప్పటికీ కమిషనర్ సదరు ఉద్యోగులతో పాటు మాజీ కౌన్సిలర్ జయంత్‌లాల్‌పై పోలీస్ స్టేషన్లో ఇప్పటివరకు ఫిర్యాదు చేసిన దాఖలాలు కనబడటం లేదు. అసలు క్రిమినల్ చర్యలు తీసుకునే అవకాశం ఉందా..? లేదా..? తీసుకుంటే ఎప్పటి వరకు అనేది మున్సిపల్ అధికారులను పలు ప్రజా సంఘాలు ప్రశ్నిస్తున్నాయి.

ఎమ్మెల్యే జోక్యం మేరకే చర్యలు...!

మున్సిపల్ రికార్డు గదిలోకి మాజీ కౌన్సిలర్ అక్రమంగా సురబాటుకు సం బంధించిన వ్యవహారంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తుంది. ఉద్యోగులతో పాటు మాజీ కౌన్సిలర్ జయంతిలాలపై కఠిన చర్యలకు ఆదేశిస్తూ మున్సిపల్ రీజినల్ డైరెక్టర్ మసూద్ కు ఈనెల 7వ తేదీన ఎమ్మెల్యే ఫిర్యాదు పంపినట్లు విశ్వసనీయ స మా చారం. అసలు ఈ వ్యవహారంలో ఎమ్మెల్యే గనుక జోక్యం చేసుకున్నట్లయితే ఈ వ్యవహారాన్ని మున్సిపల్ అధికారులు నీరుగార్చేందుకు ప్రయత్నించారనే గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంలో మున్సిపల్ అధికారులు వివరించిన తీరు సైతం గుసగుసలకు బలాన్ని చేకూరుస్తుంది. ఈనెల 26న ఘటన జరిగితే ఎమ్మెల్యే ఫిర్యాదు పంపే వరకు ఎందుకు వేచి చూడాల్సి వచ్చిందనేది ఒక ప్రశ్న అయితే.. ఘటన జరిగిన రోజే మాజీ కౌన్సిలర్ అక్రమ చొరబాటుపై పోలీస్ ఫిర్యాదు ఎందుకు చేయలేదనేది మరో ప్రశ్న. ఇప్పుడు అధికారులు ఫిర్యాదు చేసిన సాంకేతికంగా కేసు నిలబడుతుందా అనేది మరో ప్రశ్నగా గమనించాల్సి ఉంది. ఏది ఏమైనప్పటికీ అధికారుల నిర్లక్ష్యం కొంత మంది అక్రమదందాదారులకు అవకాశంగా మారుతుందనేది పలువురి అభిప్రాయం. ఈ వ్యవహారంలో అధికారులు ఏ మేరకు స్పందిస్తారో... ముందు ముందు వేచి చూడాల్సి ఉంది.

ఆర్డీఎంఎ నుంచి ఉత్తర్వులేమి అందలేదు :

మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు



రికార్డ్ రూమ్ వ్యవహారానికి సంబంధించి ఇద్దరు ఉద్యోగుల సస్పెన్షన్ ఉత్తర్వులు మాత్రమే అందాయి. క్రిమినల్ చర్యలకు సంబంధించి ఎలాంటి ఆదేశాలు అందలేదు. ఆర్డిఎంఎ తదుపరి ఆదేశాల మేరకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

జయంత్ లాల్ పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి :

కాంగ్రెస్ పార్టీ 21వ వార్డు అధ్యక్షులు సూదమల్ల రమేష్



మున్సిపల్ కార్యాలయం రికార్డు గదిలోకి అక్రమంగా ప్రవేశించి రికార్డులను న్యాయం చేయాలని చూసిన మాజీ కౌన్సిలర్ జయంతిలాల్ పై క్రిమినల్ చర్యలు చేపట్టా లని 21వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూదమల్ల రమేష్ డిమాండ్ చేశారు. మాజీ కౌన్సిలర్ జయంతి లాల్ పట్టణంలో అనేక మందిని బె దిరిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.

మాదకద్రవ్య రహిత సమాజ కోసం ఎన్‌సీసీ క్యాడేట్లు సిద్ధం ఉండాలి

నవతెలంగాణ-నయీంనగర్

మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణం కోసం పింగిళి కళాశాల ఎన్సిసి క్యాడేట్లు ఎల్లప్పుడూ సిద్ధం ఉండాలని కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ రవీంద్ర కుమార్ రవి అన్నారు. పింగిళి ప్రభుత్వ మహిళా (ఆటోనోమస్) కళాశాల నందు గురువారం మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణం కోసం కళాశాలలో ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బత్తిని చంద్రమౌళి అధ్యక్షతన, కళాశాల ఎన్సీసీ ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి 8(టీ)వ బెటాలియన్ కమాండర్ ఆఫీసర్ కల్నల్ రవీంద్ర కుమార్ రవి ముఖ్యఅతిథి గా, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మేజర్ రేవతి ప్రభాకరన్ గౌరవ అతిథి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కల్నల్ రవీంద్ర కుమార్ రవి మాట్లాడుతూ ఈ సమాజంలో ప్రస్తుత యువతను తీవ్రంగా పట్టిపీడిస్తున్న సమస్య మాదకద్రవ్యాల సమస్య అని చెప్పారు. మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి ఎన్సిసి క్యాడేట్స్ పాత్ర ఎంతగానో ఉందని , కావున ఎన్సిసి క్యాడేట్లు సమాజంలో జరుగుతున్న యువత కొత్త పోకడలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అనుమానాస్పద పరిస్థితులను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లాల్సిందని కోరారు. ఈ సందర్భంగా సే నో టు డ్రగ్స్ ప్రచార పోస్టర్లు విడుదల చేశారు. అదేవిధంగా కళాశాలలో ఎన్సిసి మూడు సంవత్సరాల శిక్షణ పూర్తి చేసుకుని బయటకు వెళుతున్న కాడేట్స్ శుభాభినందనలు తెలుపుతూ, ఎన్సిసి సి సర్టిఫికెట్ పొందిన సీనియర్ క్యాడేట్స్ అందరికీ ఎన్సిసి బి , సి సర్టిఫికెట్ల ద్వారా వచ్చే ఆర్మీకేంద్ర ప్రభుత్వరైల్వే డిపార్ట్మెంట్లో , ఇతర రాష్ట్ర ప్రభుత్వఉద్యోగ అవకాశాల గురించి క్యాడేట్లకు వివరించారు. మేజర్ రేవతి ప్రభాకరన్ మాట్లాడుతూ పింగిళి కళాశాల ఎన్సిసి క్యాడేట్లు మిగతా క్యాడేట్ల కన్నా శిక్షణలో ఎంతో ముందున్నారని మెరుగైన ప్రతిభ కనబరిచారని, కళాశాల అందిస్తున్నఅన్నిఅవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, అమ్మాయిలు స్వశక్తితో ఎదగాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చంద్రమౌళి,వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సుహాసిని, కళాశాల ఎంటి డ్రగ్ కమిటీ కన్వీనర్, కళాశాల ఎన్సిసి కేర్ టేకర్ డాక్టర్ బండారి సువర్ణ, ఐక్యుఏసి కోఆర్డినేటర్ డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ రేణుక, డాక్టర్ కల్పన, పిడి సుజాత ,రమేష్ ,రఫీ ,వినయ్, ఎన్సిసి సీనియర్ అండర్ ఆఫీసర్ అవంతి, జూనియర్ ఆఫీసర్ అవంతి, దివ్యశ్రీ , ఎన్సిసి క్యాడెట్లు పాల్గొన్నారు.

డీఎస్పీ తలపెట్టిన లక్ష కిలోమీటర్ల పాదయాత్ర జయప్రదం చేయాలి

నవతెలంగాణ-ఆత్మకూరు

ధర్మ సమాజ్ పార్టీ, బీసీ, ఎస్సీ, ఎస్టీల రైట్స్ రాజ్యాధికార సాధన జేఏసీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 14 డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదిలాబాద్ డైట్ కాలేజ్ గ్రౌండ్లో డాక్టర్ విశారదన్ మహారాజ్ చేపట్టబోయే లక్ష కిలోమీటర్ల మా భూమి రథయాత్ర కరపత్రాన్ని ఆత్మకూరు మండల కేంద్రంలో డిఎస్పి మండల అధ్యక్షులు బాగాజీ రజనీకాంత్ ఆధ్వర్యంలో డిఎస్పి జిల్లా అధ్యక్షులు మైదం రవి ముఖ్య అతిగా పాల్గొని కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండలం కార్యదర్శి మాదాసి సుధాకర్, అమరేందర్, మధు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
శుక్రవారం ఏప్రిల్ 11, 2025
www.navatelangana.com

పెండింగ్ బిల్లులు ఇప్పించాలని కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ-నెల్లికుదురు



బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామంలో ఎంపీ యూపీఎస్ పాఠశాల చేసిన అభివృద్ధి పనులకు పెండింగ్ బిల్లు ఇప్పించి తనను ఆదుకోవాలని బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామస్తుడు బొల్లు మురళి కలెక్టర్‌ను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామంలోని ఎంపీ యుపిఎస్ పాఠశాలలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో ఎలక్ట్రిసిటీ, డ్రింకింగ్ వాటర్ మైనర్ రిపేర్ కిచెన్ షెడ్ టాయిలెట్స్ లాంటి అభివద్ధి కార్యక్రమాలు చేశానని, గ్రామ పాఠశాల అభివద్ధి కొరకు పెట్టుబడి పెట్టి పనులన్నీ పూర్తి చేసినప్పటికీ మొత్తం బిల్లులు చెల్లించకుండా కొంత బిల్లు మాత్రమే చెల్లించారని తెలిపారు. ఇంకా లక్షా13వేల రూపాయలు రావాలని హెచ్ఎంను అడిగితే దాటవేత ధోరణి అవలంభిస్తున్నారని ఆరోపించారు. వెంటనే తమను విజ్ఞప్తిని పరిశీలించి తమకు బిల్లు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు.

రామచంద్రునాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ప్రమోద్‌రెడ్డి

నవతెలంగాణ-చిన్న గూడూరు

గిరిజన ఎమ్మెల్యే, విద్యావంతుడు, వైద్యుడు, ప్రజా నాయకుడు, డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత డాక్టర్ రామచంద్రనాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాలని రావుల ప్రమోద్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో డోర్నకల్ నియోజకవర్గంలో గిరిజనులు ఎక్కువ ఉండి పేద కుటుంబంలో జీవిస్తున్నారని, వెనుకబడిన ప్రాంతంగా ఉందని అన్నారు. ఈ నియోజకవర్గం నుండి గిరిజనుల అభివృద్ధి కోసం ఎమ్మెల్యేగా డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్‌కి గిరిజనులు అధిక ఓట్లు వేసి 53 వేల మెజార్టీ పై చిలుకుగా గెలిపించుకున్నారని, ఈ ప్రాంతం పూర్తిస్థాయిలో అభివద్ధి చెందాలంటే ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

రైతు సంఘం మండల కార్యదర్శి కొత్త వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు

రైతుల అందుబాటులో ఉండేలా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని రైతు సంఘం మండల కార్యదర్శి కొత్త వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం తొర్రూర్‌లో ఆయన మాట్లాడుతూ రైతులు పంటను విక్రయించుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారని, మండలంలో కోతలు ప్రారంభమైనప్పటికీ కొనుగోలు జరుగడం లేదన్నారు. ప్రభుత్వం వాతావరణం వర్ష ప్రభావం దష్టిలో ఉంచుకొని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి చోటా కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని, పడగండ్ల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాలలో వర్షం వస్తే ధాన్యం తడవకుండా తాటిపాత్రులను ఏర్పాటు చేయాలని కోరారు. లేనియెడల రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

బావిలో పడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-నెల్లికుదురు

ఉమ్మడి మండలంలోని ముప్పారం గ్రామంలో ఓబిలిశెట్టి కిషోర్ బావిలో పడి మృతి చెందినట్టు నెల్లికుదురు ఎస్ఐ చిర్ర రమేష్‌బాబు తెలిపారు. గురువారం ఆయన తెలిపిన వివరాలిలా ఉన్నాయి. బుధవారం ఓబిలిశెట్టి కిషోర్ ఎవరికి చెప్పకుండా ఇంటిలో నుండి వెళ్లిపోయాడు ఫోన్ చెయ్యగా స్విచ్ ఆఫ్ వచ్చింది. రాత్రి 11గంటలకు కట్ల ఐలయ్య వ్యవసాయ బావి వద్ద తన బండి కనిపించగా అక్కడికి వెళ్లి చూడగా బావిలో కిషోర్ చనిపోయి ఉన్నాడు. కుటుంబ కలహాలతో చనిపోయి ఉంటాడా లేక మరి ఏ కారణం వలననైనా చనిపోయి ఉంటాడు అని మృతుని తండ్రి నారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రమేష్‌బాబు తెలిపారు.

విమల రణదీవే బాటలో పయనించాలి

సీఐటీయూ పట్టణ కార్యదర్శి కుమ్మరికుంట్ల నాగన్న

నవతెలంగాణ-మహబూబాబాద్

మహిళా కార్మికుల హక్కుల కోసం శ్రమించిన విమల రణదీవే బాటలో పయనిద్దామని సిఐటియు పట్టణ కార్యదర్శి కుమ్మరి కుంట్ల నాగన్న శ్రామిక మహిళా జిల్లా నాయకురాలు దారా స్నేహ బిందు అన్నారు.గురువారం మహిళా కార్మిక నాయకురాలు బీటీ విమల రణదీవే జయంతి కార్యక్రమం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పట్టణ కార్యదర్శి కుమ్మరి కుంట నాగన్న దారా స్నేహ బిందు శ్రామిక మహిళ జిల్లా నాయకురాలు హాజరై మాట్లాడారు.గొప్ప కార్మిక నాయకురాలు విమల రణదేవ్ గారిని స్ఫూర్తిగా తీసుకొని ఎక్కడైతే మహిళా కార్మిక లోకానికి అన్యాయం జరుగుతుందో అక్కడ పోరాటానికి వెనకాడకూడదని అన్నారు.ఈ కార్యక్రమంలో దుర్గరావు బాలు కాంతి, మంగ చిలికి నాగమ్మ మాన్ని విమలరాణి, బాలులక్ష్మణ్, రవి హచ్చలి, సునీత, అనిత, దుర్గ, పద్మా తదితరులు పాల్గొన్నారు.

హోమియో వైద్యంతో మొండి వ్యాధులు నయం

ఘనంగా హోమియోపతి దినోత్సవం

ఎమ్మెల్యే డాక్టర్ మురళినాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్



సూక్ష్మమైన హోమియోపతి గుళికతో అనితర సాధ్యమైన మొండి వ్యాదులు సైతం తగ్గించవచ్చునని, తను ఇంగ్లీష్ వైద్యునిగా ఉన్నా హోమియోపతి వైద్యంపై అవగాహన ఉండటంతోనే, తన భార్య డాబీ ఉమా మురళినాయక్‌ను హోమియోపతి వైద్యం చదివించి డాక్టర్ను చేశానని, మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ పేర్కొన్నారు. గురువారం హోమియోపతి వైద్య ప్రదాత డాక్టర్ హానీమన్ 270వ జయంతిని పురస్కరించుకొని ప్రపంచవ్యాప్తంగా హోమియోపతి దినోత్సవాన్ని జరుపుకుంటున్న సందర్భాన్ని పురస్కరించుకొని హోమియోపతి వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పరికిపండ్ల అశోక్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ మురళి నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సమాజంలో వింత పోకడలతో పర్యావరణాన్ని నాశనం చేస్తున్నామని, తద్వారా చిత్రవిచిత్రమైన కొత్త వ్యాధులు వస్తున్నాయని ఆ క్రమంలో హోమియోపతి వైద్యం పాత్ర కీలకంగా మారిందని అన్నారు. హోమియోపతి మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ ఏప్రిల్ 10హోమియోపతి దినోత్సవాన్ని మొదలుకొని 16వరకు రాష్ట్రవ్యాప్తంగా వారోత్సవాలు జరుపుతున్నట్లు, వివిధ జిల్లాల్లో హెూమియోపతి వైద్య శిబిరాలు మరియు వైద్యం పట్ల చర్చ గోష్టులు నిర్వహించనున్నామని తెలిపారు.ఈ సందర్భంగా హోమియోపతి వైద్య ప్రదాత డాక్టర్ సామ్యూల్ హనుమన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎండా కాలంలో వడదెబ్బ తగలకుండా పాల్గొన్న స్థానికులకు, ఉచితంగా హెూమియోపతి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సహజ లతోపాటు నిర్వాహకులు, స్థానికులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలను నిర్మూలనకు సహకరించాలి

తొర్రూరు సీఐ గణేష్

నవతెలంగాణ-తొర్రూరు



ప్రస్తుతం మానవ సమాజం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో మాదకద్రవ్యాల వినియోగం ఒకటని, యువతను నశింపజేస్తున్న ఈ విషపు వలయాన్ని చేదించాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరిపై ఉందని స్థానిక సీఐ గణేష్ తెలిపారు. డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ బోలగాని రాములు అధ్యక్షతన గురువారం నిర్వహించిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథులుగా సీఐ గణేష్, ఎస్సై ఉపేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తిని మానసికంగా, శారీరకంగా నాశనం చేస్తుందని, ఇది ఒక వ్యక్తి వ్యక్తిగత జీవితాన్ని మాత్రమే కాకుండా, కుటుంబాన్ని, సమాజాన్ని కూడా ప్రభావితం చేస్తుందని అన్నారు.యువత డిప్రెషన్, ఒత్తిడి వంటి పరిస్థితుల్లోకి వెళ్లి ఈ మార్గాన్ని ఎంచుకుంటున్నారని, వారికి మానసికంగా సహాయం చేయడం, సానుకూల మార్గనిర్దేశం ఇవ్వడం సమాజం లో ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. మాదకద్రవ్యాల నియంత్రణకు కేవలం పోలీసు శాఖ మాత్రమే కాదు, ప్రతి కుటుంబం, ప్రతి పౌరుడు కూడా బాధ్యత వహించాలని అన్నారు. స్కూళ్లు, కళాశాలలు నియమితంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, విద్యార్థుల్లో జ్ఞానం, జాగ్రత్త పెంచాలని, అనుమానాస్పద కార్యకలాపాలను గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అనంతరం మాదకద్రవ్యాల నియంత్రణ గోడప్రతులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో కళాశాల యాంటీ డ్రగ్స్ సమన్వయకర్త డాక్టర్ పార్వతి, అధ్యాపకులు శాంతి కుమార్, రవీందర్ రెడ్డి, వాల్య నాయక్, సునీల్, అంజుమ్ ఆరా, కృష్ణవేణి, శ్రీనివాస్, విజయ్, రాధిక, రజితతో పాటు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు ప్రత్యామ్నాయం చూపెట్టాలి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో కూలీలు ఉపాధి హామీ పనులను కోల్పోయినందున వారికి ప్రత్యామ్నాయ ఉపాధి చూపెట్టాలని సిపిఐ మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు. గురువారం కేసముద్రం మున్సిపాలిటీ కార్యాలయంలో సీపీఐ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ ఇంచార్జ్ ఆర్ఐ ప్రభాకర్‌కి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా మంద భాస్కర్ మాటాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వలసలు నివారించేందుకు అప్పటి యూపీఏ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టిందని,ఆ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ ప్రాంతాల్లో వేలాదిమంది లబ్ధి పొందారన్నారు. ఈ పథకం సామాన్య ,పేద ప్రజలకు చేదోడువాదోడుగా నిలిచిందన్నారు. కానీ కేసముద్రం మున్సిపాలిటీగా ఏర్పడడంతో మున్సిపాలిటీలో విలీనమైన ఐదు గ్రామాలలో ఉపాధి హామీ పనులను ఉపాధి కూలీలు పూర్తిగా కోల్పోయారన్నారు. వేసవి కాలంలో జీవనోపాధిగా నిలిచిన ఉపాధి హామీ పనులు కోల్పోవడంతో కూలీలకు పనులు దొరకక తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కూలీల ఇబ్బందులను దష్టిలో పెట్టుకొని ప్రభుత్వం అధికారులు ఉపాధి హామీ కూలీలకు తక్షణమే ప్రత్యామ్నాయ ఉపాధి చూపాలని డిమాండ్ చేశారు. లేనిచో యెడల ఆందోళనలను చేపడుతామని హెచ్చరించారు. సిపిఐ నాయకులు కాసు సాయిచరణ్, ఎస్కే ఇమామ్, లైసెట్టి భాస్కర్, జన్ను రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

- ఆర్టీసీ డిపో మేనేజర్ పద్మావతి

నవతెలంగాణ-తొర్రూరు

నేడు శుక్రవారం 11గంటల నుండి 12గంటల వరకు తొర్రూరు ఆర్టీసీ డిపోలో డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని డిపో మేనేజర్ వి పద్మావతి తెలిపారు. తొర్రూరు డిపో పరిధిలోని ఆయా రూట్లలోని బస్సుల గురించి, బస్టాండ్‌లోని మౌలిక సదుపాయాల గురించి ఫోన్ ద్వారా తెలియజేయగలరని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని డిపో అభివద్ధికి మీ యొక్క విలువైన సలహాలు సూచనలు ఇచ్చి డిపో అభివృద్ధికి సహకరించగలరని అన్నారు. ఫోన్ నెంబర్ 9959226053 కు ఫోన్ చేయాలని తెలిపారు.



ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

డీఎస్ఎఫ్ఐ మండల ఇన్‌చార్జి దేవేందర్

నవతెలంగాణ-గూడూరు

గూడూరు, కొత్తగూడ, గంగారం విద్యార్థులకు అనుకూలంగా డిగ్రీ విద్యను అందించేందుకు గూడూరు మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని డీఎస్ఎఫ్ఐ గూడూరు మండల ఇన్చార్జి దేవేందర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో దేవేందర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో పార్లమెంట్ పరిధిలో ఉన్న ఒకే ఒక పీజీకళాశాలకు సొంత భవనం లేక, రెగ్యులర్ స్టాఫ్ లేక ఎత్తివేసే కుట్ర జరుగుతుందని, దీన్ని భారత ప్రజాతంత్ర విద్యార్థి సంఘం రాష్ట్ర కమిటీ పూర్తిగా ఖండిస్తుందన్నారు. గత ప్రభుత్వాలు పీజీ కళాశాలకు 7ఎకరాల భూమిని కేటాయించిందని, భవన నిర్మాణానికి అంచనా రూపంలో నిధులు కేటాయించిన, అందులో భవనాన్ని నిర్మాణం చేపట్టాలని ఆదేశాలు జారీ చేసినా ఇప్పటివరకు కళాశాల నిర్మించక పోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కళాశాల నిర్మాణం చేపట్టాలని, స్టాఫ్‌ను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల భారత ప్రజాతంత్ర విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రతి మండలానికో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల నేతలు పవన్, సాగర్, వినయ్, తిరుపతి, విజయ్, శ్రీకాంత్, అజయ్, కళ్యాణ్ పాల్గొన్నారు.

తెలంగాణ యూనివర్సిటీల బంద్ సక్సెస్

- కాంట్రాక్టు అధ్యాపకుల అరెస్టుపై ఆగ్రహం
- జీవో నెం.21ను రద్దు చేయాలని డిమాండ్



నవతెలంగాణ- ఓయూ/ హనుమకొండ చౌరస్తా/డిచ్‌పల్లి

యూనివర్సిటీల కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల అరెస్టులను నిరసిస్తూ గురువారం తెలంగాణ యూనివర్సిటీల బంద్ విజయవంతమైంది. హైదరాబాద్ ఓయూలో లెక్చరర్స్, ఉద్యోగులు, విద్యార్థులు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొని యూనివర్సిటీ కాంట్రాక్టు టీచర్లకు మద్దతు తెలిపారు. వారిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే నిరవధిక సమ్మె చేసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని కాంట్రాక్టు అధ్యాపకులు హెచ్చరించారు. అలాగే, 4వ తేదీన విడుదల చేసిన జీవో నెంబర్ 21ను వెంటనే రద్దుచేసి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లను రెగ్యులర్ చేయాలని కోరారు.కాకతీయ యూనివర్సిటీలో వివిధ విభాగాలు, ప్రిన్సిపల్ ఆఫీస్, ఎగ్జామినేషన్ బ్రాంచ్, ఫైనాన్స్ ఆడిట్, యూజీసీ తదితర కీలకమైన విభాగాలన్నిటినీ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌లు బంద్ చేశారు. మహిళా అధ్యాపకులను ఇండ్లల్లోకి వెళ్లి అరెస్టు చేయడం దారుణమని, ఇదెక్కడి న్యాయమని కాకతీయ విశ్వవిద్యాలయం ఒప్పంద అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్ కుమార్ లోద్ ప్రశ్నించారు. అనంతరం కాకతీయ యూనివర్సిటీ పరిపాలన భవనం ముందు నిరసన వ్యక్తం చేశారు. కాకతీయ యూనివర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం స్పందించి కాంట్రాక్ట్ అధ్యాపకుల సమస్యను మానవతా దృక్పథంతో ప్రభుత్వం పరిష్కరిస్తుందని, తక్షణమే వీసీతో మాట్లాడి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు.తెలంగాణ యూనివర్సిటీ అకాడమిక్ కన్సల్టెంట్లు క్యాంపస్‌లోని వివిధ కళాశాలల తరగతులను కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లు బహిష్కరించారు. అనంతరం ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ నుంచి పరిపాలనా భవనం వరకు ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులతో కలిసి బైటాయించి నిరసన చేపట్టారు. జీవో నెంబరు 21ను వెంటనే రద్దు చేసి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

భద్రాచలం పోలీస్ స్టేషన్‌పై ఏసీబీ దాడులు

- లారీ యజమాని నుంచి రూ.20 వేల లంచాన్ని తీసుకున్న సీఐ గన్‌మెన్
- సీఐ సహా ముగ్గురిని అదుపులోకి తీసుకున్న ఏసీబీ

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పోలీసు స్టేషన్‌లో ఏసీబీ అధికారులు దాడి చేశారు. గ్రావెల్ తోలకం విషయంలో సంబంధిత యజమాని నుంచి రూ.20 వేల లంచం తీసుకున్న ఘటనపై భద్రాచలం సీఐ బర్పటి రమేష్‌తో పాటు గన్‌మెన్ రామారావు, ప్రయివేట్ వ్యక్తి కార్తీక్‌ను ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. గత నెల 19న బూర్గంపాడు మండలం సారపాకకు చెందిన లారీ ఓనర్ వెంకట్రాంరెడ్డి లక్ష్మీపురం నుంచి భద్రాచలం పట్టణానికి ఓ ఇంటి నిర్మాణ నిమిత్తం గ్రావెల్ తీసుకొస్తుండగా బ్రిడ్జి సెంటర్ వద్ద పోలీసులు పట్టుకున్నారు. లారీని భద్రాచలం పోలీస్ స్టేషన్‌కి తరలించారు. లారీ యజమాని వెంకట్రాంరెడ్డి భద్రాచలం పట్టణ పోలీస్ స్టేషన్‌కి వెళ్లి కేసు విషయంపై సీఐ బర్పటి రమేష్‌తో చర్చించారు. ఈ విషయాన్ని సీఐ తన గన్‌మెన్ రామారావుకు అప్పజెప్పారు. లారీ ఓనర్ నుంచి రూ.30 వేలు డిమాండ్ చేశారు. లేదంటే లారీపై కేసు నమోదు చేస్తామని గన్‌మెన్ రామారావు బెదిరింపులకు పాల్పడ్డాడు. దాంతో సదరు లారీ యజమాని 20 వేల రూపాయలకు ఒప్పందం కుదుర్చుకున్నారు. గన్‌మెన్ రామారావు సూచనతో అతడి స్నేహితుడైన కార్తీక్ అనే వ్యక్తికి ఫోన్ పే ద్వారా రూ.20 వేలు బదిలీ చేశారు. జరిగిన సంఘటనపై నమ్మదగిన సమాచారంతో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు సమగ్ర విచారణ జరిపి గురువారం భద్రాచలం పోలీస్ స్టేషన్‌లో తనిఖీ నిర్వహించారు. సీఐ గన్‌మెన్ రామారావుని అదుపులో తీసుకొని విచారించారు. దీంతో సీఐ బర్పటి రమేష్ సూచనతోనే రూ.20వేలు తన స్నేహితుడు కార్తీక్ ఫోన్‌పేకి బదిలీ చేయించానని రామారావు ఏసీబీ అధికారుల ఎదుట ఒప్పుకున్నాడు. ఏసీబీ ఖమ్మం డీఎస్పీ వై.రమేష్ నేతృత్వంలో సీఐ బర్పటి రమేష్‌తోపాటు గన్‌మెన్ రామారావు, కార్తీక్‌పై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నారు.

సింగరేణి అధికారులు మాట తప్పారు

ఓసి-3 ముందు పరశురాంపల్లి గ్రామస్తుల ధర్నా

16న హైదరాబాద్‌లో సీఎండీతో మాట్లాడిస్తామన్న జీఎం

నవతెలంగాణ-గణపురం

సింగరేణి అధికారులు నెల రోజుల కిందట మాట ఇచ్చి తప్పారని, తమ సమస్యలు పరిష్కారం కాలేదని, గ్రామాన్ని మొత్తం తరలించాలని జయశంకర్-భూపాలపల్లి జిల్లా గణపురం మండలం పరశురాంపల్లి గ్రామస్తులు డిమాండ్ చేశారు. గురువారం సింగరేణి ఓసీ-3 ఎదుట ప్రధాన రహదారిపై పెద్దఎత్తున ధర్నా చేశారు. పంట పొలాలు మొత్తం తీసుకొని గ్రామాన్ని తరలించకపోవడం వల్ల పనులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, తాగునీరూ సరిగా దొరకని పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. నెల రోజుల కిందట ఇదే ఓసి-3 ముందు ధర్నా చేశామని, అప్పుడు ఉన్నతస్థాయి అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని సింగరేణి జీఎం రాజేశ్వర్‌రెడ్డి, చిట్యాల సీఐ మల్లేష్ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఇప్పటికీ తమ సమస్య పరిష్కారం కాలేదని, సింగరేణి అధికారులను అడిగితే సీఎండీకి లెటర్ పంపించామంటూ సాకులు చెబుతున్నా రని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో చేసేదేమీ లేక గ్రామస్తులందరం ఏకమై మళ్లీ ధర్నా చేస్తున్నామ న్నారు. సింగరేణి అధికారులపై నమ్మకం లేదని, జిల్లా కలెక్టర్, సింగరేణి సీఎండీ హామీ ఇస్తేనే తాము ధర్నా విరమిస్తామని భీష్మించుకు కూర్చున్నారు. దీంతో సింగరేణి జీఎం రాజేశ్వర్‌రెడ్డి, సింగరేణి అధికారి కవీంద్ర, చిట్యాల సీఐ మల్లేష్ ధర్నా వద్దకు చేరుకొని గ్రామస్తులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ఓసీ-3లో 90 శాతం వ్యవసాయ భూములు కోల్పోయి ఉపాధి లేకుండా పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమ పిల్లలకు కూడా ఉపాధి కల్పించడంలో సంస్థ పూర్తిగా విఫలమైందన్నారు. గ్రామంలో ఇండ్లు మాత్రమే మిగిలాయని, ఇక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు కూలీ పనులకు వెళ్లి జీవనం కొనసాగిస్తున్నామని తెలిపారు. ఓసి-త్రీలో 2012లో భూములు కోల్పోయినప్పటి నుంచి తమను పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగాలు, పునరావాస ప్యాకేజీ అందిస్తామని సింగరేణి అధికారులు చెబితేనే కన్నతల్లి లాంటి పంట భూములు ఇచ్చామన్నారు. ఆ తర్వాత సగం గ్రామాన్ని సింగరేణి సంస్థ సర్వే చేసిందని, సర్వే చేసినంతవరకు ఇంటి స్థలాల భూములను, ఇండ్లను తీసుకుంటామని చెప్పిందని అన్నారు. కానీ సగం ఊరును ఇవ్వబోమని, మొత్తం గ్రామాన్ని తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఓసి-3కి పరశురాంపల్లి దగ్గర ఉండటం వల్ల బాంబు బ్లాస్టింగ్‌లతో ఇంటి గోడలు పగుళ్లు పడుతున్నాయని, సామాన్లు కింద పడుతున్నాయని, వృద్ధులు గుండెపోటుతో మృతిచెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చివరకు జీఎం హామీతో ధర్నా విరమించారు.

ఈనెల 16న సింగరేణి సీఎండీతో మాట్లాడిస్తా : జీఎం రాజేశ్వర్‌రెడ్డి

గతంలో గ్రామస్తుల ధర్నా సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం సమస్యపై పైఅధికారులకు లెటర్ పెట్టాం. వారి నుంచి ఎలాంటి అనుమతులూ రాలేదు. ఈనెల 16న హైదరాబాద్ తీసుకెళ్లి సింగరేణి సీఎండితో మాట్లాడిస్తా.

నెల రోజులైనా సమస్య పరిష్కరించలేదు



అనారోగ్యం పాలవుతున్నాం : ఉడుత మమత

సింగరేణి ఓసి-3 మూలంగా వచ్చే దుమ్ముతో అనారోగ్యం పాలవుతున్నాం. సింగరేణి అధికారులకు పలుమార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదు. ఊపిరితిత్తుల సమస్యలు వస్తున్నాయి. భూములు మొత్తం కోల్పోవడం వల్ల ఉపాధి లేదు.

మాట తప్పారు.. అందుకే ధర్నా



సింగరేణి అధికారులు నెల రోజుల్లో సమస్య పరిష్కరిస్తామని చెప్పి పరిష్కరించకపోవడం వల్లే మరోసారి ధర్నా చేస్తున్నాం. ఇప్పటికైనా సింగరేణి అధికారులు స్పందించి తమ గ్రామాన్ని ఖాళీ చేయించాలి. ఓసి-త్రీ మూలంగా దుమ్ము ధూళితో తీవ్ర అవస్థలు పడుతున్నాం. గతంలో స్వయంగా జీఎం ధర్నా విరమించండి.. సమస్య పరిష్కరిస్తానని మాట ఇచ్చి తప్పారు.

\- ఉడుత నాగరాజు, గ్రామస్తుడు

ఓసీ-3 పనులు నిలిపివేస్తాం



ఈ నెల 16న సింగరేణి సీఎండీతో చర్చించకుంటే ఓసీ-3 పనులను అడ్డుకుంటాం. వాహనాలు రాకుండా చేస్తాం. ఇక్కడే టెంటు వేసుకొని కుటుంబాలతో కలిసి వంటావార్పు చేసుకుని ధర్నా కొనసాగిస్తాం.

\- కనుకుంట్ల సమ్మక్క

పీఆర్‌ఆర్‌డీలో అధిపతుల కాలపరిమితి పొడిగింపు

- స్త్రీ నిధి ఎండీ విద్యాసాగర్ రెడ్డికి ఏడాది..
- పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం ఈఎన్సీ కనకరత్నంకూ ఏడాది
- వీరిద్దరికి రీఅపాయింట్‌మెంట్ ఉత్తర్వులు
- యధావిధిగా విధుల్లో మిషన్‌భగీరథ ఈఎన్సీ కృపాకర్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో స్త్రీనిధి ఎండీ విద్యాసాగర్‌రెడ్డి, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం ఈఎన్సీ కనకరత్నం సర్వీసును మరో ఏడాది పాటు పొడిగిస్తూ రీ అపాయింట్‌మెంట్ ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. మిషన్‌భగీరథ ఈఎన్సీ కృపాకర్‌రెడ్డికి గతేడాది అక్టోబర్‌లోనే ప్రభుత్వం సర్వీసు పొడిగించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో ఆయన అక్టోబర్‌కు కంటిన్యూయేషన్ ఆఫ్ సర్వీస్‌లో కొనసాగుతారు. ఏప్రిల్ ఒకటో తేదీలోపు రిటైర్డ్ అయిన తర్వాత కూడా ఉన్నతస్థాయి పదవుల్లో ఉన్నవారు తప్పనిసరిగా తప్పుకోవాలని రాష్ట్ర సర్కారు ఈ నెల 28న ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పంచాయతీరాజ్ శాఖలో నాలుగు విభాగాలకు సంబంధించిన ఉన్నతాధికారులను విధుల్లో నుంచి తప్పుకోవాలని రాష్ట్ర సర్కారు ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. దీంతో వారు ఏప్రిల్ ఒకటో తేదీన విధుల నుంచి తప్పుకున్నారు. దీంతో వారంపాటు ఆ మూడు కీలక విభాగాలకు ఉన్నతాధికారులు లేకుండా పోయారు. అసలే వేసవి కాలం. రాష్ట్రంలో తాగునీటి కొరత ఉన్నది. ఈ సమయంలో మిషన్‌భగీరథకు పెద్ద దిక్కు లేకపోతే ఏదైనా సమస్య వస్తే ఎలా ఎదుర్కోవాలనే విషయాన్ని ప్రభుత్వ దృష్టికి ఆ అధికారులు తీసుకెళ్లారు. రాష్ట్రంలో హ్యామ్ పద్ధతిలో కింద వేల కిలోమీటర్ల మేర గ్రామీణ రోడ్లను వేయించాలని నిర్ణయించినట్టు బడ్జెట్‌లో ప్రకటించింది. దాంతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున రోడ్లు ఇతర మౌలిక సదుపాయాలను కల్పించాల్సిన అవసరముంది. ఇలాంటి తరుణంలో పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగానికి అధిపతి లేకపోతే ఎలా పనులవుతాయనే ప్రశ్నలు ఉత్పన్నమయ్యాయి. ఆయా శాఖలకు అధిపతులు లేకపోవడం వల్ల నివేదికలు, కీలకమైన సమాచారం ఇటు సీఎంకు, అటు ఉన్నతాధికారులకు పంపడంలోనూ ఇబ్బందులు తలెత్తినట్టు తెలిసింది. ఈ నేపథ్యంలోనే తిరిగి ఆ ముగ్గురు అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతలను అప్పగించింది.

రాష్ట్రంలో ఇంటింటికీ ఇంటర్నెట్ సేవలు

- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటికి తెలంగాణా ఫైబర్ నెట్ ద్వారా ఇంటర్నెట్ సేవలు కల్పించనున్నట్టు ఐటీ, పరిశ్రమల మంత్రి డీ.శ్రీధర్‌బాబు తెలిపారు. హైదరాబాద్‌లోని బేగంపేటలో గురువారం టీ ఫైబర్ నూతన కార్యాలయాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేబుల్ ఆపరేటర్ల సహకారంతో చివరి వ్యక్తి వరకు టీవీ ఛానెళ్లను అందిస్తామని పేర్కొన్నారు. టీవీ సెట్లను కంప్యూటర్ మానిటర్‌గా వినియోగించుకుని విద్యార్థులు ప్రయోజనం పొందేలా టెక్నాలజీ రూపొందించినట్టు తెలిపారు. 'టీ ఫైబర్ ఇప్పటికే 424 మండలాల్లోని 8,891 గ్రామ పంచాయతీలను అనుసంధానం చేసింది. మరో 7,187 పంచాయతీలు సేవలు అందుకోవటానికి సిద్ధంగా ఉన్నాయి. ఈ సంవత్సరం 30 వేల ప్రభుత్వ కార్యాలయాలకు కనెక్టివిటీ కల్పించాం. 2027 నాటికి 60 వేల కార్యాలయాలను అనుసంధానం చేస్తాం. టీ ఫైబర్ ఇకపై (టీఎస్‌ఎక్స్‌టీ) పేరుతో సేవలందిస్తుంది" అని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా సైబర్ కొత్త లోగోను మంత్రి ఆవిష్కరించారు. అనంతరం ప్రభుత్వ డేటాను సురక్షితంగా ఉంచగల సావరిన్ క్లౌడ్‌ను ప్రారంభించారు. తెలంగాణా ఫైబర్ గ్రిడ్ కార్పొరేషన్ చైర్మెన్‌గా శ్రీధర్‌బాబు బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఐటీ శాఖ అదనపు కార్యదర్శి భవేష్ మిశ్రా, టీ ఫైబర్ ఎండీ వేణు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గాయపడిన ఆరోగ్యమిత్ర అనూజ

- యూనియన్ ఆర్థిక సాయం
- కుటుంబ సభ్యులకు రూ.లక్ష అందజేత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గుర్తు తెలియని వాహనం తగిలి ప్రమాదానికి గురైన యాదగిరిగుట్ట ఆరోగ్యమిత్ర కె.అనూజకు తెలంగాణ యునైటెడ్ మెడికల్, హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (టీయుఎంహెచ్‌ఇయూ) అండగా నిలబడింది. మార్చి 29న తమ విధులకు ఆన్‌లైన్ అటెండెన్స్ కోసం త్వరగా చేరుకోవాలని వెళుతూ అనూజ రాయగిరి భువనగిరికి మధ్యలో ఈ ప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. ఆమె హైదరాబాద్‌లోని కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నది. అనూజకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆరోగ్య మిత్రలందరూ తమకు తోచిన విధంగా చేసిన సహాయం రూ.ఒక లక్షను గురువారం యూనియన్ గౌరవాధ్యక్షులు భూపాల్ కుటుంబ సభ్యులకు అందజేశారు.

అనంతరం హైదరాబాద్‌లోని కోఠిలో ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ సీఈవో కర్ణన్‌ను కలిసి అనూజ పరిస్థితిని వివరించారు. సీఈవో వెంటనే అనూజకు తగిన సహాయ, సహకారాలు అందించాలని ట్రస్ట్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఆరోగ్యమిత్రలందరి తరపున సీఈవోకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో ఆరోగ్యమిత్రలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా తక్షణమే పొందే విధంగా చూడాలని ఈ సందర్భంగా సీఈవోను కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. వీటితో పాటు ఆరోగ్యశ్రీ ఉద్యోగుల వేతనాల పెంపుదల ఫైల్ సచివాలయంలోని ఆర్థికశాఖలో క్లియర్ చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు మహేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సుమన్, నల్లగొండ జిల్లా అధ్యక్షులు నాగరాజు, భువనగిరి జిల్లా అధ్యక్షులు మహేశ్, ప్రధాన కార్యదర్శి కాటమయ్య, హైదరాబాద్ మిత్రులు జైపాల్ రెడ్డిలు పాల్గొన్నారు.

బిజినెస్

అమెరికాతో తొందరపాటు లేదు

- మంత్రి పీయూశ్ గోయల్

ముంబయి : అమెరికాతో ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందం విషయంలో తొందరపాటు చర్యలు తీసుకోవడం లేదని వాణిజ్య శాఖ మంత్రి పీయూశ్ గోయల్ అన్నారు. దేశానికి ప్రయోజనం కలిగే విధంగా సరైన ఫలితాలను రాబట్టేందుకు ప్రభుత్వం సంప్రదింపులు జరుపుతుందన్నారు. యూఎస్ టారిఫ్‌ల విధింపు నేపథ్యంలో ఎగుమతి సెజ్‌లు, పరిశ్రమ వర్గాలతో మంత్రి సమావేశమయ్యారు. ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం నెలకొన్న సవాళ్లను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, అందుబాటులో ఉన్న అవకాశాలను మంత్రి వివరించారు. టారిఫ్‌లపై ఇతర దేశాలు వివిధ రకాలుగా స్పందిస్తున్నాయన్నారు. అమెరికాతో వాణిజ్యాన్ని రెండున్నర రెట్లు పెంచుకోవడంపై తాము దృష్టి సారించామన్నారు. ఇరు దేశాలపై మధ్య ద్వైపాక్షిక సంబంధాలను, సులభతర వాణిజ్యం కోసం ప్రధాని మోడీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సమక్షంలో ఇరు దేశాలు ఫిబ్రవరిలోనే ఓ ఒప్పందం చేసుకున్నాయన్నారు. దీనివల్ల ఇరు దేశాల వాణిజ్యం 500 బిలియన్ డాలర్లకు చేరుతుందన్నారు. గతంతో పోలిస్తే ఈ మొత్తం రెండున్నర రెట్లు అధికం అన్నారు. దీనివల్ల మరింత మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయని, దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని పేర్కొన్నారు.



చుక్కానిలా భారత్ : ఎన్‌ఎస్‌ఈ సీఈఓ చౌహాన్

అల్లకల్లోల ప్రపంచంలోనూ భారత్ చుక్కానిలా ఎదుగుతోందని ఎన్‌ఎస్‌ఈ ఎండీ, సీఈఓ ఆశిష్ కుమార్ చౌహాన్ పేర్కొన్నారు. ప్రపంచ ప్రతికూలతలు, పెట్టుబడిదారుల సెంటిమెంట్, భవిష్యత్తు అవకాశాల మధ్య భారత మార్కెట్ పనితీరుపై మాట్లాడారు. భారత మార్కెట్లు గరిష్ఠ స్థాయి నుంచి 1.5 ట్రిలియన్ డాలర్లు తగ్గినప్పటికీ.. మూలధన మార్కెట్లు దీర్ఘకాలిక వృద్ధి పథాన్ని కలిగి ఉన్నాయన్నారు. 2014లో భారత మార్కెట్ల క్యాప్ 1 ట్రిలియన్ డాలర్ల కంటే తక్కువగా ఉండగా.. ఇప్పుడు 5 ట్రిలియన్ డాలర్లకు చేరుకుందన్నారు. ఎస్‌ఐపీ రూపంలో ప్రతీ నెల మార్కెట్లలోకి 2.5-3 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వస్తున్నాయన్నారు.

తెనాలి డబుల్ హార్స్ నుంచి తృణ ధాన్యాల ఉత్పత్తులు

- తెలుగు రాష్ట్రాల మార్కెట్లోకి విడుదల : గ్రూప్ సీఎండీ మోహన్ శ్యామ్ ప్రసాద్ వెల్లడి

నవ తెలంగాణ - హైదరాబాద్



పప్పులు, ధాన్యాల విక్రయాల్లో ఉన్న తెనాలి డబుల్ హార్స్ గ్రూప్ తాజాగా తృణ ధాన్యాల ఉత్పత్తుల విభాగంలోకి మిల్లెట్ మార్వెల్స్ పేరుతో ప్రవేశించింది. ఈ బ్రాండ్ కింద ధాన్యాలు, నూడుల్స్, కుకీస్, రెడీ టు కుక్ విభాగంలో 18 రకాల ఉత్పత్తులను అందుబాటులోకి తెచ్చింది. వీటిని గురువారం హైదరాబాద్‌లో అపోలో హాస్పిటల్స్ గ్రూప్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ సంగీత రెడ్డి, తెనాలి డబుల్ హార్స్ గ్రూప్ సీఎండీ మోహన్ శ్యామ్ ప్రసాద్ విడుదల చేశారు. ఈ సందర్భంగా శ్యామ్ ప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ.. వీటిని తొలుత తెలుగు రాష్ట్రాల్లో అందుబాటులోకి తెస్తున్నామని చెప్పారు. గడిచిన 2024-25లో తమ గ్రూప్ ఆదాయం తొమ్మిది శాతం పెరిగి రూ.535 కోట్లుగా నమోదయ్యిందన్నారు. మిల్లెట్స్ ఆవిష్కరణలతో ఈ ఏడాది ఆదాయంలో 15 శాతం వృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఏడాదిలో తెలుగు రాష్ట్రాల్లో 25 చొప్పున మొత్తంగా 50 ప్రత్యేక అవుట్‌లెట్‌లను తెరువాలని నిర్దేశించుకున్నామన్నారు. ప్రస్తుతం ఏపీలో ఐదారు ఉన్నాయన్నారు. ఫ్రాంచైజీ పద్దతిలోనూ స్టోర్లను ఇవ్వనున్నామన్నారు. తెనాలిలోని తమ తయారీ యూనిట్‌లో గంటకు 18 టన్నుల ఉత్పత్తులను ప్రాసెస్ చేస్తున్నామని చెప్పారు. త్వరలోనే ఆర్గానిక్ ఉత్పత్తుల్లోకి ప్రవేశించనున్నామన్నారు. తమ ఉత్పత్తులు ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో లభిస్తాయన్నారు.

2025లో ఆశ్రయ్ విశ్రాంతి కేంద్రాల నెట్‌వర్క్‌ను 100కి విస్తరించనున్న అమెజాన్

నవతెలంగాణ - హైదరాబాద్

అమెజాన్ ఇండియా 2025 సంవత్సరాంతానికి భారతదేశం అంతటా తమ ఆశ్రయ్ కేంద్రాల నెట్‌వర్క్‌ను 100కు విస్తరించేందుకు తగిన ప్రణాళికలు ఈరోజు ప్రకటించింది. ఈ-కామర్స్, లాజిస్టిక్స్ రంగాలలోని డెలివరీ అసోసియేట్‌లకు ఎయిర్ కండిషన్డ్ సీటింగ్, శుభ్రమైన తాగునీరు, ఎలక్ట్రోలైట్‌లు, మొబైల్ ఛార్జింగ్ పాయింట్లు, వాష్‌రూమ్‌లు, ప్రథమ చికిత్స కిట్‌లు మరియు రిఫ్రెష్‌మెంట్ సౌకర్యాలను అందించే ప్రత్యేక విశ్రాంతి కేంద్రాలు, ఆశ్రయ్ కేంద్రాలు. ఈ ప్రయత్నం పరిశ్రమలోనే తొలిసారిగా జనసమ్మర్థం ఉన్న ప్రాంతాల్లో డెలివరీ అసోసియేట్‌లు, లాజిస్టిక్స్ భాగస్వాములకు ప్రత్యేక విశ్రాంతి కేంద్రాలను అందించడానికి రూపొందించబడింది. పెట్రోల్ పంపులు, వాణిజ్య అద్దె స్థలాల వద్ద ఉన్న ఈ కేంద్రాలు అవసరమైన సౌకర్యాలను కలిగి ఉంటాయి. ఆశ్రయ్ కేంద్రాలు వారంలో 7 రోజులు, ఉదయం 9 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు పనిచేస్తాయి, ఇక్కడకు వచ్చిన డెలివరీ అసోసియేట్‌లకు ప్రతి సందర్శనకు 30 నిమిషాల వరకు ఉచితంగా గడిపే అవకాశం అందిస్తారు . ఏ సమయంలోనైనా 15 మంది వరకు ఇక్కడ విశ్రాంతి తీసుకునే సామర్థ్యం ఉంటుంది. ఈ కేంద్రాలు సౌకర్యవంతమైన పార్కింగ్ స్థలాలను కూడా అందిస్తాయి. అమెజాన్ వద్ద ఇండియా %ఉ% ఆస్ట్రేలియా ఆపరేషన్స్ విపి అభినవ్ సింగ్ మాట్లాడుతూ, "డెలివరీ అసోసియేట్‌ల ఆరోగ్యం, శ్రేయస్సు మరియు సౌకర్యం మాకు ప్రధానం. ఆశ్రయ్ కేంద్రాలు స్వచ్ఛమైన తాగునీరు, ప్రథమ చికిత్స వస్తు సామగ్రి మరియు ఛార్జింగ్ పాయింట్లు వంటి ముఖ్యమైన సౌకర్యాలతో ఎయిర్ కండిషన్డ్ విశ్రాంతి ప్రాంగణాలను అందిస్తాయి. ఈ సౌకర్యాలు డెలివరీ అసోసియేట్‌లు తమ బిజీ షెడ్యూల్‌లలో సౌకర్యవంతంగా మరియు సురక్షితంగా ఉండటానికి సహాయపడతాయి.

పీఎన్‌బీ సైబర్ అవర్‌నెస్ వాక్‌థాన్

నవతెలంగాణ - హైదరాబాద్

ప్రభుత్వ రంగంలోని పంజాబ్ నేషనల్ బ్యాంక్(పీఎన్‌బీ) 131వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా గురువారం హైదరాబాద్‌లో సైబర్ అవర్‌నెస్ వాకథాన్‌ను నిర్వహించింది. ప్రస్తుత డిజిటల్ యుగంలో సైబర్ సెక్యూరిటీపై అవగాహన కల్పించే ప్రయత్నం చేసింది. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సైబర్ క్రైమ్ ఏసీపీ కెవిఎం ప్రసాద్,



ఆర్బీఐ సీజీఎం చిన్మయ్ కుమార్, పీఎన్‌బీ హైదరాబాద్ జోనల్ సీజీఎం సునీల్ కుమార్ చుగ్, ఆ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణలోకి ఓబెన్ ఎలక్ట్రిక్ ప్రవేశం

- మూడు కొత్త షోరూంల ఏర్పాటు

నవతెలంగాణ - హైదరాబాద్

దేశీయంగా ఆర్‌అండ్‌డి కలిగిన విద్యుత్ మోటార్ సైకిల్ తయారీ కంపెనీ ఓబెన్ ఎలక్ట్రిక్ తన కార్యకలాపాలను తెలంగాణ రాష్ట్రంలోకి విస్తరించింది. హైదరాబాద్‌లో రెండు, వరంగల్‌లో ఒక్క షోరూం చొప్పున ఏర్పాటు చేసినట్లు ఆ సంస్థ వెల్లడించింది. ఈ సందర్భంగా తొలి 30 మంది ఖాతాదారులకు బంగారం నాణెంను ఆఫర్ చేస్తోన్నామని ఓబెన్ ఎలక్ట్రిక్ ఫౌండర్, సీఈఓ మధుమిత అగర్వాల్ తెలిపారు. దేశంలో ప్రతీ నెల తమ సంస్థ 8-10 చొప్పున కొత్త షోరూంలను తెరుస్తున్నామన్నారు. 2026 మార్చి ముగింపు నాటికి 50 నగరాల్లో 100 పైగా షోరూంలకు విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.



తగ్గిన టీసీఎస్ లాభాలు

న్యూఢిల్లీ : దేశంలోనే అతిపెద్ద టెక్నాలజీ కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) నికర లాభాల్లో తగ్గుదల చోటు చేసుకుంది. గడిచిన ఆర్థిక సంవత్సరం (2024-25) మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో 2 శాతం తగ్గుదలతో రూ.12,224 కోట్ల లాభాలను ప్రకటించింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.12,434 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇదే సమయంలో రూ.61,237 కోట్లుగా ఉన్న రెవెన్యూ.. గడిచిన క్యూ4లో రూ.64,479 కోట్లకు పెరగడం విశేషం. ఆర్థిక ఫలితాల సందర్భంగా రూ.1 ముఖ విలువ కలిగిన షేర్‌పై రూ.30 చొప్పున తుది డివిడెండ్‌ను చెల్లించేందుకు కంపెనీ బోర్డు నిర్ణయించింది. వరుసగా రెండో త్రైమాసికంలోనూ మెరుగైన ఆర్డర్ బుక్ సాధించామని టీసీఎస్ సీఈఓ కృతివాసన్ తెలిపారు. వార్షిక ఆదాయం 30 బిలియన్ డాలర్లను దాటడం పట్ల సంతోషం వ్యక్తంచేశారు. గడిచిన క్యూ4లో కొత్తగా 625 మంది ఉద్యోగులను తీసుకున్నామని ఆ సంస్థ హెచ్‌ఆర్ చీఫ్ మిలింద్ లక్కడ్ పేర్కొన్నారు. మొత్తం ఉద్యోగుల సంఖ్య 6.07 లక్షలకు చేరిందన్నారు.

నాగోల్‌లో ఫిలిప్స్ స్మార్ట్‌లైట్ హబ్ ప్రారంభం

- ఏర్పాటు చేసిన సిగ్నిఫై



హైదరాబాద్ : ప్రముఖ లైటింగ్ కంపెనీ సిగ్నిఫై హైదరాబాద్‌లోని నాగోలులో అత్యాధునిక ఫిలిప్స్ స్మార్ట్ లైట్ హబ్ (ఎస్‌ఎల్‌హెచ్)ను ప్రారంభించింది. దేశంలో ఇది తమకు 320వ స్టోర్ అని సిగ్నిఫై గ్రేటర్ ఇండియా బిజినెస్ హెడ్ రాజా మౌద్గిల్ తెలిపారు. 2000 చదరపు అడుగుల విస్తీర్ణంలోని ఈ స్టోర్‌లో 400 పైగా విభిన్న ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయన్నారు. వినియోగదారులకు సమగ్ర షాపింగ్ అనుభూతిని అందించడమే లక్ష్యంగా దీనిని రూపొందించామన్నారు. గృహ యజమానులు, ఇంటీరియర్ డిజైనర్లు, పెట్టుబడిదారులకు ప్రత్యేక హోమ్ లైటింగ్ అనుభూతిని అందించడమే లక్ష్యమన్నారు.

సిగ్నేచర్ గ్లోబల్ ప్రీ సేల్ అమ్మకాల్లో 42 శాతం వృద్ధి

న్యూఢిల్లీ: గడిచిన ఆర్థిక సంవత్సరం (2024-25)లో రూ.10,290 కోట్ల విలువ చేసే ముందస్తు బుకింగ్స్‌ను నమోదు చేసినట్టు ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ సిగ్నేచర్ గ్లోబల్ వెల్లడించింది. ఇంతక్రితం ఏడాది ప్రీబుకింగ్ సేల్స్‌తో పోల్చితే 42 శాతం ఎక్కువని పేర్కొంది. ఇదే సమయంలో 41 శాతం వృద్ధితో రూ.4,380 కోట్ల వసూళ్లను సాధించినట్టు వెల్లడించింది. గడిచిన ఆర్థిక సంవత్సరాన్ని తాము సంతోషంగా ముగించామని ఆ సంస్థ హోల్ టైం డైరెక్టర్ ప్రదీప్ కుమార్ అగర్వాల్ పేర్కొన్నారు.